UNIVERSAL
LIBRARY
OU_204964
UNIVERSAL
LIBRARY

రామేశ్వరమాహాత్మ్యము.

ఇది

ఏనుగు లక్ష్మణకవి ప్రణీతము

అష్టావధాని

శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరావు

బహద్దరు జమీందారుగారిచే

మంజువాణియందు ప్రచురింపఁబడినది

ఏలూరు.

మంజువాణీముద్రాక్షరశాల.

1903.

వెల ౦-౨-౦ అణాలు

All rights Reserved.

శ్రీరస్తు.

రామేశ్వరమాహాత్మ్యము.

ప్రథమాశ్వాసము.

శ్రీ తుల్యాతటినీమహాజలధిసం-శ్లేషస్థలోపాంత వి।
ఖ్యాతశ్రీగురుజానపల్లిపురని-త్యావాసుఁడజ్ఞాత్మ
కం' జాతప్రోద్భవసేవ్యుఁడైందవకళాం-చన్మౌళి
మల్లేశ్వరుం। డాతారార్కముఁ బ్రోచుఁగావుత
కృపా-యత్తాత్తులన్భక్తులన్॥ ౧॥

ఉ. శ్రీరమణీమణిన్ హృదయ-సీమవహించినజాణసుందరా।
కారులకగ్రగణ్యుఁడగు-గాదిలిబిడ్డనిఁగన్నతండ్రియం।
భోరుహసంభవాదిసుర-ముఖ్యులనేలినమేటిలోకర।
క్షారతుఁడైనవేల్పువిల-సత్కృపభక్తులఁబ్రోచుఁగావుతన్॥ ౨॥

చ సనకసనందనాదిముని-చంద్రులునింద్రముఖాఖిలామరుల్।
తనచరణాంబుజద్వయము-దద్దయుభక్తిభజింపఁగాజగ।
జ్జననిసరస్వతింగలసి-సాంద్రమరందకణార్ద్రభాసురా।
సనమునఁనుండుబద్మజుఁడొ-సంగుఁజిరాయువుసజ్జనాళికిన్॥ 3॥

ఉ. శ్రీగిరిజాకుమారుమద-సింధురవక్త్రువిశాలలోచనున్।
భోగికులేశహారుశశి-భూషితమస్తకు వేదశాస్త్రవి।
ద్యాగురుమూర్తిభక్తహృద-యాభిమతార్థవిధానదక్షుస।
ర్వాగమవేద్యుమత్కృతిస-హాయుగణాధిపతిన్నుతించెదన్॥ ౪॥

సీ. వసుమతీధరచక్ర-వర్తిముద్దులపట్టి,
విబుధులపాలిటి-వేల్పుటావు।
పతియర్ధదేహంబు-పాలుగొన్న పురంధ్రి,
ముజ్జగంబులుగన్న-ముద్దరాలు।
వికచకహ్లారపీ-ఠికనుండుజలజాక్షి,
క్రొన్నెలవిరిఁదాల్చు-కోమలాంగి।
వేదాంతవీధుల-విహరించుదైవంబు,
బాలార్కరుచిగల్గు-పరమసాధ్వి।

గీ. హస్తతలమునఁబాశాంకు-శాక్షవలయ।
పుస్తకంబులుఁధరియించు-పువ్వుఁబోఁడి।
పార్వతీదేవినామనః-పంకజమున।
నింపుదళుకొత్తఁగావసి-యించుఁగాత॥ ౫॥

ఆ. మరునిఁగన్నతల్లి-మాధవునిల్లాలు।
పాలకడలిపట్టి-పరమసాధ్వి।
కలుములిచ్చుచాన-కమలాక్షిసజ్జన।
మందిరములనెపుడు-మలయుఁగాత॥ ౬॥

లయగ్రాహి.

వందనమొనర్తునర-విందభవుసుందరికిఁ,
గుందశరదిందుఘన-చందనసుధాపా।
రందరమహీజశర-బృందధవళాంగికిమ,
రందమధురోక్తికిము-కుందశశిభృత్సం।

క్రందనముఖత్రిదశ-వందితకువిద్వదళి,
నందితగుణాంబుధిక-మందకరుణాని।
ష్యందకుఁగచాధరమి-ళిందకుసఖీకృతశి,
వేందిరకుభక్తముఖ-మందిరకుభక్తిన్॥ ౭॥

మ. అగదంకారవిభుం ద్రిమూర్తిమయుఁ బ-ద్మాప్తుం ద్రయీవిగ్రహున్।
జగదానందకరున్ విభాకరుఁ దమ-స్సంహారు సర్వేశ్వరుం।
ద్రిగుణాత్మున్ వివిధాగమాంతవిదితున్-దివ్యాసురారాధితున్।
భగవంతుం గరుణానిశాంతహృదయు-న్భాస్వంతు సేవించెదన్॥ ౮

క. వినుతింతు ననఘుఁ గవితా।
జనకు రఘుస్వామిపుణ్య-చరితాంబుధిఖే।
లనపరుఁ బ్రాచేతసు హృ।
ద్వనరుహసన్నిహితశివును-వల్మీకభవున్॥ ౯॥

క. పంచమవేదగ్రథన।
రించెను బ్రహ్మర్షిగణవ-రేణ్యుం ద్రదవశా।
భ్యంచితు నిశ్చలసత్కరు।
ణాంచదపాంగునిఁ బరాశ-రాత్మజుఁ దలఁతున్॥ ౧౦॥

చ. అనఘునిఁ గాళిదాసుని మ-హాకవిహర్షుని భట్టబాణు భా।
సుని శివభద్రు భారవినిఁ-జోరు మయూరు నిమాఘు భట్టుదం।
డిని భవభూతి వైభవప-టిష్ఠుల బిల్హణ మల్హణాదులన్।
ఘనుల నపూర్వసత్కవుల-గౌరవ మొప్పఁ దలంచి మ్రొక్కెదన్॥

క. భారతముఁ దెలుఁగు జేసిన।
ధీరాత్ము న్నన్నయార్యుఁ-దిక్కనమఖినం।
భోరుహభవనిభు నెఱ్ఱను।
ధీరత్నము నాత్మలోను-తింతున్భక్తిన్॥ ౧౨॥

గీ. మహితచింతామణీదివ్య-మంత్రసిద్ధి।
నైషధాదిప్రబంధసం-దర్భనిపుణు।

సకలవిద్యావిశారదు-సత్కవిత్వ।
పట్టభద్రుని శ్రీనాథుఁ-బ్రస్తుతింతు॥ ౧౩॥

క. భీమకవిరామభద్రుని।
సోముని భాస్కరకవీంద్రు-సూరనసుకవిన్।
భూమిని సలి పెన్నికగల।
శ్రీమంతులనాంధ్రకవిస-శ్రేణ్యులఁదలఁతున్॥ ౧౪॥

మ. సరసప్రౌఢవచోవిలాసవిబుధా-చార్యున్స్వవర్ణాశ్రమా।
ధరధీయున్వివిధప్రబంధరచనా-దక్షున్శివధ్యానతః।
త్పరచిత్తుం బ్రణమత్సమస్తధరణీ-పాలున్సుభద్రామనో।
హరునింగొల్చెదమత్పితామహునిల-చ్చామాత్యచూడామణిన్॥

గీ. మద్గురుస్వామినఖిలాగ-మస్వభూమి।
సద్వినుతకీర్తిపాండిత్య-చక్రవర్తి।
భక్తిభజియింతునాకర-పల్లికులసు।
ధాపయోనిధిసోముకో-దండరాము॥ ౧౬॥

గీ. అతిమధురకోకిలధ్వను-లాలకించి।
వాయసములోర్వఁజాలక-వసరుభంగి।
సుకవిసూక్తులకులికియ-సూయఁజెంది।
కుకవులరచనయంతన-కొదువగాదు॥ ౧౭॥

ఆ. కవులమనుచులేని-కానిపేరూరక।
పూనితమ్ముదారు-పొగడుకొనుచు।
సిగ్గువిడిచితిరుగు-చెడుగులుసర్వజ్ఞ।
నృపసభాస్థలమున-నిలువఁగలరె॥ ౧౮॥

వ అని యిష్టదేవతానమస్కారంబును బురాతనాధునాతన సుకవి పురస్కారంబునుం గుకవితిరస్కారంబునుం గావించి యొక్క మహాప్రబంధంబుసేయం దలంచియున్న సమయంబున॥ ౧౯॥

సీ. ఏవహాన్వయనికుల-దైవంబు గురుజాన,
పల్లిమల్లేశుఁడు-భవ్యమూర్తి।
యేమంత్రితాతభూ-మీశసంపద్గుణ్యా,
మహిమోన్నతుఁడుచెన్న-మల్లమంత్రి।
యేమహాత్మునితండ్రి-యిందుచందనకుంద,
బృందనిర్మలకీర్తి భీమమంత్రి।
యేధన్యుతల్లిధా-త్రీధరాధిపసుతా,
కలితసౌభాగ్యవి-ఖ్యాతసీత।
గీ. యేమహాత్మునిసోదరుం-డీశ్వరాంఘ్రి।
పూజనాసక్తిమతిసింగ-రాజుశౌరి।
యతఁడుశ్రీభద్రిరాజువం-శాధికుండు।
మహితగుణశాలిమల్లన-మంత్రిశౌరి॥ ౨౦॥

వ. ఒక్కనాడువివిధ విద్వజ్జనపరివృతుండై నిజాస్థాన భవనంబునం గొలువుదీర్చి కూర్చుండి సప్తసంతానప్రముఖనిఖిల ధర్మరహస్యసమాకర్ణనసముదీర్ణసకుతూహలాయత్తచిత్తంబున. ౨౧॥

సీ. శోభితాపస్తంబ-సూత్రువాధూలస,
గోత్రుసమస్తస-ద్గుణసమేతు।
నేనుగలచ్చక-వీంద్రునిపౌత్రుని,
శ్రీమాచిరాజున్న-సింహమంత్రి।
దౌహిత్రుభూవరా-స్థానపూజితుఁడులి,
మ్మనమంత్రికినిఁబేర-మకుఁదనూజు।
ధన్యుననంతప్ర-ధానసోదరువీర,
మంత్రికగ్రజురాజ-మాన్యచరితు।
గీ. నన్ను మతిమంతులక్ష్మణ-నామధేయు।
నమరఁబిలిపించియుచితా-సనముననునిచు।

కవితసత్కారమొప్పఁగ-గారవించి।
పలికెగంభీరభాషణ-ప్రౌఢిమెరయ॥ ౨౨॥

క. నిర్మలకీర్తివిసత్కృతి।
నిర్మాణవిశారదుఁడవు-నిర్మలఛందో।
మర్మజ్ఞుఁడవుశివార్చన।
ధర్మపరుండవునుతింపఁ-దరమేనిన్నున్॥ ౨౩॥

వ. మదీయవిజ్ఞాపనం బవధరింపుము సపాదలక్షగ్రంథ సంఖ్యాసమేతంబును పంచాశత్ఖండ మండితంబును, బహుసంహితో సమాకీర్ణంబునునై యొప్పు స్కాందంబను నాదిమపురాణంబునందు సేతుఖండంబు శ్రీరఘుపతి ప్రతిష్ఠిత రామేశ్వరస్వామి మాహాత్మ్యసంయుక్తంబగుటంజేసి రామేశ్వరపురాణం బనంబరగునది యాంధ్రదేశభాషచేతం బ్రబంధంబుగావించి మదీయకులదైవతం బగు శ్రీగురుజానపల్లి మల్లేశ్వరస్వామిపేర నంకితంబుసేయుము. దీని వలనమాకును మీకును శాశ్వతకీర్తియు సకలాభ్యుదయంబులు సిద్ధించునని బహుప్రకారంబులం బ్రార్థించెనయ్యవసరంబున ౨౪॥

ఉ. రాజమహేంద్రదుర్గరుచి-రంబుగదేశమునంబ్రసిద్ధిచే।
భ్రాజిలుగాకినాడశల-పాకమహాళ్ళకురెంటికిన్ మహా।
తేజమెలర్పనాస్థలప-తిత్వముఁగాంచినదిట్టశాశ్వత।
శ్రీజయశాలివైరిగజ-సింహమునందురికామమంత్రియున్॥ ౨౫॥

వ. నన్నుంజూచి లక్ష్మణకవీంద్రా మల్లనమంత్రి విన్నవించిన వచనంబులాదరించి ప్రబంధంబు రచింపుమని వినయపూర్వకంబుగా భాషించిన నంగీకరించితి నంతట బహుమానంబుగాఁ గర్పూరతాంబూల జాంబూనదాంబర మణిమయాభరణ హిరణ్య ధరణ్యాది మహాపదార్థంబులిచ్చి మల్లనమంత్రి నన్నుం బూజించి వీడుకొల్పి నంజనుదెంచి విరించిముఖ నిఖిలబృందారకబృంద మహనీయ హాటకకోటీర సంఘటిత మణిగణ ప్రభాంకూర నీరాజిత చరణార

విందుండగు శ్రీగురుజానపల్లి చెన్నమల్లేశ్వరస్వామినిం గృతికినధీశ్వరుంగావించి రామేశ్వరమాహాత్మ్యంబను మహాప్రబంధంబు నిర్మింపం దొడంగితి నమ్మహాదేవునకు. ౨౬॥

షష్ఠ్యంతములు.

క. శంభునకు గిరిసుతాకుచ।
కుంభస్థలకలితలలిత-కుంకుమచర్చా।
శుంభత్సౌరభవిభవవి।
జృంభితవక్షునకు సవన-జితదక్షునకున్ ॥ ౧॥

క. కుండలికుండలమండిత।
గండద్వితయునకుఁ బాండు-కరడిండీరా।
ఖండలవేదండశర।
త్కాండవపాండురమనోజ్ఞ-గాత్రద్యుతికిన్ ॥ ౨॥

క. ఇందీవరసందోహక।
ళిందసుతేందిందిరావ-ళీసుందరరు।
గ్బృందీకరణచణశ్రీ।
తుందిలకంతునకకుంత-దోర్దండునకున్ ॥ ౩॥

క. సురవర్ణితతుల్యాసా।
గరసంగసమీపభూమి-కమనీయగుణా।
భరణగురుజానపల్లీ।
పురవిహరణశీలునకు వి-బుధపాలునకున్ ॥ ౪॥

క. చరణానతశతముఖముఖ।
సురపరివారునకుఁ గోటి-సూర్యవిభాధి।
క్కరణప్రవీణతేజః।
పరిపూర్ణాకారునకుఁ గృ-పాచారునకున్ ॥ ౫॥

క. కరిచర్మాంబరునకువర।
సరసిజధృతశంబునకు-సజ్జనరక్షా।
వరకరుణాపాంసునకు।
న్నరకభయధ్వాంతభంజ-నపతంగునకున్॥ ౬॥

క. సోమునకుభక్తనిహిత।
ప్రేమునకున్ భద్రిరాజు భీమయసుతమ।
ల్లామాత్యమానసాంబుజ।
ధామునకుమునిరుపమాన-తతధామునకున్॥ ౭॥

క. ద్రుహిణాదివిబుధనుతునకుఁ।
దుహినాంశుకళావిభూషి-తునకున్ లక్ష్మీ।
సహితగురుజానపల్లీ।
మహితనివేశునకుఁజెన్న-మల్లేశునకున్॥ ౮॥

వ సభక్తిసమర్పితంబుగా నాయొనర్పం బూనిన రామేశ్వర మాహాత్మ్యంబునకుఁగథావిధం బెట్టిదనిన.

కథాప్రారంభము.

శా శ్రీమత్కాంచనగర్భసన్నిభమహా-శ్రీస్తోమధామంబును।
ప్రామస్తుత్యవిచిత్రవైభవగుణా-ధారంబుసద్గోమతీ।
నామద్వీపవతీసమంచితమమం-దజ్ఞానలక్ష్మీమయు।
క్షేమోద్దామము నైమిశంబనవన-శ్రేష్ఠంబువొల్చున్ ధరన్॥ ౧॥

సీ. శాంతమానసముక్త-జాతిమత్సరబద్ధ,
సఖ్యవానాసత్త్వ-సంకులంబు।
సంయమిదత్తఘూ-సగ్రాసమాంసల,
చారుసారంగికి-శోరకంబు।
తాపసేశ్వరనిరం-తరయాగహోమధూ,
మస్తోమవృతనభో-మండలంబు।

మునిరాజకన్యకా-జనకృతోద్వాహమై,
భవసుశోభితలతా-పాదపంబు।

గీ. వేదశాస్త్రేతిహాసప్ర-వీణకీర।
శారికాకేకికోకిల-భూరివాద।
వాదమేదురమూర్జితా-నందబోధ।
కారణమువొల్చు నైమిశ-కాననంబు॥ ౨॥

వ. అందు. ౩॥

సీ. అష్టాంగయోగవి-ద్యాసమాసక్తులు,
బ్రహ్మవిజ్ఞానత-త్పరులులోక।
పావనుల్ నిశ్చల-బ్రహ్మవాదులుమహా,
త్ములుముక్తికాములు-దురితహరులు।
ధర్మవేదులుసూనృ-తవ్రతులననూయు,
లపగతక్రోధులు-విపులమతులు।
విజితేంద్రియులుజగ-ద్వినుతశీలురుసర్వ,
భూతదయాపరు-ల్భువనహితులు।

గీ. శౌనకాదిమునీశ్వరుల్-జలజనాభుఁ।
బరమపురుషుసనాతను-భక్తితోడఁ।
బూజసేయుచునలిపిర-ద్భుతతపంబు।
పుణ్యతమమగునైమిశా-రణ్యమునను॥ ౪॥

ఆ. భావితాత్ముఁడైన-బ్రహ్మర్షికుంజరు।
లిరువదాఱు వేవు-రెంచిచూడ।
వారిశిష్యజనుల-వారిశిష్యులనెల్ల।
సంఖ్యఁజేసిపలుక-శక్యమగునె॥ ౫॥

క. వారొక్క-నాడుగమిగూడి,
భూరిగతిఁ భోగమోక్ష-ములకునుపాయం।
బారూఢి నెఱుఁగఁదలఁచియు।
దారకశాగోష్ఠిజేసి-రన్యోన్యంబుఁ॥ ౬॥

క. ఆసమయంబున వేద
వ్యాసుని శిష్యుండు మాని - వర్యుఁడు నిత్యో
ల్లాసుఁడు సూతుఁడు కథికా
గ్రేసరుఁ డచ్చటికి వచ్చెఁ - గీతిజితభంగిన్ ॥ ౭॥

చ. అనలునిభంగిఁ దేజరిలు - నమ్మునినమ్ముని నాథులాదరం
బునఁ గని యర్ఘ్యపాద్యములఁ - బూజనముల్ దగఁ జేసి యున్నతా
సనమిడి చాలభక్తినిఁ బ్ర - సన్నునిఁ జేసి జగద్ధితార్థమిం
పెనయఁగ వారలిట్లడిగి - రమ్ములనొక్క మహారహస్యమున్ ॥ ౮॥

క. సూతా వింటివి సత్యవ
తీతనయునివలన సకల - దివ్యపురాణ
వ్రాతంబులు జగదేక
ఖ్యాతగుణా నీవు దెలియు - నఖిలార్థములున్ ॥ ౯॥

క. ఎయ్యది పుణ్యక్షేత్రము
లెయ్యవి తీర్థోత్తమంబు - లివ్వసుమతిలో
నెయ్యెడ లభించు మోక్షము
చెయ్యాన జనులకు భవో - గ్ర జలనిధివలనన్ ॥ ౧౦॥

గీ. ఎవ్విధమున నుమేశర - మేశభక్తి
గలుగు నరులకు నెద్దాని - వలన దొరకుఁ
ద్రివిధకర్మఫలంబిది - తెలియఁ బలుకు
మాదరంబున మాకు మ - హామునీంద్ర ॥ ౧౧॥

క. మునివరు లిట్లడిగిన వ్యా
సునకుం బ్రణమిల్లి పలికె - సూతుండు తపో
ధనులార మంచి ప్రశ్నం
బొనర్చితిరి లోకహితము - యోజించి మదిన్ ॥ ౧౨॥

ఆ. ఈరహస్యతత్వ - మిపుడేను లెస్స వ.
ఎంతు మీకు మును పు - చెప్ప లేదు।

చిత్తనిగ్రహంబుఁ-జేసినిశ్చలభక్తి।
పూర్వకముగ వినుఁడు-పుణ్యులార॥ ౧౩॥

సీ. కడఁగి సేతువుఁ జేర-గా నెమ్ము క్రలభించు,
భవకేశవులయందు-భక్తిపుట్టుఁ।
త్రివిధకష్టంబు సి-దించునా సేటన,
నించుకంతయుసంశ-యించవలదు।
మనుజుఁ డెవ్వఁడుజన్మ-మధ్యంబునను సేతు,
బంధంబుఁబొడగాంచు-భక్తితోడ।
ధన్యతనరుఁడుమా-తాపితృవంశకో,
టిన్వయో పేతుఁడై రివిమెఱయు।

గీ. బ్రహ్మపదమున నొక్క క-ల్పము వసించు।
ముక్తుఁడగుఁదారలుపరాగ-ములుగణింప।
శక్యమగు సేతుదర్శన-జనితపుణ్య।
మహీపతికినైన లెక్కిం-ప నలవిగాదు॥ ౧౪॥

వ సేతుబంధంబు సకలదేవతాస్వరూపంబు గావున దానిం జూచిన వాని పుణ్యంబు లెక్కింప నెవ్వనివశంబు సేతుదర్శనంబు జేసిన నరుండు సర్వయాగకరుండు, సర్వతీర్థస్నాతయు, సర్వతపంబులుం జేసినవాఁడు సేతువునకుం జనుమని పలికిన పురుషుండు సేతువునకుంజనిన పుణ్యఫలంబు నొందు. ౧౫॥

క ధర సేతుస్నానముగల।
గురుపుణ్యుఁడుసప్తకోటి-కులములతోడన్।
హరిభవనంబునకుంజని।
సురుచిరగతిముక్తిఁబొందు-సువ్రతులారా॥ ౧౬॥

గీ. మానవుఁడు సేతువునుగంధ-మాదనంబుఁ।
శ్రీరామేశుఁదలఁచుమఁ-బితృకులములు।
లక్షకోటులుగూడిక-ల్పత్రయంబు।
శంభుపదమునవుండి మో-క్షంబుఁగాంచు॥ ౧౭॥

వ. మఱియుమూపావస్థయు, వసాకూపంబును, వైతరణీనదియు, శ్వభక్షణంబును, మూత్రపానంబును, తప్తశూలంబును, తప్తశిలయును, పురీషహ్రదంబును, శోణితకూపంబును, క్రిమిభోజనంబును, స్వమాంసభక్షణంబును, వహ్నిజ్వాలాప్రవేశంబును, శిలావృష్టియు, కాలసూత్రంబును, క్షారోదకంబు, నుష్ణతోయంబునను నరకంబులు సేతుస్నాతవిలోకింపఁడిది నిక్కంబు ౧౮॥

గీ. సేతువునవగాహంబు-సేయువాఁడు।
పంచపాతకముక్తుఁడై-పద్మనాభు।
వీటఁబితృమాతృకులశత-కోటితోడ।
మూఁడుకల్పంబులువసించి-ముక్తిఁగాంచు॥ ౧౯॥

సీ. క్షారసేచనముపా-షాణయంత్రముమరు,
త్పతనంబుకరపత్ర-ధారణంబు।
సంధిదాహంబును-శస్త్రిబేదనమును,
కాష్ఠనిర్మితయంత్ర-కర్షణంబు।
పాశబంధంబునా-నాశూలపీడనం,
బాస్యనాసాలవ-ణాంబుసేక।
మంగారపుంజశ-య్యాశ్రవణంబును,
దశనమర్దనమహి-దంశనంబు।

గీ. తప్తపాషాణభుక్తియుఁ-దప్తసూచి।
భక్షణముఁదప్తతిలతైల-పానధూమ।
పానములుమొదలైనయ-పారనార।
కములుచూడఁడుసేతువుఁ-గాంచునరుఁడు॥ ౨౦॥

వ. మఱియు నధశ్శిరశ్శోషణంబును, గజదంతహననంబును, క్షారాంబుపానంబును, క్షారోదక బిలప్రవేశంబును, మేహభోజనంబును, స్నాయుచ్ఛేదనంబును, స్నాయుదాహంబును, వస్తిచ్ఛేదనంబును, శ్లేష్మాదనంబును, పిత్తపానంబును, మహాతిక్తనిషేవణంబును, నుష్ణసైకతాస్నానంబును, దష్ట్రాయశ్శయనంబును, సంత

ప్తాంబు సేవనంబును, నేత్రనఖసంధిసూచిప్రక్షేపంబును, నండసహిత శిశ్నంబున నయోభారబంధనంబును, వృక్షాగ్రంబువలనం గషోదక కూపంబునం బడంద్రోఁచుటయును, తీక్ష్ణఖడ్గధారాశయనంబును, మొదలగు మహాఘోరనరకంబులు విలోకింపక సేతుస్నాత సుఖించు సేతుయాత్రగావింతునని తలంచి యెవ్వండేని నూరడుగులు నడచునతండు పంచమహా పాతకంబులు విడనాడి యీచెప్పిననరకంబులం గనుంగొనక కైవల్యంబునొందు. ౨౧॥

గీ. మానవుఁడు సేతుసైకత-మధ్యధూళి।
పాళిఁబొదలుచునెవ్వాఁడు-పవ్వళించు।
నతనిమెయినెన్నిరేణువు-లంటినిలుచు।
నన్నిద్విజహత్యలునశించు-నాక్షణంబ॥ ౨౨॥

క. తీరమ్మ్రుదు సేతుమధ్యస।
మీరాంకురసముదయములు-మేనులపైఁబరం।
పారఁగసోకినజనులకు।
పారమహాఘోరపంచ-పాపములడఁగున్॥ ౨౩॥

సీ. మార్గభేదియునుబా-హ్మణదూషకుండును,
స్వారత్పాకియునున-త్యాశనుండు।
వేదవిక్రితయును-వీరేవురునుబ్రహ్మ,
ఘాతకుల్గటివిప్ర-గణములకును।
ధనముఖ్యవస్తువుల్-తగనిత్తునని పిల్చి,
యంతలేదనిపల్కు-నట్టివాఁడు।
ధర్మరహస్యంబు-తనకుబోధించిన,
గురునితో వైరంబు-గూర్చువాఁడు।

గీ. చెరువునకునీరుదాఁవంగఁ-జేయునట్టి।
గోగణంబులమరలించు-కుత్సితుండు।
బ్రహ్మఘాతుకులనిచెప్పఁ-బడినవీర।
లనఘులగుదురుసేతుమ-జ్జనమువలన॥ ౨౪॥

క. సురఁద్రాగి సమగువఁ గలసిన
పురుషుఁడు గణదేవలాన్న-భోజియుఁ బతితా
న్నరతుఁడు గణకాన్నాశియుఁ
బరిహృతహోముఁడును మద్య-పాయి సమానుల్ ॥ ౨౫ ॥

క. ఫలకందమూలదుగ్ధం
బులు మృగమదచందనస్ర-ముక కర్పూరం
బులు గుడ ద్రాక్షములును ము
చ్చిలువారు సువర్ణహరులు-సిద్ధము దలఁపన్ ॥ ౨౬ ॥

క. వీరికి మఱియుండ దక్షిణ
-ఘోరులకును సేతుతీర-సుస్నానమునన్
ఘోరాఘములు నశించువి
చారంబియ్యేమిలదు-సన్మునులారా ॥ ౨౭ ॥

ఆ. భ్రాతృభార్యఁ బుత్త్రి-భార్య రజస్వల,
భగినిహీనవనితఁ-బశువిహీనఁ
గల్గుఁ ద్రావు వెలఁది-గలయువాఁడిలగురు
తల్పగత సముండు-తపసులార ॥ ౨౮ ॥

వ. వీరును దక్షిణగురుతల్పగసమానులుం దత్సంయోగులును మహా
సేతునిమజ్జనులై ముక్తిం బొందుదురు. ౨౯ ॥

సీ. యాగంబు సేయక-యమరలోకాంగనా,
సంగమసుఖవాంఛ-సలుపువారు।
జ్వాలనాయకులను దేవ-తలను బూజింపక,
కుశలంబు మదిలోనఁ-గోరువారుఁ।
దిలమహీహేమతం-డులధాన్యదానంబు,
సేయక స్వర్గేచ్ఛ-సేయువారు।
సతతోపవాసని-ష్ఠల దాప మొందక,
బలభేదిపురినుండఁ-దలఁచువారు।

గీ. సేతుతీర్థాభిషేకంబు సేయవలయు।
సేతుమజ్జనమునఁ గనుఁ-జిత్తశుద్ధి।
యనఘమతులార జపతపో యజ్ఞహోమ।
దానములు సేతువున మోక్ష-దాయకములు॥ ౩౦॥

క. పాతకవిమోచనార్థము।
సేతువునం మునింగినరుఁడు-జితపాపుఁడగున్।
భూతలికి నైన శ్రీకిన్ వాఁ।
దాతత సామ్రాజ్యవైభ-వాన్వితుఁ డగున్॥ ౩౧॥

చ. అమరవధూమణీప్రఘుకు-చాగ్రతటీమకరీవిలేఖన।
క్రమసువినోదవాంఛ మదిఁ-గల్గి భోగులు భక్తియుక్తులై।
యమలమనోజ్ఞ సేతుసలి-లాప్లుత దేహులు గావలెన్ జనా।
భిమతము లెల్లనొప్పఁగల-భింపను సేతునిమజ్జనంబునన్॥ ౩౨॥

శా. కైవల్యంబు లభించు దోపమడఁగుం-గన్పట్టుఁ గళ్యాణముల్।
ధీవిస్తారము సంభవించు నభివృ-ద్ధిం బొందు ధర్మార్థముల్।
శ్రీవైకుంఠకపర్దిలోకసుఖముల్-చేకూరు వేదాదివి।
ద్యావైదుష్యము గల్గు సేతుసలిలాం-తర్మగ్నులౌ వారికిన్॥ ౩౩॥

క. ఆరోగ్యము రూపంబును।
దారిద్ర్యవిమోచనంబు-ధనవృద్ధియునుం।
గోరిమది సేతుజలముల।
నారూఢి మునుంగు వారి-కవి సిద్ధించున్॥ ౩౪॥

గీ. శ్రద్ధచేనైన మనుజుఁడు-శ్రద్ధనైన।
సేతుసలిలావగాహంబు-సేయువాఁడు।
ఘనత దీపింప నుభయలో-కంబులందు।
బాధ లెఱుఁగక సౌఖ్యసం-పదలు గాంచు॥ ౩౫॥

వ. సేతుస్నానంబున సర్వజనులకుం బాపసంచయంబు నశించు, ధర్మం
బు శుక్లపక్షశశాంకుండునుం బోలె వృద్ధిం బొంద, రత్నంబులు సా
గరంబునం బెఱుఁగు గైవడి పుణ్యంబులంతకంతకుం బెఱుఁగు, కా

మధేనువు చందంబునం, గల్పవృక్షంబువడువున, చింతామణి తెరంగున, సేతుస్నానంబు సకలపురుష మనోవాంఛితార్థంబులొసంగు. లేమింజేసి సేతుయాత్రఁగావించ సమర్థుండుగానివాఁడు, శిష్టులగువిప్రుల ధనంబు యాచింపనగు వారలియ్యరేని క్షత్రియ వైశ్యశూద్రులనైన యాచించియెవ్విధంబుననైన ధనంబు వడసి సేతుస్నానం బాచరింపవలయు ఎవ్వండేని సేతుయాత్రాపరునకుధన ధాన్యవస్త్రాదికంబులిచ్చి ప్రవర్తింపంజేయునతనికి నశ్వమేధాది యజ్ఞఫలంబునుం జతుర్వేదపారాయణ పుణ్యఫలంబునుం, దులాపురుష ముఖ్య మహాదానఫలంబును సిద్ధించు బ్రహ్మహత్యాది పాతకంబులు దొలంగు సర్వ కామంబులుఫలించు. పరిగ్రహించువాఁడునుం బ్రతిగ్రహదోషంబులేక తత్తుల్య ఫలంబు వడయును.

గీ. సేతుయాత్రారమరమా-ర్జించిపిదపఁ।
జననిలోభికిఁదత్పేతు-వునకు నేగు।
వానికిచ్చెదననియిచ్చ్య-లేనిలోభి।
కరయుభూసురపాత్యయతా-నంద్రుంబుఘులు। 32॥

క. ధవవంతుండయ్యుదరి।
ద్రునిగతినెవ్వాఁడువేఁడఁ-దొడఁగుఁ లోభం।
బున సేతుయాత్రకొఱకున।
తనినిన్ ద్విజహంతయం ద్రుడు-తత్త్వవిధిజ్ఞుల్॥ 33॥

క. మానకనరుఁడేవెరవుల।
చేనైనస్సేతుయాత్రి-సేయందగుధా।
త్రీనిర్జరునకశక్తుల।
నూనధనంబిచ్చిపంప-నుచితముధరణిన్॥ 34॥

ఉత్సాహము. కృతయుగమునము క్తిదొరుకు-నెరుకచేజనాళికిం।
గ్రతువులొసఁగుము క్తిత్రేత-కడమరెండుయుగముల।
న్వ్రతతదానములలభించు-విమలసేతుతీరమం।
చితవిధమునము క్తిగలుగఁ-జేయునాల్గుయుగములన్॥

వ. అనివివరించిన రౌమహర్షణితో శౌనకాదిమునీంద్రులిట్లనిరి. ౪౧

గీ. సూతగంభీరజలధిపై-సేతుబంధ।
మెట్లుగావించెరఘుకులా-ధీశ్వరుండు।
సేతుగతగంధమాదన-శిఖరమునఁ।
నెన్నఁదగుపుణ్యతీర్థంబు-లెన్నిగలవు॥ ౪౨

గీ. కలితరామేశశంభులిం-గప్రతిష్ఠ।
రాముఁడొనరించె నేప్రకా-రమునమున్ను।
తేటపడమాకునీకథ-తెలియఁబలికి।
మముఁగృతార్థులఁజేయుము-మౌనితిలక॥ ౪౩

వ. అనిప్రార్థించియడిగిన శౌనకాదిమహర్షులకు సూతుండిట్లని చెప్పం దొడంగె. ౪౪

చ. దశరథునాజ్ఞచేతగుణ-ధాముఁడు రాముఁడరణ్యభూమికిం।
గుశలమతిం బ్రియాంగనయుఁ-గూరిమితమ్ముఁడుఁదన్నుఁగొల్వరా।
వశజనమానసప్రియుఁడు-వచ్చిచరింపుచుదండకాటవిన్।
విశదగతిన్వసించెనతి-విశ్రుతపంచవటీతటంబునన్॥ ౪౫

గీ. అంతమారీచవిరచిత-వ్యాజయుక్తి।
రాజసుతులనువంచించి-రావణుండు।
తపసివేషంబుఁగైకొని-ధర్మమెడలి।
జానకీదేవినిహరించె-సాహసమున॥ ౪౬

మ. అనఘుండంతటరాఘవేశ్వరుఁడర-ణ్యస్థోణులన్ మేదినీ।
తనయాన్వేషణమాచరించుచుసము-ద్యల్లీలఁగాంచెన్ మహా।
స్వనదంభోజవసద్విరేఫబకహం-సక్రౌంచవంద్యుక్తిగుం।
భనకుంభజ్జలరాట్స్వభావవనముం-బంపాసరోరాజమున్॥ ౪౭

వ. మఱియు నాసరోవరంబున సభరితబిసఖండంబులు భుజించుచుతరి నెడనెడం బొడము పిపాసవలన శతపత్రపాత్రనిక్షిప్తమకరంద పానీయంబులు గ్రోలుచు నుద్వేలానురాగంబునం దద్బిందుకణం

బులు నరటీసముదాయంబులకుఁ జంచచ్చంచూపుటంబుల నొసం
గిన నదియును వాత్సల్యంబునం గిశోరనికురంబవదనంబులకు మంద
ప్రకారంబున నందించుచున్నం గనుంగొని పరమహర్షవికస్వర
కంఠంబులై కలకలనాదంబులు గావింపుచుం గాంచనచ్ఛాయాపం
చకగరుపించలక్షేపంబు సేయుచు, మనోహరమందగమనంబులం
బుండరీక షండంబులం గ్రీడ గావించు రాజహంసంబులవలనను,
కండదఘ్న నీరపూరంబున నపారకౌతుకంబున నోలలాడుచెంచు
గుబ్బెతల కవుంగిళ్ళ డాఁగిలిమూఁతలాడు బెడంగు సిబ్బెంపు గ
బ్బిగుబ్బలు గనుంగొని స్వబంధువక్ర మిథునంబులు వారిచేతం
బట్టువడెననితలంచి తమ్ముంబట్టుకొందురోయను శంకపుట్టి కోకిల
నికాయంబులతోడ నెగసి పెరచోటులకుం జని యచ్చట భయం
బుపక్క చక్కరవిలు కానికేళిం దేలుచుం దమబాంధవుండగు మా
ర్తాండునిం బొగడు పశువున రుతంబులు సేయుచుఁ దోయంబుల
మునింగి తేలుచు నభిమతగతుల వర్తించు చక్రవాకంబుల వల
నను, నికటవిపి తరుమూల కుశాసనాసీనమౌనిరాజులం జూచినే
ర్చిన యవియుంబోలె మునివృత్తివహించి వనవాసులై స్వచ్ఛత
గలిగి ధ్యానపరాయణంబులై హఠాన్నీరసముత్పతన్మత్తమీనం
బులు రభసంబున నతిదీర్ఘత్రోటిపుట నికటంబులఁ వ్రాలిన వానిం
బట్టికబళించి యదృచ్ఛాలాభసంతుష్టాంతరంగంబుల సుఖించి
మెలంగుచున్న బకంబులవలనను, పునఃపునఃకృతసురత సముదిత
క్లమంబునం దిర్యగావర్తితకంఠంబులై శిరంబులు గరుత్పరంపర
లం గప్పి యేకపాదస్థితింజెంది తీరభూముల నిదురబోవుచున్న
తటీం గేళీరత సంయమి కన్యకాజనంబులు ఫేనపుంజభ్రాంతిం
దమ్ముంబట్టికొని చన నుద్యోగించునంతలోనం దదీయ కరకమల
సంస్పర్శంబునం బ్రబోధంబునొంది, బెదరి బెదరిచూచి యుల్లం
ఘించి తొంటి తమ విహరణస్థలంబుల వ్రాలి జాలింబడు తమ

చుట్టంబులంగలసి ప్రమదంబున సుఖక్రీడలం బొదలు బాతువుల
వలనను, నభిరామంబై నీలకంఠకాళిమచ్ఛాయాదాయాదమేదుర
దళ విసర విలసిత నవకువలయ సమాజసౌరభ్య సంభరితంబును,
పథికజన నాసాపుటస్ఫుటతరానందసంధాయక పరిమళమిళిత్పరాగ
పుంజమంజుల కంజాత సంజాత మధురమధూళిమాధుర్య రసికమ
ధుకర నిరంకుశ ఝంకార కోలాహలసంకులంబును, సరస సం
గీతి సమాకర్ణన సమ్మోదమాన జలదేవతాప్రసాదలబ్ధ మధుకరాధీన
తప్తకాంచన పానపాత్రిక తిరస్కృత కోకనద విరాజమానంబును,
పాశపాణిపరివృఢ పర్యటత్పాండురాఖండ యశోమండల సం
భావనాస్పద కుముదసముదయ ప్రభాపరిపూర్ణంబును, తీరభూరు
హశ్రేణీయ కుసుమిత లతానికేతన మకరకేతన కేళీరసానుషక్త శబ
రకాంతాపరిశ్రాంతిహరణ ప్రవీణ విమలజలశీకరకిరత్సరసిజరజ
స్సుగంధిగంధవాహంబును, జలవిలోకిత ప్రతిబింబ శాఖిశాఖా
గ్ర ప్రత్యగ్రపల్లవగ్రహణార్థ పతిత పరిభ్రాంత పరభృత నిర్వా
ణాక పంచబాణప్రేరిత మారుతప్రయుక్త నిశ్రేణీకృతకూలపాదప
విశాలశాఖాదళచ్ఛన్నంబును, దావపావకదహ్యమాన కాలాగరు
ధూమమాలికాళిక కాళికాలోకన పరిహృష్యన్మద మయూర నట
నానారూప భృంగాంగనాసంగీతభంగిసంగత సముత్తుంగతరంగ
మృదంగనాదగుంభనకరంభితంబును, మత్తవేదండ శుండాదండ
చులికితప్రోజ్జిత పుష్కరచ్ఛటానిర్వాపిత వనవాతోద్ధూత నభ
శ్చుంబినీ బిడాంబుజరాజి పరాగంబును, కోమలశ్యామల బాల
తృణాంకుర చర్వణ సంజనిత పిపాసాపరవశ సమాయాత పీత
విశ్రాంత వాతాయుయూథ సమాశ్రిత సవిధవివిధ పాదపచ్ఛా
యాతలంబును, సుందరారవింద మందిరవిహారదిందిరాసత్కార
కారి వనదేవతా విశ్రాణిత మహోపాయనాస్తరణారాంకవపట
శంకాకరజలోపరి పరిమ్యుతాను తటప్రరూఢకదంబమంజరీకుసు

మకేసర విసరంబును, వరుణరాజానుచర మకరనికర మత్స్య కచ్ఛపకుళీర ప్రభృతి సకలజలజంతుసంతాన సంతతసంచార సంకులంబును నగుచు, గగనంబుభంగి రాజహంసభరితంబై, విష్ణుజఠరంబుగతి భువనపరిపూర్ణంబై, అలకానగరంబు తెఱంగున శంఖమకరకచ్ఛప పద్మమండితంబై, క్షీరసాగరంబుమాడ్కి మధురామృతస్థానంబై, ఛందశ్శాస్త్రంబువోలె విచిత్రవృత్తశోభితంబై, దీనారిక్రియలఘుజీవనంబై, సాధుజనచరితంబుకరణిపంకరహితంబై, రథంబువిధంబున చక్రసహితంబై, స్వర్గంబుభాతివాసవ సమృద్ధిసంపన్నంబై, సుందరీగళంబురీతి జలజభాసురంబై, ధనికభవనంబు ప్రకారంబునం గమలాభిరామంబై రాజాస్థానంబుకైవడి కవివాగ్గుంభితంబై, సముద్రంబువోలెఁ గువలయాభరణంబై, కోణపదిగ్భాగంబులాగునంగుముదాశ్రితంబై, యొప్పు పంపాసరోవరంబు గనుంగొని తత్తీరంబున. ౭౮॥

సీ. జానకీపతియొక్క-వానరుం గాంచెన,
కపియును రామునిఁ-గాంచి మ్రొక్కి।
యయ్య మీ రెవ్వరం-చడుగ వానికిఁ దన,
వృత్తాంత మంతయు-విస్తరించి।
యనఘునీ వెవ్వండ-వనిఁ గౌసల్యాత్మ,
జునకు నిట్లనియెన-వ్వనచరుండు।
దేవర యేను సు-గ్రీవుని సచివుఁడ,
హనుమంతుఁడను వాఁడ-ననిలసుతుఁడఁ।

గీ. జెలిమి మీతోడ సేయంగఁ-దలఁచి భాను।
సుతుఁడు పుత్తెంచె నన్ను మీ-చెంతనికడ।
వేగ విచ్చేయుఁడని నభూ-విభుఁడు లెస్స।
యనుచు సౌమిత్రియును దాను-నచటికరిగె॥ ౭౯॥

క. ఇనపుత్త్రుని మదు దమొప్పం।

గనుఁగొనివేసవగ్నిసాక్షి-కంబుగసఖ్యం।
బొనరించి వాలింజంపుదు।
నని విభుఁడు ప్రతిజ్ఞఁ జేసె నర్క-సుతుండున్॥ ౫౦॥

వ. సీతాదేవిం దోడితెచ్చెదనని ప్రతిజ్ఞ పలికి నిట్లన్నరేశ్వరవానరేశ్వరులు సమయంబుఁ గావించి పరస్పరంబు విశ్వసించి నితాంతసంతోష సమన్వితులై ఋష్యమూకగిరిశిఖరంబునఁ గూర్చుండి రంత.

క. గిరినిభదుందుభికాయము।
బరువడి రాఘవుఁడు జిమ్మె-బహుయోజనముల్।
చరణాంగుష్ఠనఖంబున।
హరిసూనుని మదికిఁ బ్రత్య-యము పుట్టుటయున్॥ ౫౨॥

గీ. మఱియు నతనికి నమ్మిక-మదిజనింపఁ।
గడఁకతో వింటనొకతూఁపుఁ-దొడిగి సప్త।
సాలములు నేలఁగూలంగ-లీల నేసె।
రాఘవుఁడమోఘతరబాణలా-ఘవుండు॥ ౫౩॥

ఉ. ఆపటువిక్రమంబుఁ గని-యద్భుతమందిదినేంద్రసూతిసీ।
తాపతితోడ నిట్లనియె-దక్షుఁడ నీవు సఖుండ వౌటనా,
న్నాపురుహూతముఖ్యసుర-లైజయింపఁగ లేరు చిత్తసం।
తాపము దీరెఁ బజ్క్తిముఖదై-త్యునిఁ ద్రుంచెద సీతఁ దెచ్చెదన్॥ ౫౪॥

క. అనవుడు రఘునాథుఁడు నె।
మ్మనమున ముదముప్పతిల్ల-మార్తాండతనూ।
జనిజానుజసహితుండై
చనియెంగిష్కింధకుఁ బుడు-సరభసవృత్తిన్॥ ౫౫॥

సీ. అంతఁ గిష్కింధాగు-హాముఖంబున నిల్చి,
రవిపుత్త్రుఁడుగ్రగజు-రాకఁ గోరి।
ప్రళయజీమూతంబు-పగిది గర్జిల్లినా,
ధ్వనియాలకించియ-వ్వాలి గినిసి।

రయమునసంతఃపు-రంబువెల్వడివచ్చి,
యనుజునితోడఁగ-య్యంబొనర్చి।
పెట్టిదంబుగ వాలి-పిడికిటసుగ్రీవుఁ,
బొడిచినఁగడునొప్పి-బడితొలంగి।

గీ. చనియెదశరథరాజనం-దనునికడకు।
నమ్మహీజానిసుగ్రీవు-నరుతనొక్క।
కుసుమమాలికఁగదియించి-గుఱుతుచేసి।
యపుడపురికొల్పె వెండియు-నాలమునకు॥ ౧౬॥

వ. ఇట్లు పురికొల్పుటయు సుగ్రీవుండు కిష్కింధా ద్వారంబుఁ జేరి భూరిగర్జితంబున వాలిం బిల్చి యతనితోడ బాహుయుద్ధంబు సేయుచుండెనంత ౧౭॥

క. చాపమున శరముఁ దొడగిమ।
హీపతినిండారదిగిచి-హెచ్చినవీర్యా।
టోపమునఁ గూలనేసెభు।
జాపటువిక్రమవినోద-శాలిన్ వాలిన్॥ ౧౮॥

ఆ. అట్లువాలినిహతుఁ-డైనకిష్కింధకు।
నరిగిసకలవాన-రాధిరాజ్య।
పట్టబద్ధుఁడగుచుఁ-బద్మాప్తసూనుఁడు।
ద్వేలహర్షజలధి-నోలలాడె॥ ౧౯॥

శా. అంతన్ భాస్కరనందనుండుకపిసేనాన్వీతుఁడైరామభూ।
కాంతాగ్రేసరుపాదసన్నిధికివేడ్కన్వచ్చిధీరున్మహా।
మంతుంబిల్చిధరాత్మజాన్వేదుకస-న్మానంబుతోఁబంపెన।
త్యంతాటోపసమగ్రుఁడైయతఁడుశ-క్రాదుల్ నుతుల్సేయఁగన్॥

క. వనరాశిదాటిలంకకుఁ।
జనిసీతంజూచిపవన-సంభవుఁడనయం।

బునమరలివచ్చెయాసతి।
పనిచినమాణికము రామ-భద్రునకిచ్చెన్॥ ౬౧॥

వ. ఇట్లు హనుమంతుండిచ్చిన యామాణిక్యంబుం గనుంగొని హర్షశోకపరవశుండై యప్పశుపతిచాపభంజనుండు సౌమిత్రిసుగ్రీవాంజనేయ నలనీలజాంబవత్ప్రముఖ కపివీరులతోడంగూడి యభిజిన్ముహూర్తంబునం బ్రయాణంబువెడలి వివిధగిరి సరిదరణ్యంబులు గడచిచనిముందట ౬౨॥

చ. కనియెరఘూద్వహుండుకట-కస్థలగాఢచరత్కరీంద్రసం।
జనితమదప్రవాహపరి-సర్పదమందసుగంధసాంద్రమున్।
ఘనమణిశృంగగావకల-నారతదేవవధూనినాదని।
స్వనరచనాక్రమశ్రవణ-చండమృగేంద్రమునమ్మహేంద్రమున్॥

గీ. అమ్మహేంద్రధరిత్రీధ రమ్ముగడచి।
చక్రతీర్థంబునకునేగి-జనవిభుండు।
పొసఁగనచటవసించెన-ప్పుడుదశాస్యు।
ననుజుఁడైనవిభీషణుం-డటకువచ్చె॥ ౬౩॥

వ. నలుగురు మంత్రులతో నటకువచ్చిన యమ్మహాత్మునిఁజూచి సుగ్రీవునకు గూఢచారుండను శంకవొడమి రఘువీరుండతని హితసముచితచేష్టలరసి దుష్టుండుగాఁడని తెలసి సంభావించియవ్విభీషణునకు సకలరాజ్య పట్టాభిషేకంబు సేయించి రవిపుత్త్రునట్లమంత్రిప్రవరుంజేసి చక్రతీర్థంబుడాసి. ౬౪॥

క. చింతింపుచురామమహీ।
కాంతుఁడుసుగ్రీవుఁడాది-గాఁగలకపిసా।
మంతులకునవియెనీదు।
ర్దాంతపయోరాశియెట్లు-దాఁటుదమింకన్॥ ౬౫॥

క. జలనిధిదుస్తరమికకపి।
బలములసంఖ్యమ్ములేయు-పాయముమనకుం।

కలదియ్యెడమర్కటసే।
నలతోడంగూడియువ్వా-నధిదాఁటిచనన్॥ ౬౮॥

మ. అతిగంభీరపయఃపరిపూరముసము-ద్యత్తత్స్వసంచారము।
ద్ధతనక్రగ్రహచక్రఘోరముమహా ధ్వానత్కుళీరంబవా।
రతవాతాహ్వతనీలనీరధరవా-రంబియ్యకూపారమే।
గతిచేనిప్పుడుదాఁటువారమువనౌ-కస్సైన్యముల్ గొల్వఁగాన్॥

మ. ప్రళయాంభోధరగర్జితప్రతిభటప్రస్ఫీతనిర్ఘోషదో।
హలమైదుస్సహబాడబజ్వలనగా ఢార్చిర్చ్ఛటాక్రాంతమై।
విలసద్ద్వీపినుటాలటుప్రహరణో-ద్వృత్తాభ్రమైయున్నయి।
జ్జలధిందాఁటనుపాయమెద్దివగునీ-శాఖామృగశ్రేణికిన్॥ ౬౯॥

క. శతయోజనవిస్తారం।
బతిఘోరముతిమితిమింగి-లాకరమంతే।
ర్గతనగమగునీసరితాం।
పతిఁగడువఁగనళమెమనకు-మతిచేనైనన్॥ ౭౦॥

గీ. తలఁచిచూడంగవిన్నుముల్-తనుచుగలవు।
పుడమికన్నియ నేరీతిఁ-బడయువాఁడ।
నధికసంకటమిచటసం-ప్రాప్తమయ్యెఁ।
గార్యసిద్ధికుపాయంబు-గానరాదు॥ ౭౧॥

గీ. అకటరాజ్యంబుగోల్పోయి-యడవిఁజేరి।
తండ్రిపోకనువగచిభూ-తనయఁబాసి।
యెంతయును గాసిఁబొందితి-మంతకన్నఁ।
గడుఁబ్రయాసంబుమున్నీరుఁ-గడచుటెరఁగు॥ ౭౨॥

గీ. నీవురావణాదెగటార్చి-నిఖిలదోష।
శాంతికైగంధమాదన-శైలమునకు।
నరుగుమనిముష్నగుంభజుం-డానతిచ్చె।
నమ్మహాముని భాషణం-బనృతమగునె॥ ౭౩॥

తరల. అనిపురాంతకచాపభంజనుఁ-డానతిచ్చినవాక్యముల్।
వినికృతాంజలులై వలీముఖ-వీరులర్క-సుతాదుల।
య్యనఘశీలునితోడనిట్లని-రయ్య నావలు దెచ్చి సాం।
పెనయఁ దెప్పలుగట్టి దాఁటెద-మిమ్మహాలవణాంబుధిన్॥ ౭౪॥

వ. అప్పుడు కపిసేనల నడుమ నిలచి విభీషణుండిట్లనియె. ౭౫॥

క. శరధిన్ దశరథనూనుఁడు।
శరణొందుట సముచితంబు-సగరకృతంబీ।
కరుణాలయంబు తత్కుల।
పరిపాలకుఁడగుటఁ దోడు-పడు రామునకున్॥ ౭౬॥

సీ. అనవుడు రఘురాముఁ-డగచరవీరుల,
నాదరింపుచుఁ బల్కె-ననఘులార।
తెప్పలచేఁ గపు-లిప్పయోనిధి నూరు,
యోజనంబులు దాఁట-నోపువారె।
పెక్కు నావలు గల్గ-వికపి సేనకు,
వైశ్యులగతి మన-వంటివారు।
కలముల చేనబ్ధి-గడతురే గడచునో,
నెడ చేసి పగవార-లిడుము సేతు।

గీ. రట్లు గావున మీయుపా-యంబు నాకు।
సమ్మతము గాదు మఱి విభీ-షణుని పలుకు।
మదికి నింపగుచున్నది-మార్గ సిది।
కర్థితో నిప్పయోధిను-పాస్తి సేతు॥ ౭౭॥

గీ పెంపుతో నిట్లు త్రోవఁ జూ-పింపకున్న।
వనలగంధవహత్యుజ్వ-లాస్త్రదీయ।
భాసురామోఘదివ్యాస్త్ర-పటలమునకు।
నిమ్మహోదధి గురిజేసి యేపడంతు॥ ౭౮॥

క. అనిపలికిసానుజుండై।
జనకసుతావల్లభుండు-శాస్త్రోక్తవిధిన్।
వనధికి నెదురుగ నయ్యెడ।
ఘనకుశతల్పమున నుచిత-గతి శయనించెన్॥ ౨౯॥

క. మేదురదర్భాస్తీర్ణమ।
హోదధితీరమున రాఘ-వోర్వీనాథుం।
డాదరమున శయనించెన్।
వేదిపయి న్వెలుఁగుజాత-వేదుఁడు బోలెన్॥ ౩౦॥

చ. సురుచిరశేషభోగనిభ-శోభితసవ్యభుజోపధానుఁడై।
నరపతి నవ్యదర్భశయ-నంబున నొప్పఁగఁ బవ్వళించి తా।
త్వరమతితోడ సాగరును-ప్రాప్తి యొనర్చుచునుండెఁ గావిభా।
వరులొకమూఁడు సూర్యకుల-వర్యునకుం గడిచెం గ్రమంబునన్॥

వ. ఇట్లు త్రిరాత్రోషితుఁడై నయమార్గంబున దలక మార్గలాభంబుగోరి వారాశి నుపాసించిన నతండు మూఢభావంబునం బొడచూపకున్నం గోపరక్తాంతలోచనుండై రఘువీరుండు లక్ష్మణునితో నిట్లనియె.

క. పాయక యమోఘతరమ।
త్సాయకనిర్భిన్నమకర-సముదయములచేఁ।
దోయధి నిరుద్ధసలిలం।
బైయుండఁగఁ జేతు నిప్పు-డతి వేగమునన్॥ ౩౨॥

మ. అనుజా నన్ను సమర్థుఁ గాఁ దలఁచె నీ-యంభోనిధానంబు దు।
ర్జనుచో టస్నహనంబు యుక్తము గునే-సామంబు చే నాత్మద।
ర్పన మీనోపఁడు సాగరుండు వెసన-స్మత్తూణీరబాణాగ్ని నీ।
తని శోషింపఁగఁ జేతుఁ గోతులకుఁ బో-దన్యాయసముల్గల్గఁగాన్॥ ౩౩॥

ఆ. మేరమీఱనికి-మిన్నందితరగలు।
నలమియెల్లదిక్కు-లాక్రమించి।

మొనసియున్న యీస-ముద్రినడఁగింతు।
బాణవహ్ని శిఖల-పాలు జేసి॥ ౭౫॥

క. భూభారకరసురారిగ।
ణాభీలంబైనయీమ-హాంభోనిధిసం।
క్షోభితమొనరించెదఁగీ।
లాభీకరసాయకాన-లస్ఫురణమునన్॥ ౭౬॥

వ. ఇట్లుపలికి కోదండపాణియుం గ్రోధపర్యాకులేక్షణుండునై రఘుకులాధ్యక్షుండు త్రిపురసంహరణోద్యుక్తుండగు రుద్రుండువోలెఁ గనుపట్టి చాపాకర్షణంబుఁ జేసి శరంబులు నిగుడించి జగంబులు గంపింప నతినిశితోగ్రవిశిఖంబులు మఱియును సముద్రంబునం బ్రయోగించిన నవియును బ్రజ్వలింపుచు ఘోరంబులై దశదిశలు వెలింగింపుచు మహాదానవసంకులంబగు సాగరంబుఁ బ్రవేశించెనంత సముద్రుండు భీతచిత్తుండై కంపింపుచు దిక్కులేక పాతాళంబువలన వెడలివచ్చి కృతాంజలియై రాఘవుని శరణంబుఁ జొచ్చి యిట్లని నుతించె. ౭౭॥

క. సురబృందసేవ్యములు సుఖ।
కరములహల్యోగ్రశాప-ఖండనరేణూ।
త్కరకలితములగునీపద।
సరసిజములు గొలుతు రామ-చంద్రమహాత్మా॥ ౭౮॥

సీ. దండంబు తాటకా-తనువిదారణ నీకు,
ప్రణతి కౌశికయాగ-రక్ష నీకు।
శంకరచాపభం-జనమస్కృతి నీకు,
నభివాదనంబు మ-హాత్మ నీకు।
జమదగ్నిసుతగర్వ-శమన జేజే నీకు,
నంజలి దైత్యసం-హార నీకు।

కేలుమోడ్పుకృపాల-వాలమానసనీకు,
వందనంబుమునీంద్ర-వరదనీకు।

గీ. రూఢఖరదూషణత్రిశి-రోనిశాట।
గహనదహనాయమానభీ-కరశరాస।
ముక్తదివ్యాస్త్రసముదాయ-మ్రొక్కునీకు।
శరణురఘురామనిఖిలదు-ర్జనవిరామ॥ ౮౯॥

గీ. రఘుకులంబునదేవకా-ర్యంబుసేయ:
నవతరించినహరికినా-రాయణునకుఁ।
బుండరీకాక్షునకుజగ-త్స్వామునకు।
భక్తిచేమ్రొక్కెదనురామ-భద్రనీకు॥ ౯౦॥

క. కోపంబుసంహరింపుము।
నీపదకమలములుగొలిచి-నిలిచిననన్నుం।
జేపట్టుముమ్రొక్కెదనా।
చాపలముసహింపురామ-సద్గుణధామా॥ ౯౧॥

వ దేవా మహానుభావా! భావజజనక, జనకసుతా మనోహర, హరవిరించి పురందరాది సురపూజిత, జితదానవ, నవజలధరనీల, నీలకంఠచాపభంజన, జననాదివికారరహిత, హితమితసత్యమృదుమధురభాషాధురంధర, ధరణీభారహరణార్థకృతావతార, తారకబ్రహ్మస్వరూప, రూపలావణ్యవిలాసవినిర్జితకోటికందర్ప, దర్పాంధబంధకంధసింధురమృగరాజ, రాజశేఖర, ఖరదూషణాది రాక్షససంహార, హారకేయూరకిరీటకుండల కంకణాద్యలంకారశోభిత దివ్యమంగళవిగ్రహ, గ్రహరాజవంశాభిరామ, రామ, నావిన్నపంబుఁజిత్తగింపుము, నా నేరములుసహింపుము. నాప్రార్థనంబుఁగైకొనుము, నన్నురక్షింపుమని మఱియునిట్లనియె. ౯౨॥

క. చెలువదొరవేయుమోములఁ।
గలిగియునీగుణములెన్నఁగాలేఁడనఁగాఁ।

గలితభవద్గుణవర్ణన।
మలవిరోమూవంటిజడుల-కాదిమపురుషా॥ ౬౩॥

గీ. భూజలాదికమగుపంచ-భూతతతికి।
నెద్ది నైజంబుగా రచి-యించెధాత।
యట్టికట్టడివిడువక-యనియునిలుచు।
మత్స్వభావముగాధత్వ-మహిమసుమ్ము॥ ౬౪॥

క. రాగమునలోభమునభయ।
యోగంబుననైననన్యయోచితధర్మ।
త్యాగముకర్తవ్యముగుణ।
సాగరయీభాషణంబు-సత్యముగాదే। ౬౫॥

క వనచరసేనలులంకకుఁ।
జనుటకు నేనాచరింతు-సాహాయ్యము నీ।
కనివిన్నపంబుఁజేసిన।
జనపతియిటులానతిచ్చె-జలనిధితోడన్॥ ౬౬॥

సీ. తరుచరవాహినీ-పరివారములతోడ,
జనియెదలంకకు-శంకవృత్తి।
నిప్పుడజనపూర-మింకించితెరువిమ్ము,
నావుడిట్లనియెన-దీవిభుండు।
సావధానుండవై-యవధరింపుము దేవ,
విని సేయవలసిన-పనియొనర్చు।
మయ్యనీయాజ్ఞని-ట్లాచరించితినేని,
కార్ముకవిద్యాప్ర-గల్భులైన।

గీ. ఘనులునిటువలెనియమింపఁ-గలరునన్ను।
గానఁదరణార్థమొక్కటి-గలదుపాయ
మదివచించెదవిశ్వకర్మా-త్మజుండు।
వానరుండిందునలుఁడను-వాఁడుగలఁడు॥ ౬౭॥

గీ. శిల్పసమ్మతుఁడధికుఁడ-నల్పబలుఁడు।
హరికులశ్రేష్ఠుఁడతఁడు నా-యందు వైచు।
తృణశిలాదారుబృందమొ-ద్దికధరింతు।
నదియుదృఢముగ సేతువై-యమరియుండు॥ ౯౮॥

క. ఆసేతుమార్గమున సే।
నాసహితుఁడవైనిశాట-నాథునిపురికి।
బ్జాసనవందితచనుమని।
యాసాగరుఁడరిగెనంత-నంతర్హితుఁడై॥ ౯౯॥

ఉ. అంతట జానకీరమణుఁ-డంచిత బాహుబలున్ నలున్ దృఢ।
స్వాంతునిఁ జూచి రమ్ముకపి-వర్య రచింపుము సేతుబంధము।
త్యంతదృఢంబుగా జనకు-నంతటివాఁడవు శిల్పశక్తిని।
శ్రాంతవినిర్మలోన్నతయ-శంబులు జేకురు నీకు నీక్రియన్॥ ౧౦౦॥

చ. అనవిని జానకీపతికిఁ-బ్రాంజలియై పలికెన్నలుండు మ।
జ్జనకుఁడు విశ్వకర్తకడుఁ-జక్కనిమందిరశైలసీమ మ।
జ్జననికి ముందు దావరమొ-సంగెను మత్సమవీర్యుఁడై వనం।
దనుఁడు జనింమనీకనుచుఁ-దామరసప్రియవంశదీపకా॥ ౧౦౧॥

క. ధీరుఁడగు విశ్వకర్మకు।
నౌరసపుత్త్రుఁడన శక్తి-నతనికి సముఁడన్।
వారక నేనర్తించెద।
పారావారమున సేతు-బంధనమధిపా॥ ౧౦౨॥

సీ. అనివిన్నవించిన-వినియన్న రేంద్రుండు,
శుభవాసరంబున-శుభముహూర్త।
సమయంబునందుఁ గుం-జరరాజవదనులం,
బోదరు హేరంబు-వేదవేద్యు।
నావాహనముఁ జేసి-హరిమాణిక్యసిం,
హాసనంబున నుంచి-యర్ఘ్యపాద్య।

పంచామృతస్నాన-భవ్యకృత్యముదీర్చి,
గంధంబలందియ-క్షతములొసఁగి।

గీ. లలితదూర్వాంకురంబులు-నలినకుముద।
చంపకాశోకపున్నాగ-జాతివిరుల।
పాటలాదిప్రసూనము-ల్భక్తినొసఁగి।
ధూపములదీపములనుసం-తుష్టిసలిపి॥ ౧౦౩॥

వ. అనంతరంబ జంబూ రంభా కపిత్థ ఖర్జూర పనస నారికేళ బదరీ
చూతఫలపుండ్రేక్షుగోక్షీరదాక్షారసక్షౌద్రఘృతపాయసమోదు
కాపూప బహువిధభక్ష్యసమన్విత మహోపహారంబులు సమర్పిం
చి సకలోపచారంబుల సపర్యగావించి యనేక ప్రకారంబులం
గైవారంబులొనర్చి గణపతిం బ్రసన్నునింజేసి. ౧౦౪॥

గీ. అంతమిధిలేశకన్యకా-ప్రాణనాథుఁ।
డచటనున్నమహాదేవి-నాదిశక్తి।
మహిషదానవమర్దిని-మహితచరిత।
నధికభక్తినిఁగొల్చెత-దాజ్ఞవడసి॥ ౧౦౫॥

క. వాణీపతిముఖసురసం।
త్రాణైకధురీణమైన-తనహస్తమునన్।
క్షోణీనాథుఁడునవపా।
షాణస్థాపనముఁజేసె-జలనిధిలోనన్॥ ౧౦౬॥

క. ఈరీతిసేతుబంధ।
ప్రారంభముఁజేసిరామ-భద్రుఁడుదన్వ।
త్తీరంబుననలరచితమ।
హారమ్యసుభద్రపీఠి-కాసీనుండై॥ ౧౦౭॥

సీ. బలవంతులైనట్టి-ప్లవగవీరులఁజూచి,
సేతునిర్మాణంబు-సేయుఁడనిన।

నట్టవారుసుగరు-డానిలవేగులై.
నలుగడనున్న కా-నలకు నేఁగి।
గిరులునుదరులును-గిరిశృంగములుఁదరు,
శాఖలు దారుపా-షాణతతులుఁ।
దృణభారములుసారె-దెచ్చినవానినిఁ,
గైకొనియలవిశ్వ-కర్మసుతుఁడు।

గీ. నలుఁడుమున్నిటిపైఁజేర్చి-నిలిపిశిల్ప।
సమయపదతిదశయోజ-నములుపరుపు।
నెమ్మిశతయోజనంబులు-నిడుపునమర।
సేతువొనరించెనధిక సు-సిరముగాఁగ॥ ౧౦౭॥

క. బుధులునుతింపఁగలవణాం।
బుధిపైఁగట్టించెఁబదిల-ముగ రాఘవుఁడి।
వ్విధమున సేతువులంకా।
పధిగానలముఖ్యకీశ-వర్యులచేతన్॥ ౧౦౮॥

గీ ఇట్టిసేతువునకుఁజని-యెట్టిపాప।
కర్ములునుముక్తదోషులై-ధర్మయుక్తి।
నఖిలవాంఛితభోగంబు-లనుభవించి।
ముక్తిఁగాంతురుతాపస-ముఖ్యులార॥ ౧౧౦॥

క. దానతపోవ్రతహోమవి।
ధానంబులచేఁబ్రిసన్న-తంజెందఁడుగా।
రినాయకుండుసేతు।
స్నానంబునఁజెందుకరణి-సన్మునులారా॥ ౧౧౧॥

క. భానునితేజముతోడస।
మానంబగుతేజమొకటి-మఱిలేనిగతిన్।
జ్ఞానప్రదమగుసేతు।
స్నానమునకుసాటిపుణ్య-చయమున్నదియే॥ ౧౧౨॥

గీ. రూఢిరఘుపతిచేత నా-రూఢమైన।
వలవినిమిత్త సింహాస-నంబు గాంచి।
మ్రొక్కె నెవ్వఁడు పులకిత-మూర్తి యగుచు।
నతని కిల లభించు మోక్షసిం-హాసనంబు॥ ౧౧౩॥

గీ. తనరుఁ బడమటికోణంబు-దర్భశయ్య।
తూర్పుకోణంబు మెఱుఁగుఁడు-దుర్గపురము।
సేతుమూలంబులని రెండుఁ-బాతకార్తి।
భంజనసమర్థములు మహా-పావనములు॥ ౧౧౪॥

క. సీతారామునిఁ బరమ।
జ్యోతిర్మయు నాత్మఁ దలఁచు-చున్నను గవి।
ఖ్యాతశుభహేతు వనుచున్।
సేతువు సుజనులు బ్రణుతి-సేయఁగ వలయున్॥ ౧౧౫॥

శ్లో॥ రఘువీరపదన్యాస పవిత్రీకృతపాంసవే।
దశకంఠశిరచ్ఛేద హేతవే సేతవే నమః॥ ౧౧౬॥

శ్లో॥ సేతవే రామచంద్రస్య మోక్షమార్గైకహేతవే।
సీతాయా మానసాంభోజ భానవే సేతవే నమః॥ ౧౧౭॥

క. అనుమంత్రములు పఠించుచు।
మునుపుగ దైరికులు సేతు-మూలంబుఁ గనుం।
గొని సాష్టాంగనమస్కృతు।
లొనరింపఁగ వలయు భక్తి-యోగము పేర్మిన్॥ ౧౧౮॥

వ. ఈప్రకారంబున శ్రీరామునిచేత నిర్మితంబగు సేతుబంధంబున ననే
కకోటి తీర్థంబులు గలవు వానినామంబులు, సంఖ్యయును వాక్రు
చ్చి వర్ణింప శేషుండును సమర్థుండు గాఁడు. చతుర్వింశతి తీర్థంబు
లు ప్రధానంబులై యుండు. చక్రతీర్థంబును, బేతాళవరదంబును,
పాపవినాశనంబును, సీతాసరంబును, మంగళతీర్థంబును అమృ
తవాపికయు, బ్రహ్మకుండంబును, హనూమత్కుండంబును, అగ

స్త్యతీర్థంబును, రామతీర్థంబును, లక్ష్మణ తీర్థంబును, జటాతీర్థంబును, లక్ష్మీసరంబును, అగ్నితీర్థంబును, చక్రతీర్థంబును, శివతీర్థంబును, శంఖతీర్థంబును, యామునతీర్థంబును, గంగాతీర్థంబును గయాతీర్థంబును, కోటితీర్థంబును, సాధ్యామృతంబును, మానసంబును, ధనుష్కోటితీర్థంబును, సేతుమధ్యగతంబులై ప్రకాశించు వీనిలక్షణంబులు వివరించెద. గాలవుం డను మునీశ్వరుండు విష్ణుపూజాపరుండై దక్షిణతీర సముద్రతీరంబున దపంబు సేయుచు నొక్కనాఁ డొక్క రక్కసుని చేతం జిక్కువడి కావవే యని హరిం బ్రార్థించిన హరిప్రేషితంబై సుదర్శనచక్రం బారక్కసుందునిమి యమ్మునికొనియాడ నేతీర్థంబున సన్నిహితంబైయుండెనది చక్రతీర్థంబనంబడెఁ. దానిందలంచినవారికి గర్భవాసంబు గలుగనేరదు సుదర్శనుండను విద్యాధరసుతుండు గాలవముని కన్యకం గాంతిమతియను దానిం జూచి కామమోహితుండై కేశాకర్షణంబుఁ జేసిన నమ్మునియలిగి ఘోరాశత్వంబుఁ జెందుమని శపించె నతండట్లు ఘోరుండయి కొంతకాలంబు పరిభ్రమించి పుణ్యవశంబున సేతువునకుంజని చక్రతీరసమీపంబునంగల యొక్కతీర్థంబు తటంబుననిల్చి తజ్జలశీకరస్పృష్ట గాత్రుండై శాపమోక్షంబునొంది దివంబునకుంజనియె నది ఘోరశాపదంబయ్యె. తొల్లి దృఢమతి యనుశూద్రుని వైదికాగ్నో పదేశంబుం జేసి సుమతియనువిప్రుండు చిరకాలంబు నరకంబు లనుభవించి నీచయోనులం బుట్టి క్రమంబున బ్రాహ్మణుండయి జనించి బ్రహ్మరాక్షసుండయ్యె తద్భేదంబు సహింపక యతనితండ్రి యగస్త్యునిశరణొంది యాముని చెప్పినచొప్పున సేతువునకుం బోయి తనపుత్త్రునొక్కతీర్థంబున ముంచె నందువలన నతండు రక్షోముక్తుండయ్యె నాశూద్రుండు నుపెద్దకాలంబు నరకంబులనుభవించి గృధ్రంబై పాపమియొక్కవాడు తత్తీర్థజలపానంబుఁ జేసి పాపముక్తుండయ్యె నిట్లు పాపం

బులనశింపఁజేయుటఁ బాపవినాశంబన నొప్పె. రాఘవప్రత్యగ్ద్వా
రంబు సీతామహాదేవి వహ్నిప్రవేశంబుఁ జేసి వెడలి వేల్పులువొగ
డ నొక్కతీర్థంబు నిర్మించి యందు స్నానంబుఁ గావించె దానివలన
నాతీర్థంబునకు సీతాసరంబను నామంబు గల్గె నందుఁ గృతాభిషే
కుండై పాకశాసనుండు బ్రహ్మహత్యావిముక్తుం డయ్యె నిది సీతాస
రోమహిమంబు మనోజవుండను రాజు పాపకర్మవశంబున రాజ్య
భ్రష్టుండై యడవులంబడి యిడుమలపాలై పరాశరహితోపదేశం
బున సేతువుఁ జేరి మంగళతీర్థంబున మాసత్రయంబు గ్రుంకి మహా
నుభావుండై రిపులఁ ద్రుంచి యిష్టభోగంబులు భుజించి శరీరాంతం
బున గైవల్యంబుఁ గాంచె నందు సీతారాములు లోకరక్షార్థంబు స
న్నిహితులై యుండురు సర్వమంగళకారణం బగుట నిది మంగళతీ
ర్థంబయ్యె హిమవత్పర్వతంబున నగస్త్యభ్రాత భూతేశుం గూర్చి
తపంబు జేసినం బ్రత్యక్షుండై విరూపాక్షుండు ముముక్షుండగు
నమ్మునిం జూచి సేతుమధ్యంబున మంగళతీర్థంబు సన్నిధి నొక్క మ
హాతీర్థంబుఁ గలదు దానియందు స్నానంబు సేయుము ముక్తిం బొం
దెదవని బోధించె నతం డట్లయేఁగి మూఁడేండ్లు స్నానంబుఁ గావించి
యంత ముక్తిం జెందె నాయగస్త్యభ్రాత యమృతుండైన కారణం
బున నది యమృతవాపి యయ్యె. తొల్లి బ్రహ్మవిష్ణులకుఁ గలహం
బు జనించె నయ్యెడ నయ్యిద్దఱనడుమ నొక్క జ్యోతిర్మయలింగం
బుద్భవించె దానియాద్యంతంబులు చూచినవాఁడె జగత్కర్తయ
గునని సమయంబుఁ గావించి హంసవరాహరూపంబులు ధరించి
వారు చనిరందు గోవిందుండు మరలివచ్చి చూడనైతినని సత్యంబ ప
లికె. నలువవచ్చి లింగంబు తుదఁ జూచితినని యనృతంబు పలికెనది
సహింపక యపూజ్యుండవు గమ్మని విధికి శాపంబిచ్చి నంత బ్రహ్మ
దేవుండు శివుని బ్రార్థించినం బ్రసన్నుండై గంధమాదనపర్వతమం
దు యాగంబు సేయుము దీననీకు మిథ్యావాదదోషంబు నశించు

శ్రౌతస్మార్తకర్మంబులుఁ బూజలుఁ గలుగునని చెప్పినట్లు బహుయ
జ్ఞంబులనుష్ఠించి పరమేష్ఠి కృతార్థుండయ్యె నయోధ్యానగరపాలంబుం బ్ర
స్తుకుండంబరంబరగ అందు రఘువర్ణనం బొనరించు వాయున
దత్కుండభసితంబు ధర్మసఖుం డను రాజపుత్త్రికుండై గురూ
పదేశంబున సేతువునకుం జని హనూమత్కుండంబుఁ జేరి తీరంబు
నం బుత్త్రికామేష్టి యాచరించి శతభార్యలయందు శతపుత్త్రి
లం బడసి చిరకాలంబు రాజ్యంబు పాలించి పుత్త్రులకు రాజ్యం
బు విభజించి హనూమత్కుండంబుఁ జేరి సభార్యుండై తపంబుఁ జే
సి శివసాయుజ్యంబుఁ గాంచె నిది హనూమత్కుండ ప్రభావంబు

కశ్యపవంశుండను తాపసుండు తొల్లి యుదంకుసన్నిధి సాంగవే
దాధ్యయనంబుఁ జేసి తగుపడిష్టప్రకారంబున గంధమాదనంబున
కేగి అగస్త్యతీర్థంబునం బ్రత్యహంబు స్నానంబు సేయుచుమూఁ
డేండ్లుండి యంతం దత్తీర్థజలవినిర్గతంబైన చతుర్దంతగజంబు లెక్కి
యమ్మునికుమారుండు మధురాపతియైన స్వనయభూపతిం గాంచి,
యతనిచేత నభినందితుండై యారాజకన్యక మనోరమ యనుదా
నిం బెండ్లియై గృహస్థధర్మంబు లనుష్ఠించె నిది యగస్త్యతీర్థవైభ
వంబు. కుంభసంభవుని శిష్యుండు సుతీక్ష్ణుండు రామమంత్రో
పాసనాగ్రేసరుండయ్యెఁ దత్తీరతటంబున రామచంద్రుండు శివ
లింగంబు నిల్పి లోకానుగ్రహార్థంబుఁ బూజించె నా సరోవ
రంబునం గృతమజ్జనుండై ధర్మజుం డనృతవచనదోష నిర్ము
క్తుండై రాజ్యంబుఁ బాలించె నిది రామతీర్థప్రభావంబు. బలభ
ద్రుండు నైమిశారణ్యంబునకుం జని మునులకు నిఖిలపురాణకథలు
వచింపుచున్న సూతుం బ్రమాదంబున వధించి యోగబలంబునం బు
నరుజ్జీవితుం జేసి దోషనివృత్తికై గంధమాదనంబునకుం జని లక్ష్మణ
వినిర్మితంబగు తీర్థంబున మునింగి లక్ష్మణేశ్వరలింగంబు దర్శించి

బ్రహ్మహత్యనశింపఁజేసె నాతీర్థంబు రోగదారిద్ర్య మహా
పాపకనాశనంబిది. లక్ష్మణతీర్థమహాత్మ్యంబు. రావణుఁద్రుంచి
రాఘవుండీతీరస్థలంబున జటాక్షాళనంబుఁ జేసె నది జటాతీ
ర్థంబయ్యె నందవగాహంబు సేయువారికిఁ జిత్తశుద్ధి సిద్ధించునని
రాఘవుండు వరంబిచ్చె వరుణపుత్త్రుండు భృగుండును, వ్యాససు
తుండు శుకుండును, గురూపదేశంబునం జేసి వచ్చి తజ్జలంబులం
దోఁగి చిత్తశుద్ధిఁబడసిరి తజ్జలావగాహమాత్రంబున మనశ్శుద్ధి సం
భవించునది జటాతీర్థాతిశయంబు తొల్లి కుబేరుండీతీరంబు సేవిం
చి నిధీశ్వరుండయ్యె నది లక్ష్మీప్రదంబగుట లక్ష్మీతీర్థంబున విఖ్యాతి
నొందెనందుఁ గృతిస్నానుండై నలకూబరుండు రంభాసంభోగం
బుఁ గాంచె ధర్మజుండును గృష్ణోపదేశంబున నిమజ్జనమాచరిం
చి పుణ్యవైభవంబున దిగంతంబులు గెల్చి రాజసూయంబనుష్ఠించి
చక్రవర్తియయ్యెనది లక్ష్మీతీర్థసముత్కర్షంబు. రావణవధానంత
రంబున రాఘవుండు సురమునివానర సమేతంబుగా సేతుమార్గం
బున గంధమాదనంబునకు వచ్చి సీతాశోధనార్థంబుచోట నగ్నిదే
వునావాహనంబుఁ జేసె నాప్రదేశంబగ్నితీర్థంబయ్యె నది మహా
పాతకశోధనంబును బిశాచత్వాదిమోచనంబును మహాతీర్థం
బనునది యగ్నితీర్థప్రశంస. పూర్వకాలంబున గంధమాదనశై
లంబున సుదర్శనచక్రంబుఁ గూర్చి యహిర్బుధ్న్యుండను మహర్షి త
పంబుఁ జేసెనది సహించక రాక్షసులతని బాధింపఁ జక్రంబు
వారిం ద్రుంచి మునిరక్షకొఱకు నిరంతరంబు నేతీర్థంబున నిల్చె
నది చక్రతీర్థనామంబుఁ బూనె నందుఁ గ్రుంకినవారికిఁ గోర్కు
లు లభించు నంధ మూక బధిరత్వాది వైకల్యంబు దొలంగు నిది చ
క్రతీర్థఘనత్వంబు. జగత్కర్తృత్వాహంకారదూషితుండగు న
జుని పంచమముఖంబు ఛేదించి శివాంశభవుండు భైరవుండు హ
త్యాదోషనివృత్తికై సర్వతీర్థంబులు సేవించి కాశికింబోయియే

కభాగావశిష్టంబగు హత్యాపాపంబుతోడ గంధమాదనంబునకుం జని శివతీర్థ సేవఁజేసి నిశ్శేషనష్టపాతకుం డయ్యె నిది శివతీర్థ ప్రభావంబు శంఖుండనుమునిముఖ్యుఁ గంధమాదనంబునం దపంబు సేయుచు స్నానార్థం బచ్చోట నొక తీర్థంబు గల్పించె నది యతనిపేర శంఖతీర్థంబనందగె. తల్లిదండ్రుల నవమానించువారును గృతఘ్నులును వందొకమారు స్నానంబుఁ జేసి ముక్తులగుదురిది శంఖతీర్థమహిమ చైర్యుండు సంయుగ్వంతుండు, రైక్వుండను పర్యాయనామంబుల నెగడిన మునివరుండు గంధమాదనగిరియందుఁ దపంబుసేయుచుందనమంత్రబలంబునన చ్చోటికి గంగాయమునాగయా తీర్థంబుల నాకర్షించియందు నభిషవంబొనర్చె నమ్మహాయోగి ప్రసాదంబున నజానశ్రుతియను రాజొత్తీర్థత్రయాభిషేకంబుఁజేసి శుద్ధచిత్తుండై ముక్తింజెందెనిది యమునాగంగాగయాతీర్థ వైభవంబు. రాఘవుండు గంధమాదనంబున శివలింగంబునిల్పి ధనుష్కోటిచేతభూతలంబుభేదించి తద్వివరనిర్గత గంగాతోయంబుల రామేశ్వరు నభిషేకించె దానివలనఁ గోటితీర్థం బయ్యె నందు స్నానంబుఁ గావించి గంధమాదనంబునవిల్వక తైర్థికుండు మగుడవలదు నది సకల తీర్థరాజంబిది కోటితీర్థమాహాత్మ్యంబు. పురూరవుండను చక్రవర్తి సాధ్యామృత సేవఁగాంచి యూర్వశీసంభోగ సుఖంబుల ననుభవించె నందు నఘమర్షణమాత్రంబున యజ్ఞదాన తపోబ్రహ్మచర్యాగులవలనం గలుగు సుగతిలభించు దాని మహిమంబు తొలిసనకాదులకుఁ జతుర్ముఖుండు వివరించెనిది సాధ్యామృత వైభవంబు భృగువంశజుండైయునసుచరితుండను మునిజాత్యంధుండు గావునఁ దీర్థయాత్ర సేయ నశక్తుండుగాక గంధమాదనంబున శంకరునుద్దేశించి తపంబుఁజేసెనంత నమ్మునికిఁ బ్రత్యక్షంబై శివుండువరంబు వేఁడు మనిన సర్వతీర్థస్నానంబు సేయువాంఛితంబని వి

స్నపించిన నట్లు శంకరుండు సర్వతీర్థంబుల నావాహనంబుఁ జేసి స్నానంబు సేయుమని యాజ్ఞాపించెనామునియు నట్లు కృతాభిషేకుండై మహాసుందరమూర్తియై తత్తీర్థంబుఁ గీర్తించె నందు స్నానమాత్రంబునం గైవల్యంబులభించు. శివుండు తన మానసంబుచేతం దీర్థంబుల నెల్ల నాకర్షించెఁ గావున మానసతీర్థాభిధానంబునుం గలిగె నిది మానసతీర్థమాహాత్మ్యం బింక ధనుష్కోటితీర్థవైభవంబు వివరించెదఁ దదీయస్మరణమాత్రంబున బ్రహ్మసాయుజ్యంబు గలుగునని యిట్లనియె. ౧౧౯॥

సీ. అంధతామిస్రమ-హారౌరవాదిదు,
ర్గమజాతయాతనా-ఖండనంబు।
మహితాశ్వమేధాది బహుధాధ్వరక్రియా,
తతపుణ్యవిభవసం-ధాయకంబు।
భువనాభిసురతునా-పురుషప్రభృతిమహా,
దానఫలోత్కర్ష-దాయకంబు।
బ్రహ్మహత్యాసురా-పానహేమస్తేయ,
గురుతల్పగమనాఘ-కోటిహరము।

గీ. బ్రహ్మచర్యోపవాసాది-పరమనిగమ।
గమ్యబహువిధపుణ్యలో-కప్రదంబు।
కామితార్థవితరణ-కల్పతరువు।
ధీరులారధనుష్కోటి-తీర్థవరము॥ ౧౨౦॥

ఉ. రావణునాజిఁ ద్రుంచి రఘు-రాముఁడు లంకకు నవ్విభీషణున్।
శ్రీవిలసిల్లఁగా నధిపుఁ-జేసి సురాసురసిద్ధసాధ్యసం।
ఘావృతుఁడై వెసన్ మరలి-యంచితభూతినిగంధమాదన।
గ్రామముఁ జేరె లోకములు-రంజిల సేతుమహాపదంబునన్॥ ౧౨౧॥

సీ. అంత రామునిఁ జూచి-ప్రాంజలియై సత్య.
భాషణుండైన వి-భీషణుండు।

పలికెనో దేవనీ-భక్తునివిన్నప,
మవధరింపుము వీరు-లైనయార్య!
మనుజేశులును సేతు-మార్గంబువలనలం,
కనువచ్చిపీడింపఁ-గలదు గానఁ!
జెలఁగిధనుష్కోటి-చేసెను ఛేదనం,
బాచరింపుముకరు-ణార్ద్రచిత్త॥

గీ. అనుచుఁ బ్రార్థింప గాకుత్స్థుఁ-డట్లచేసె।
నందువలనధనుష్కోటి-యయ్యెదాని।
దర్శనంబునజంతుసం-తతికిముక్తి।
గలుగునవగాహఫలమేమొ-తెలియరాదు॥ ౧౨౨॥

గీ. రామకరచాపకోటిని-దళితసేతు।
రేఖ కైలాసమునఁగువి రించిలోక।
మునకు వైకుంఠపట్టణం-బునకుస్వర్గ।
మునకుఁ దెలుపదితాపస-ముఖ్యులార॥ ౧౨౩॥

వ. మఱియు బ్రహ్మవిష్ణుమహేశ్వరులును, వాణీలక్ష్మీపార్వతులును, వసురుద్రాదిత్యవిశ్వమరుదశ్వి గంధర్వకిన్నరకింపురుషాదులును పితృదేవతలును, దశకోటి తీర్థగణంబులతోడ ధనుష్కోటి తీర్థంబునసన్నిహితులై వసింతురు, దేవమునిగంధర్వాదులందుఁ దపంబుఁ గావించి మహాసిద్ధిం జెందిరి. తజ్జలంబులం బితృదేవతాతర్పణంబు నేయువారు సర్వపాపముక్తులై సత్యలోకంబునం బూజ నొందుదురు. భక్తిపూర్వకంబుగా నచ్చోట నొక్క భోజనంబిడి నవారికి ననంతఫలంబు సంభవించు. రేవాతీరంబునం దపంబును, గంగాతటంబునమరణంబును, కురుక్షేత్రంబున దానంబును, మహాపాతకంబుల నశింపఁజేయు. ఏతత్త్రయంబును ధనుష్కోటియందుఁ బ్రాప్తంబయ్యెనేని ముక్తినొసంగు. సకలాభీష్టంబులు సిద్ధించు. ధనుష్కోటిస్నానంబేకవారంబైన నాచరించినవారికి సి

తాసితసరిత్తోయంబుల నేమిప్రయోజనంబు. ధనుష్కోటి దర్శించిన ధన్యులకుఁ గాయక్లేశకరంబులగు తపోయాగాధ్యయనతీర్థాటనంబుల నేమిలాభంబు. ధనుష్కోటితీర్థంబుతోడ సమానంబగు తీర్థంబు లోకత్రయంబునం గలుగదు. సత్యంబుచెప్పితి నిది ధనుష్కోటితీర్థవైభవం బీతెరంగున సేతుబంధ నిబంధనప్రకారంబును. చతుర్వింశతితీర్థవైభవంబును సంగ్రహప్రకారంబున మీకు వివరించితి. సవిస్తరంబుగా వచింప ననేకయుగంబులకైన శక్యంబుగాకయుండు. నీయుపాఖ్యానంబు సుచిత్తంబుగా విన్నవారికిఁ జతుర్విధ పురుషార్థంబులు సిద్ధించునని సూతుండు చెప్పిన శౌనకాదిమహామునులు శ్రీరామేశ్వరశివలింగవైభవంబు వచింపుమని ప్రార్థించిన.

మ. కనకక్ష్మాధరచాపపాపభయహృ-త్కల్యాణచారిత్రమి।
త్రనిశాధీశకృశానులోచనయుతం-తప్రస్ఫుటానందదం।
దనకుందేందుసితాంగమంగళకరో-దంచత్కృపాపాంగభృం।
గనవేందీవరనీలకంధరనిరా-ఘాటప్రభావోన్నతా॥ ౧౨౫॥

క. తరుణతరశశిరకరశే।
ఖరసరసిజభవశతార-కరముఖనిఖిలా।
మరమకుటఘటితమణిఘృణి।
పరిష్క్రియాచిరుచిర-చరణ-పంకజయుగళా॥ ౧౨౬॥

మాలిని. శ్రితకమలపతంగా-శ్రీశివాసంయుతాంగా।
ధృతతరుణకురంగా-దివ్యగోరాట్తురంగా।
రతిపతిమదభంగా-రాజభాస్వద్రథాంగా।
క్షితిరచితశతాంగా-చెన్నమల్లేశలింగా॥ ౧౨౭॥

గద్య:— ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షవీక్షాపాత్ర,
యేనుగ లచ్చయామాత్యపౌత్ర, తిమ్మనామాత్య పుత్త్రి,
వివిధ విద్వజ్జనవిధేయు, లక్ష్మణకవినామధేయప్రణీ
తంబయిన రామేశ్వరమాహాత్మ్యంబను
మహా ప్రబంధము నందుఁ
బ్రథమాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీరస్తు.

రామేశ్వరమాహాత్మ్యము.

ద్వితీయాశ్వాసము.

శ్రీ మత్సమస్తసుజన
ప్రేమాస్పదభద్రిరాజు-భీమయసుతమ
ల్లామాత్యనిత్యవైభవ
క్షేమప్రదపార్వతీశ-శ్రీమల్లేశా॥ ౧॥

వ. అవధరింపుము శౌనకాదిమహర్షులకు సూతుండిట్లు శ్రీరామేశ్వర
లింగవైభవంబు వచింపందొడంగె. ౨॥

క. రామస్థాపితలింగం।
బ్భీమానవ్యుఁడేకవార-మీక్షించుచునతం।
డోమునులార శశాంకశి।
ఖామణిసాయుజ్యమొందు-గతకల్మషుఁడై॥ ౩॥

సీ. మునులారకృతయుగం-బునదశవత్సరం,
బులచేతనగునట్టి-పుణ్యఫలము।
సాధించఁబడుమహా-జనులచేనొకవత్స,
రంబునఁద్రేతాయు-గంబునందు।
మాసంబుచేతన_మ్మహితపుణ్యముసంభ,
వించుద్వాపరయుగ-వేళయందు।
నొకవాసరముననఁ-యున్నతసుకృతంబు,
కలికాలమునశీఘ్ర-గతిలభించు।
గీ. ప్రతినిమేషంబుఁదత్పుణ్య-ఫలముకోటి।
గుణితమగుచునిరూఢిచె-కురును రామ।
నాథశివలింగసందర్శ-నంబు సేయు।
వారలకుసంశయము సేయ-వలదువలదు॥ ౪॥

క. రామేశ్వరలింగంబున।
ధీమన్నుతసకలపుణ్య-తీర్థములుసమ।
స్తామరపితృదేవముని।
స్తోమములువసించు నెప్పుడు-సువ్రతులారా॥ ౫॥

గీ. అరితోమూఁడువేళల-నైనరెండు।
వేళలందైనమతియొక-వేళనైన।
రామలింగంబుఁదలఁచువా-రలకుఘోర।
పాపమునశించునిర్వాణ-పదముగలుగు॥ ౬॥

గీ. రామచంద్రసమర్చిత-రామలింగ।
నామసంస్మరణంబున-నరులకెల్లఁ।

ప్రబలమైనట్టియమదూత-భయముదొలఁగు।
నఖిలతీర్థాభిషేకపు-ణ్యములభించు॥ ౭।

క. శ్రీరామేశ్వరలింగస।
మారాధనమాచరించు-మనుజులుమనుజుల్।
గారుమహేశ్వరమూర్తులు।
వారకమదిసంశయంబు-వలదియ్యెడలన్॥ ౮॥

గీ. హాళితోఁదానురామలిం-గార్చనంబు।
సేయఁడెవ్వాఁడుదుర్మార్గ-శీలుఁడగుచు।
వాఁడుపెక్కండ్లుదరిలేని-వనటఁజెందు।
ఘోరగంభీరసంసార-కూపమునను। ౯॥

ఉ. పూనికరామచంద్రపరి-పూజితునవ్యయురామనాథునీ।
శానునిఁజూచునెవ్వఁడొక-సారెతపోనిధులారవానికిన్।
దానతపోధ్వరవ్రతవి-ధానములేటికివన్యదేవతా।
ధ్యానములేటికిన్వివిధ-ధర్మములేటికికర్మమేటికిన్॥ ౧౦॥

చ. శ్రుతిమయురామనాథుఁదన-చూడ్కులకింపుగఁజూడఁడేనరుం।
డతఁడుజడుండుమూఢుఁడత-డంధుఁడతండుకరాంఘ్రివర్జితుం।
డతఁడుదరిద్రుఁడాతఁడురు-జార్తుఁడతండుఖలుండతండుత।
త్సుతధనధాన్యమందిరప-శుప్రకరంబునశించునెంతయున్॥ ౧౧॥

ఉ. మానుగదుర్లభంబయిన-మానుషజన్మముఁబూనిభూమిలో।
మానవులెవ్వరేనిఫణి-మండనమండితురామనాథుఁబం।
చాననుగాంచిమ్రొక్కివిన-యంబునఁబూజలొనర్తురాజనుల్।
మానివరేణ్యులారమతి-మత్ప్రవరుల్కృతకృత్యులిద్ధరన్॥ ౧౨॥

గీ. రామనాథునిఁద్రిభువన-స్వామిఁదలఁచు।
వారలకుఁబూజనముసేయు-వారలకును।
బద్మలోచనపద్మసం-భవపురంద।
రాదిసురపూజనంబుని-రర్థకంబు॥ ౧౩॥

గీ. ఆవని రామేశశివభక్తు-లైననరుల।
యందునెవ్వారలకుభక్తి-యమరియుండు।
వారుచూడరుభేదమే-వంకనైనఁ।
జనరుదారుణసమవర్తి-సదనమునకు॥ ౧౪॥

గీ. విప్రహత్యాసహస్రంబు-విలయమొందు।
మద్యపానాయుతంబులు-మడసిపోవుఁ।
గాంచనస్తేయగురుతల్ప-గమనదోష।
లక్షలునశించురామేశు-వీక్షణమున॥ ౧౫॥

మత్తకోకిల.

భూరిసంతతభోగలాభముఁ-బూజ్యనిర్జరరాజ్యముం।
గోరుధీరులుచంద్రశేఖరు-గూఢపాద్గుణకార్ముకుం।
హీరవర్ణునిరామనాథమ-హేశ్వరుంజగదీశునోం।
కారమూర్తినమస్కరింతురు-గాఢనిశ్చలచిత్తులై॥ ౧౬॥

సీ. ఉభయలోకములన-తూర్జితానందంబు,
సతతరామేశ్వర-స్మృతినిఁగల్గు।
గోటిజన్మార్జిత-ఘోరపాతకనివ,
ర్తనమగురామేశు-దర్శనమున।
నఖిలమానవవాంఛి-తార్థసంసిద్ధులు,
గృపసేయురామేశ-కీర్తనంబు।
శాశ్వతంబగురుద్ర-సాయుజ్యవిభవంబుఁ,
బొందించురామేశు-పూజనంబు।

గీ. దావవహ్నివిజృంభించి-దారుతతులఁ।
గాల్చిపొడిసేయుకైవడి-ఘనతరోగ్ర।
కలుషవిసరమశేషంబుఁ-గడఁగి(ద్రుం)చు।
సిద్ధరామేశశివలింగ-సేవనంబు॥ ౧౭॥

సీ. మునులార వివరింతు-వినుఁడష్టవిధములఁ,
జెన్నొందు రామేశ-శివునిభక్తి।
తద్భక్తులందు వా-త్సల్యంబుగలుగుట,
పూజావిధానము-ప్రాంగికనుట।
తాఁబూజ సేయుట-తత్పూజనారంబు,
దేహమెచ్చుట నైనఁ-ద్రిప్పికొనుట।
కరమరిఁదత్పుణ్య-కథలాలకించుట,
స్వరదృగంగ వికార-శాలియగుట।
గీ. యెలమి నెప్పుడు రామేశుఁ-గొలిచి మనుట।
విత్తము తదర్పితంబుగా-వించిమనుట।
యుట్టిశివభక్తిగలుగు వాఁ-డెవ్వఁడైన।
బ్రహ్మసాయుజ్యపదవికిఁ-బాత్రమఁతఁడు॥ ౧౮॥

శా. వేదాంతశ్రవణైకసంభవమహా-విజ్ఞానలక్ష్మీయుతుల్।
ఖేదామోదవివర్జితుల్ యతులును-క్తింబొందుచందంబునన్।
వేదాత్ముండు రామనాథునభవు-న్వీక్షించు ధన్యుల్ జనుల్।
ఖేదాపాయక రాపవర్గముభ-క్తింగాంతురెప్పట్టునన్॥ ౧౯.

శా. వైరాగ్యంబుయతిత్వముం శ్రుతిశిరో-వాక్యార్థవిజ్ఞానముం।
గోరంగాఁబనిలేదు మానవులకు-క్షోభంబుగా నేరికిన్।
శ్రీరామేశ్వరలింగదర్శనమునన్-సిద్ధించు మోక్షంబు ద।
త్కారుణ్యాతిశయంబ సాధనమగుం-గైవల్యసంప్రాప్తికిన్॥ ౨౦.

గీ. క్రిమికులంబుశకుంతముల్-కీటములును।
జనులుబృందారకులుతపో-ధనులుమునులు।
పుణ్యరామేశ్వరక్షేత్ర-భూమియందు।
సములురామేశ్వరుని సుప్ర-సాదకలన॥ ౨౧.

గీ. పుణ్యుఁడనటంచుగర్వంబు-బూనవలదు।
పాతకినటంచు మనమున-భయము వలదు।

సాంపుదీపింపరామేశుఁ-జూచిరేని।
యెల్లజనములునుసములని-యెఱిఁగికొనుఁడు॥ ౨౨

గీ. కన్నులారంగరామేశు-గరళకంఠుఁ।
గాంచమనెవ్వాఁడుసద్భక్తి-కలితుఁడగుచుఁ।
జర్చచేసిననతనికి-సాటిగాడు।
విప్రకులవర్యుఁడగుచతు-ర్వేదిగైన॥ ౨౩.

ఉత్సాహము. హాళిమెరయరామనాథు-నందుభక్తిగలుగుచుం।
డాలునకునుదానమొంగ-డంకతోడసీదగున్।
మేలుగాదుభక్తిలేని-నిఖిలవేదశాస్త్రివి।
స్మాళికిడినఫలములేశ-మాత్రమైనఁగల్గునే॥ ౨౪.

గీ. నెమ్మిరామేశ్వరక్షేత్ర-నిలయులైన।
వారుశశిశేఖరులుపంచ-వదనులురగ।
భూషణులుపాలనేత్రులు-భూతికలిత।
దేహులుమహేశులగుదురు-ధీరులార॥ ౨౫॥

క. కదువేడ్కఁగొండములసం।
దడిగొనశ్రీమంతురామ-నా జూడన్।
బడిబడినేగడుసుజనుల।
కడుగడుగునకశ్వమేధ-యాగఫలమగున్॥ ౨౬॥

గీ. రామసేతువునకుఁజని-రామనాథ।
శంకరునకుఁబ్రియంబుగ-సద్ద్విజునకు।
గ్రామమొకటినొసఁగిన-భూమిపతికి।
నఖిలభూచక్రదానపు-ణ్యములభించు॥ ౨౭॥

క. దళమునుకుసుమముఫలమును।
జలమునుశ్రీరామనాథ-శంకరునకుని।
శ్చలభక్తినొసఁగుజనముల।
నలరామేశ్వరుఁడుబ్రోచు-ననవరతంబున్॥ ౨౮॥

క. కరుణానిధియగురామే।
శ్వరభజనముపూజనంబు-స్తవమునునామ।
స్మరణమునుమానవులకుఁ।
దరణింగడుదుర్లభములు-తాపసులారా॥ ౨౯॥

గీ. భక్తితోడమహాదేవు-భవునిరామ।
నాధుశరణంబువేడిన-నరులకెల్ల।
శాంతమతులారలాభంబు-జయముగల్గు।
నరయనిహపరలోకద్వ-యంబునందు॥ ౩౦॥

గీ. పరమకారుణ్యరసపూర-భరితహృదయుఁ।
డైనరామేశునందునె-వ్వానిబుద్ధి।
పగలురేయునుగదలక-దగిలినిలుచు।
ధాత్రిలోపలనాతండు-ధన్యతరుఁడు॥ ౩౧॥

క. శ్రీవిశ్రుతరామేశ్వర।
సేవావైభవమువలన-సిద్ధించనిచే।
తోవాంఛితశుభఫలములు।
వావిరిబ్రాపించుమసితర-వరధర్మములన్॥ ౩౨॥

ఉ. పంకజగర్భవంద్యపద-పంకజునాగమవేద్యగూఢపా।
త్కాంకణురామనాధుశితి-కంధరునంధకవైరినిందురే।
ఖాంకురమౌళినీశ్వరునొ-కప్పుడుఁజూడనిదుర్జనుండిలన్।
సంకరజాతిగాకపిత్రు-సంభవుఁడేమదిసెంచిచూచినన్॥ ౩౩॥

క. రామేశ్వరరామేశ్వ।
రామేశ్వరయనుచుజనులు-ప్రత్యూషమునన్।
నేమంబుతోఁబఠించిన।
నామేటికిఁబూర్వదినకృ-తాఘమువాయున్॥ ౩౪॥

క. నరులారముజ్జగములకు।
దొరభక్తత్రాణదీక్షి-తుఁడుశ్రీరామే।

శ్వరుఁడుండఁ జెంద నేటికి।
నరకాలయఘోరయాత-నాసంప్రాప్తుల్॥ ౩౫॥

గీ. విశ్వలోకకుటుంబిరా-మేశ్వరుండు।
సాంద్రకరుణాపయోధి ప్ర-సన్నుఁడైన।
వివిధదుర్వారయాతనల్-విలయమొందు।
మంచుతపనోదయమునన-శించుకరణి॥ ౩౬॥

గీ. అవని నెవ్వాఁడు ప్రాణని-ర్యాణవేళ।
రామనాథుని గిరిసుతా-రమణుఁదలఁచు।
నతఁడు గ్రమ్మరమాతృగ-ర్భాంతరమున।
నధివసింపకశంకరుఁ-డై వెలుంగు॥ ౩౭॥

గీ. రామనాథమహాదేవ-రాజమకుట।
భర్గరక్షించునన్ను గృ-పానిధాన।
యనుచు నెవ్వాఁడు బలుకున-హర్నిశంబుఁ।
గలుగదతనికి నేమియుఁ-గలిభయంబు॥ ౩౮॥

సీ. నందివాహన రామ-నాథ జగన్నాథ,
నీలలోహితరుద్ర-నిర్మలాంగ।
శితికంఠహరసదా-శివమహాదేవరా,
మేశశంకరవ్యోమ-కేశయభవ।
అంతకాంతకత్రిపు-రాంతకరామేశ,
శర్వమహేశప-శ్యల్లలాట।
కాలకూటాశన-గౌరీమనోహర,
భర్గరామేశ్వర-భవగిరీశ।

గీ. యనుచు సంతతమనురాగ-మునవచించు।
నరుఁడు మాయకుఁజిక్కక-దురితములకు।
బట్టుపడఁబోక కాముని-బారిఁబడక।
క్రోధహీనుఁడునుగాక చే-కొను సుఖంబు॥ ౩౯॥

సీ. రామనాథునిమందిర-ముదారువులఁ జేయు,
మనుజుండుసురలోక-మునఁ ద్రికోటి।
కులయుతుఁడైనిల్చు-కుదురుగానిటుకఁగ,
ట్టినవాఁడువైకుంఠ-మునవసించు।
శిలలచేఁగట్టించు-నలఘుపుణ్యుఁడుబ్రహ్మ,
పట్టణంబుననెప్డు-బాయకుండు।
స్ఫటికాదిబహువిధో-పలములరామేశు,
భవనంబునిర్మించు-పావనుండు।

గీ. భానుమండలతులితవి-మానమెక్కి।
సురవధూకరచారుచా-మరమనోజ్ఞ।
మారుతాంకూరసంవీజ్య-మానుఁడగుచు।
హరునిలోకంబునకుఁజను-సురలుపొగడ॥ ౮౦॥

గీ. ధీరుఁడెవ్వాఁడురామేశు-దేవళంబు।
వెండిపలకలరచియించు-వేడ్కమీఱ।
భవ్యశంకరసారూప్య-పదవిఁగాంచు।
నతఁడుశివుమాడ్కి-నానంద-మనుభవించు॥ ౮౧॥

గీ. మట్టుమీఱంగరామేశు-మందిరంబుఁ।
గలిమిగలవాఁడుగట్టించుఁ-గాంచనమున।
పూనిమట్టినిఁగట్టించు-లేనివాడు।
తెలియనిరువాగునకుఁబుణ్య-ఫలముసమము॥ ౮౨॥

గీ. శక్తికొలఁదినివివిధోప-చారములను।
పూనిరామేశ్వరునిఁగొల్వఁ-డేనరుండు।
భుక్తికినిముక్తికినిరాజ్య-మునకునతఁడు।
భాజనముగాఁడుపరమని-ర్భాగ్యుఁడతఁడు॥ ౮3॥

వ. మఱియుభక్తితాత్పర్యంబుల రామనాథేశ్వరుంబూజించువాఁడు భుక్తిముక్తిరాజ్యభాజనంబగు రామనాథార్చనసమంబునుం, దదధికంబునునగుపుణ్యంబులేదు. రామనాథేశ్వర లింగద్వేషియగు

మూఢుండు బ్రహ్మహత్యాయుతంబు గాంచిన పాతకంబుఁ జెందు. తత్సంభాషణమాత్రంబున నరుండు నరకంబునం బడు. వేదంబులు యజ్ఞంబులు, ధర్మంబులు, రామనాథపరంబులై వర్తించు. తదన్యంబగు పదార్థం బెద్దియుం గలుగనేరదు కావున సర్వంబు విడనాడి రామనాథేశ్వరునీశ్వరు నాశ్రయించునది. ఆమ్మహాదేవు శరణుఁ జెందిన జనుండు నరకంబుఁ గనుంగొనక శివలోకంబునకుం జను. సకల యజ్ఞతపోదానతీర్థస్నానంబుల వలనం గలుగు ఫలంబు కోటిగుణితంబై రామేశ్వరు సేవా వైభవంబునం గలుగు॥ ౪౪॥

సీ. నాగభూషణు రామ-నాథేశ్వరుని రెండు,
గడియలు చింతించు-ఘనుఁడు వేద్క-।
నేకవింశతికులో-పేతుఁడై శివలోక,
మునకేగి సంతోష-మున వసించు।
బత్తిమీఱఁగ నొక్క-పగలు పూజించువాఁడు,
పాపవిముక్తుఁడై-ఫలము నొందు।
కడఁక వేకువ లేచి-గౌరీశు రామేశుఁ,
దలఁచువరుండు ప్ర-త్యక్షశివుఁడు।
గీ. రామనాథునిఁ బొడగాంచు-నేమహాత్ముఁ।
డతనిఁ జూచినయంతన-యఖిలజంతు।
సంతతికి కోటివాదిదు-రంతనరక।
యాతనాహితదురితసం-ఘాతమడఁగు॥ ౪౫॥

క. మధ్యాహ్న వేళ మునిహృద।
యధ్యేయుని రామనాథు-నభవుని జగదా।
రాధ్యునిఁ గనుఁగొను జనులకు।
సాధ్యసురాపానదోష-శయ నాశము గుణ్॥ ౪౬॥

మాలిని నతజనహితు గౌరీ-నాథు శ్రీరామనాథున్।
జితమదను గృపారా-శిం బ్రదోషంబునం దున్।

శ్రుతివినుతచరిత్రుం-జూచుసద్భక్తినెవ్వం।
డతనికిగురుతల్ప-వాప్తిదోషంబడంగున్॥ ౪౭॥

క. సాయంకాలంబునశుభ।
దాయకురామేశుబహువి-ధంబులస్తవముల్।
సేయునరుండుసువర్ణ।
స్తేయసహస్రంబునడఁగు-దేవునికరుణన్॥ ౪౮॥

గీ. మానులారధనుష్కోటి-మజ్జనమునఁ।
దారకంబగురామేశు-దర్శనమున।
శివునియర్చనమునన-శించునరుఁడు।
ముదితుఁడైశివసాయుజ్య-పదముగాంచు॥ ౪౯॥

వ. రామేశ్వమహాదేవుని మజ్జనశాలాంగణంబునఁ ద్రిసంధ్యంబును నృత్యగీతఘంటాకాహళ భేరీమృదంగశంఖవేణువీణాపటహపణవగోముఖమడ్డుడిండిమఝర్ఝరాదిమహావాద్యఘోషంబుల మహోత్సవంబుగావించువాఁడు మహాపాతకవిముక్తుండై రుద్రలోకంబునసుఖంబుండు. రామేశ్వరునభిషేక సమయంబున రుద్రాధ్యాయంబును, చమకంబును, బురుషసూక్తంబును, త్రిసుపర్ణంబును, బంచశాంతులుమం, బావమానసూక్తంబులును, జపించువారును, పంచగవ్యంబుల నభిషేకంబుసేయువారును నరకంబుఁజూడరిది సత్యంబు॥ ౫౦॥

చ. కృపగలరామనాథునకుఁ-గేవలభక్తిదలిర్పగోఘృత।
స్నపనముసేయువాఁడుబహు-జన్మశతార్జితపాపముక్తుఁడై।
విపులసుఖంబుఁజెందుఁగడు-వేడుకఁబాలనొనర్చువాఁడుశీ।
లపరతనేకవింశతికు-లంబులతోహరుఁజేరునొప్పగన్॥ ౫౧॥

సీ. దధినిరామేశ్వరుఁ-దడుపుమానవునకుఁ,
గమనీయవిష్ణులో-కంబుగలుగు।
మధువునభిషేక-విధియొనర్చినవాఁడు,
నలినగర్భునిపట్ట-ణముననిలుచు।

మొనసి తైలాభ్యంగ-మొనరించుఘనునకు,
షణ్ముఖలోకవా-సంబుదొరకు।
రామేశ్వరునినిక్షు-రసపూరమునముంచు,
నతఁడుచందురునింట-నమరిమెలఁగు।
గీ. రామనాథునిఁద్రిభువన-స్వామినభవుఁ।
శాకవిదళితపరిమళ-భరితచూత।
ఫలరసాసాలకలనఁజొ-బ్బిలఁగఁజేయు।
పుణ్యశీలుండుపితృలోక-మునవసించు॥ ౫౨॥

శా. సంతోషంబుననారికేళసలిల-స్నానోపచారంబుమా।
కాంతాభర్తకురామనాథునకుఁజ-క్కంజేయుమర్త్యుండుదు।
ర్దాంతబ్రహ్మవధాదిభూరికలుష-వ్రాతంబులన్నిర్మల।
స్వాంతుండైపరిమార్చిభోగపరుఁడై-వర్తించునెప్పట్టునన్॥ ౫౩॥
క. లలితపచేళిమరంభా।
ఫలరసములరామనాథ-భవలింగముజొ।
బ్బిలఁజేయుభాగ్యవంతుఁడు।
పొలుపుగసామీకలోక-మునవసియించున్॥ ౫౪॥

ఆ. వస్త్రపూతవిమల-వారినిరామనా।
థాభిషేకకృత్య-మాచరించి।
నరుఁడువరుణలోక-పరమసౌఖ్యమునొందు।
వానివంటివాఁడు-వసుధఁగలఁడె॥ ౫౫॥
గీ. ఎలమినెవ్వాఁడురామనా-థేశ్వరునకుఁ।
జందనోదకధారల-జలకమార్చు।
నతఁడుగాంధర్వలోకవి-ఖ్యాతమత్త।
కాశినీదివ్యసంభోగ-కలనఁగాంచు॥ ౫౬॥
సీ. పుష్పవాసితతోయ-ములరామనాథున,
కభిషేకమొనరించి-యమరసాధు।

నరాసనం బెక్కి-యతి సౌఖ్యమునను౦డు,
పాటలపున్నాగ-పంకజాత।
కువలయకహ్లార-కుసుమవాసితవారి,
ధారావగాహనో-త్సవముఁ జేసి।
కలుషవిముక్తుఁడై-కనుపట్టుమానవుం,
డితరవిచిత్రవి-శ్రుతసుగంధి।

గీ. సుమచయామోదసమ్మిళి-త్సురభిసలిల।
పూరమున రామనాథు నా-ప్లుతునిఁ జేసి।
సకలభువనమహోన్నత-శంభులోక।
శాశ్వతసుఖాంబునిధి గేళి-సలుపుచుండు॥ ౫౭॥

క. ఏలాలామజ్జకహిమ।
వాలుకలంబరిమళిం ము-హారిరిస్నానం।
బోలిన్ రామేశ్వరునకు।
లోఁతెఁగావించవహ్ని-లోకముగలుగున్॥ ౫౮॥

చ. చెలువగు రామనాథునభి-షేకమొనర్చుటకై మనోజ్ఞమౌ।
తళ్కులశేముల్ మెచ్చినట్టిశుభ-కర్ముడుఁ గాంచుఁజిరాయురున్నతుల్।
విలసితతామ్రకుంభములు-వేడ్కనొసంగినవాఁడునిర్జరాం।
జలిపుటలాలితోన్నతవి-శాలపదంబుననుండునెప్పుడున్॥ ౫౯॥

గీ. చేరిరామేశ్వరునియభి-షేకవిధికి।
దివ్యతీర్థజలంబులు-దెచ్చికొఱకు।
వెండికుండలు నెమ్మది-నిండువేడ్క।
నిడెడువాఁడువసించువా-ణీశుపురిని॥ ౬౦॥

క, బంగారుబిందెలిడియు।
పొంగుమ్ముక్కంటిపీటఁ-బోలుచునురతనం।
పుంగడవలుగడు వేడ్కనొ।
సంగినవెలదారిచెంతఁ-జక్కఁగనిలుమున్॥ ౬౧॥

గీ. పావనగ రామేశునభిషేక-మునకుభక్తి
బొదలఁబాలిచ్చెపెనుసాధు-మొదవునిడిన
భాగ్యశాలికిహయమేధ-ఫలముదొరకు
నభవుసారూప్యమమర దే హాత్యయమున॥ ౬౨॥

క. సేతువునధనుష్కోటి
బ్రీతినిరామేశునీశుఁ-బేర్కొనిపురుషుం
డేతోయమునమునింగిన
సేతునిమజ్జనఫలంబు-శివకృపఁగలుఁగున్॥ ౬౩॥

వ. మఱియు రామనాథలింగంబు సుధాలిప్తంబుగావించినవాని పుణ్యఫలంబు వక్కాణింప శతసంవత్సరంబులకైన సమర్థుఁడఁగాను. రామేశుమందిరంబు శిథిలంబగునేని వెండియునూతనంబుగానమర్చిన పురుషునకుఁ బూర్వోక్తకన్న శతగుణంబగు మహాపుణ్యంబుఁ జెందు. పదివేలబ్రహ్మహత్యలు నశించునాస్వామి యగ్రభాగంబున, దీపంబులిడిన జనులవిద్యాపటలంబు భేదించి పరబ్రహ్మ సాయుజ్యంబుఁ జెందుదురు. ఘృతతైలముద్గతండులగుడశర్కరాదిపదార్థంబులు సమర్పించువారు దేవేంద్రస్థానంబున వసింతురు. రామేశ్వరమహాదేవలింగంబు దర్శించినఁ బూజించిన స్మరించిన స్పృశించిన నెల్లవారికి సకలపాపంబులును దొలంగు.

గీ. కంచుగంటయునద్దంబు-కాన్కగాఁగ
నెలమితో రామనాథున-కిడినప్రోడ
భాసురవిమానశతభోగ-పరతనొంది
శ్రీమహాదేవపురినివ-సించుఁదడవు॥ ౬౪॥

సీ. డమరుకడిండిమ-ఢక్కాదుందుభి,
పణవగోముఖశంక-పటహాలటహ
వంశకాంస్యాదిక-వాదిత్రములునవ్య,
వాద్యవిశేషము-ల్వలనుమీఱ

సమకూర్చి రామేశ-శంకరు సేవించు,
ఘనులు మహాభోగ-కలితులగుచు।
వాద్యఘోషాన్విత-వరవిమానము లెక్కి,
శివునిలోకమునకుఁ-జేరితడవు।
గీ, నిలుతు రెవ్వాఁడు ప్రేమచే-నిఖిలభర్త।
రామనాథేశు నద్రిజా-రమణు గురిచి।
కాంచె మే నియొసంగు నా-గుణపయోధి।
కమితఫలమగునది సంశ-యంబువలదు॥ ౬౬॥

క. రామేశక్షేత్రంబున।
రామేశుని చెంగటన్ని-రంతరము మహా।
ప్రేమమున నుండు జనునిక।
నామయమోక్షంబు కరత-లామలకమగున్॥ ౬౭।

చ. సిరులును జవ్వనంబు మఱి-జీవనముల్ సుతదారవర్గముల్।
వెరవరియేగు క్షేత్రపశు-విత్తగృహాదులు రాజతస్కరా।
ద్యురుతర బాధచేనణఁగు-నూర్జితమెద్దియుఁగాదు గానఁద।
త్పరిచితమానిమానవుఁడు-భవ్యవిరాగముఁబూనిధీరుఁడై॥ ౬౮॥

క. కరుణానిధియగు రామే।
శ్వరు బిరబిర నేగి కాంచి-శరణొందవలెన్।
వరదుండగు నద్దేవుని।
స్మరణంబును గీర్తనంబు-సలుపఁగవలయున్॥ ౬౯॥
క. అపన్నార్తినివృత్తి।
వ్యాపారధురీణు దీన-వత్సలు నగరా।
ట్చాపుని రామేశ్వరుఁగరు।
ణాపరుఁగొల్చినను గర్భ-నరకముదప్పున్॥ ౭౦॥
క. రామేశ్వరదేవునకున్।
గ్రామములిడు వాఁడు పుణ్య-గౌరవకలితుం।

డై మేలుఁ జెందితుదిహిమ।
ధామకళాధారియైము-దంబున నుండుఁ॥ ౨౧॥

క. పాత్రములలోన నుత్తమ।
పాత్రము రామేశ్వరుండు-పరమార్థముత।
తత్పాత్రసమర్పితము గనను।
మాత్రమును విశేషఫలస-మగ్రతఁ జేయుఁ॥ ౨౨॥

గీ. నందివాహను గౌరీస-సాధు రాము।
సాధుఁ బొడఁగనునంతకు-నరుని వెంట।
నంటి తిరుగును విప్రహ-త్యాదులయిన।
కలుష పుంజంబులంతట-విలయమొందు॥ ౨౩॥

చ. గొడుగులు తాళవృంతములు-కుంచియలుఁ సితచామరంబులుం।
బడగలు తామ్ర కాంస్యమయ-పాత్రచయంబును వెండిగిన్నెలుం।
గడు బెడగైన చిత్రమణి-కాంచనకుంభములున్ సభక్తిచే।
నిడియొడివాఁడఖండితమ-హీతల మేలు భవాంతరంబునన్॥ ౨౪॥

వ. మఱియు రామేశ్వరస్వామికి వివిధసురభికుసుమ మాలంబులు గల్పించిన పుణ్యహృదయులకు హయమేధయజ్ఞ ఫలంబు గలుగు చందనాగరు కుంకుమ కర్పూర కస్తూరి గుగ్గులు దేవదారు ద్రవ్యంబులును, పునుగు చాదు జవ్వాది పన్నీరు మొదలయిన సుగంధంబులును, నానావిచిత్ర దుకూల వస్త్రంబులును, కిరీటకుండల కేయూర హార కంకణాది మణి భూషణంబులును సమర్పించువారు ధన్యులును. వేదపారగులునై జన్మింతురమ్మహాదేవుని కణుమాత్రంబు నునిచ్చువాఁడును, చక్రవర్తియై పుట్టు నద్దేవుని పూజానమస్కార స్మరణశ్రవణదర్శనంబుల దుర్లభంబగునది యెద్దియుం గలుగదు. గంగాతోయంబులు దెచ్చి యభిషేకంబుఁ జేసిన భాగ్యవంతుఁడు సాంబశివుని చేతం బూజవడయు నమ్మహాలింగమూర్తిని సేవించం బోవువానిం గనుంగొని తత్పాపంబులన్నియు భయంబునం బరుగు

లిడుంగావున నింద్రియంబులు వికలంబులుగ్లానిముంద, ముదిమి రా నిముంద, మతిచలింపనిముంద, ముముక్షు లగువారు వందనార్చన ధ్యాన. స్మరణకీర్తనస్తుతి శ్రవణదర్శనంబు లాచరించి రామేశ్వరు నారాధింపవలయు తత్పూజాసమానం బయిన ధర్మంబు సకలపు రాణ ధర్మశాస్త్రంబులయందు లేదు. నిత్యంబును భక్తి తాత్పర్య విశ్వాసంబులనతని సేవించు పుణ్యశీలురు భూలోకంబునం బుత్త్రి దారధనధాన్యసంపన్నులై పెద్దకాలంబు సకలశుభంబు లనుభవిం చి శరీరాంతంబున శివసాయుజ్యముక్తిం బొందుదురిది రామేశ్వరు వైభవంబు దీనివినినంజదివిన నెల్లవారికి రామేశ్వర సేవాఫలంబు ను, ధనుష్కోటితీర్థస్నానపుణ్యంబును సిద్ధించుననని సూతుండుశౌ నకాది మహామునులకు వివరించిన నమ్మహానుభావులు శ్రీరామచం ద్రుం డెటువలె శివలింగప్రతిష్ఠంబు గావించెఁ దత్ప్రకారంబును, నమ్మహాలింగమూర్తి మహిమంబును సవిస్తరంబుగా నుపదేశించిమ మ్ముఁ గృతార్థులం గావింపుఁడని ప్రార్థించిననతండిట్లనియె. ౭౫॥

ఉ. రాముఁడులోకరక్షకుఁడు-రాక్షసమాయలఁజిక్కి-కానలో।
భూమితనూజఁబాసిరవి-పుత్త్రిఁగనుంగొని మైత్రిచేసి శా।
ఖామృగసేనఁగూర్చిదశ-కంఠజయార్థమునర్చెవిక్రమ।
శ్రీ మెరయన్ సముద్రమున-సేతువుమోక్షసుఖైకహేతువున్ ॥౭౬॥

గీ. ఇట్లగాధపయోధిపై-నెలమిగదుర।
సేతువుఘటించిరాముఁడా-సేతుసరణి।
పూర్ణిమాతిథిరావణు-పురికినేగి।
బహుళకపివీరపరివార-సహితుఁడగుచు॥ ౭౭॥

వ. ఇట్లు లంకకుజనిసువేలశైలంబెక్కి నిలిచెననంతరంబ. ౭౮॥

చ. కరుకుదనంబుమీఱఁగజ-గజ్జనయిత్రినిధాత్రిపుత్త్రికిం।
జెరగొనితెచ్చిపట్టణము-చెంతకురాముఁడువచ్చినప్పుడు।

స్వైరుపక సీతనీయకయ-నీతికిఁజొచ్చెదశాస్యుఁడంచునే।
ద్దైరరుషఁబూనెనోయనఁగఁ-దిగ్మకరుండువహించెరక్తిమన్ ॥౭౯॥

సీ. మహనీయత్రిభువన-మధ్యస్థశాఖితా,
పసమస్తకములకుఁ-బల్లజడలు।
తారకాపథభద్ర-దంతావళమునకు,
నవనవరక్తరాం-కవపటములు।
యాదోధిరాజవ-హా...రేఖకు,
...మానకోమల-కిసలయములు।
నిఖిలహరిత్పురం-ధ్రిలలాటములకు,
సింధూరధాతువి-శేషకంబు।

గీ. లగుచుఁగింశుకముకుళర-క్తాబ్జబంధు।
జీవకంకేళికుసుమరు-చిప్రబంధ।
బాంధవములైనవృద్ధప్ర-భాకరారు।
ణాతపములుదనర్చెన-య్యవసరమున॥ ౮౦॥

శా. ఘోరాపారగభీరమైనజలధిం-గోదండముక్తోజ్వల।
క్రూరాస్త్రంబులనింకఁజేసియిదెకా-కుత్స్థుండులంకేశనం।
హారేచ్ఛంజనుదెంచెమీకునిఁక నౌ-ఖ్యంబెం చులోకాళికిం।
పారంజెప్పఁగనేగెనాఁజనియెఁభా-యానాథుఁడస్తాద్రికిన్ ॥ ౮౧॥

గీ. జరఠదినకరపశ్చిమ-జలధిపతన।
సమయతద్దీప్తిహారక్షార-జలవినిర్గ।
తారదుర్వారకీలంబు-లనఁగనంబ।
రమునఁగనుపట్టెనవసాంధ్య-రాగరుచులు॥ ౮౨॥

చ. అగణితవీరవానరబ-లావృతుఁడైవిజిగీషరాముఁడో।
ప్పుగఁజనిలంకపైగవిసె-భూరిరణంబగుఁదోడుగావలెం।
దగినగతిందశాస్యనకుఁ-దారనియొల్లెడనున్నరక్క-సుల్।
బిగువుగఁగూడివచ్చెరన-భీషణభృత్తినిఁగ్రమ్మెఁజీఁకటుల్॥ ౮౩॥

సీ. అస్తోకశోకప్రి-యావియోగాగ్నిసం,
భూతోగ్రఘూమసం-ఘాతమనఁగ।
విరహిసంహరణత-త్పరపంచశరనవో,
త్పలశిలీముఖకాంతి-పటలియనఁగ।
రమణీయదశదిశా-రమణీమణీకుచో,
ద్దీపితమృగమదా-లేపమనఁగ।
గమనీయరోదసీ-కాసారశైవాల,
మంజులమంజరీ-పుంజమనఁగ।
గీ. బలిసమాగమకుతుకసం-భృతమనోజ్ఞ।
యామినీకామినీమధు-వాశ్మనిచయ।
ఖచితసముచితభూషణ-రుచిరరుచివి।
తానమనంధకారంబు-దనరెఁ దెసల॥ ౨౪॥
గీ. రాజురాకకుఁ గగనమా-ర్గమునమృగమ।
దమునఁ గలయంపివెట్టిది-గ్గమణులాణి।
ముత్తియఁపుముగ్గులిడిరన-మొనసితిమిర।
కలితఘనవీథినక్షత్ర-గణములమరె॥ ౨౫॥
చ. అనయముదూరదేశగతుఁ-డైననిజేశునిమేలురాకకై।
గొనకొనియిష్టదేవతలఁ-గొల్వఁగఁబూనిమిళన్మధువ్రతాం।
బుననిజదృగ్విమీలనము-సల్పికరంబునుధ్యాననిష్ఠఁగై।
కొనెనలినీకులంబనని-గూఢరుచిన్ముకుళించెనబ్జముల్॥ ౨౬॥
చ. అమరెడుసాంధ్యరాగకిస-లాంచితనిర్ఝరమార్గశాఖికిం।
దిమిరతతుల్పికంబులన-నిండినఖండితకాంతిదారకల్।
సుమములనంగ నెంతయును-శోభిలెఁబండినపండనంగను।
త్తమనవరాగసంపదసు-ధాకరబింబముదోఁచెనత్తరిన్॥ ౨౭॥
చ. మొనయుచునిండిపారెడుద-మోయమునవ్విదళించిదాటుచూ।
వినబలుఁడోయనంగశశి-పెంపెసఁగెన్ దివివానివల్వనాఁ।

దనరెమనోజ్ఞలాంఛనము-తత్తను కాంతులనందగన్నర ।
ద్ఘనఘనసారహారగుళి-కాదరసోదరసాంద్రచంద్రికల్ ॥ ౮౮॥

శా. కాసారంబులు పెల్లుగాఁ గురిసెనీ-హారాంశుపాషాణముల్ ।
కాసారంబులఁ గుందెఁ గోకవితతుల్-గన్నీరుమున్నీరుగా ।
కాసారంబులఁ బాంథబృందములసం-ఖ్యాతవ్యథం జెందెరా ।
కాసారంగధరప్రకాశములు వీ-కంబైపయింబర్వఁగాఁ ॥ ౮౯॥

కం. పారావారము గర్వము ।
పారముగా విరహితతికి-భారము గాఁగం ।
భోరుహములకు వికాసము ।
దూరముగా నలుముకొని వి-ధుప్రభలమరెన్ ॥ ౯౦॥

సీ. పసస్థాణుమతినైనఁ-బల్లవింపఁగఁ జేయఁ,
జాలుపుష్పాస్త్రియు-శంబవంగ ।
లోకంబులెటువంటి-శోకాంతునను వేడ్క,
వచ్చిత్రిమ్మరుదుగ-వారియునఁగ ।
వరచకోరులు పిండి-వంటకై యూరించు,
శాలితండులచూర్ణ-పాళియనఁగ ।
వైరియిట్లని క్రోధ-వహ్ని మారుఁడు గాంచఁ,
గరగినీరగు వెండి-గట్టనంగ ।

గీ. నిఖిలభువనాంతరస్థిత-నీలవస్తు ।
ధవళిమాపాదనప్రౌఢ-తరనిరూఢ ।
పాండురాఖండచంద్రికా-మండలంబు ।
పుండరీకభవాండంబు-నిండి మెరసె ॥ ౯౧॥

వ. అయ్యెడ. ౯౨॥

ఉ. పెన్నిధిసన్నిధిం గనిన-పేదలభంగిఁ జెలంగియాడుచుం ।
బున్నమవెన్నెలల్ చెలుల-పొత్తునఁ గుత్తుకబంటిఁ గ్రోలుచుం ।

క్రొన్నవిల్తుకేళి నెల-కొన్న సుఖాంబుధినోలలాడుచున్ ।
సన్నుతలీల వేడ్క-గొన-సాగఁజరించెఁ జకోరదంపతుల్ ॥ ౯౩ ॥

వ. ఇట్టిసాంద్రచంద్రికా వికాసనికామ భాసురనిశాసమయంబున.

ఉ. పంబిన వేడ్కతోడఁ గను-పట్టుహిరణ్మయశృంగతుంగసౌ।
ధంబుననున్న రావణునిఁ-దప్పకకన్గొని భానుసూనుఁడు।
ర్వ్వంబడఁద్రోచెఁద న్మణికి-రీటము వాఁడునుబన్న మందిరో।
షంబుననందునిల్వక వె-సంజనియొన్న దనంబులోనికిన్ ॥ ౯౪ ॥

గీ. అంతసుగ్రీవుతోఁగూర్మి-యనుజుతోడ।
సేనతోఁ గూడి రఘువంశ-శేఖరుండు।
కడఁగనగ్గిరిడిగ్గిలం-కాపురంబు।
చెంగటనానీకములవిడి-యుంగఁ జేసె॥ ౯౫ ॥

వ. అంతజతనంబుగ విడిసిన యవ్వానరవీరులంగవిసిన, ఆయుధపాణులును, మహాకాయులును, సైనికసమేతులునగు రావణానుచరులు పర్వణుండును, పూతమందును, జృంభుండును, ఖరుండును, క్రోధవశుండును, హరియును, ప్రరుజుండును, అరుజుండును, ప్రహస్తుండును మఱియుం బెక్కురక్కసు లుక్కుమీఱి యదృశ్యులయి పోరుచున్న విభీషణుం డంతర్ధానవధంబుఁ గావించె. బలవంతులగు హరియూథపులు దూరపాతులయి విజృంభించిన రాత్రించరులునిహతులయిపుడమింబడిరవ్వార్తవిని సహింపక రావణుండు.

క. కరమలిగిదనుజసేనా।
పరివృతుఁడైబయలువెడలి-పటుదోర్గర్వ।
స్ఫురణంబు మెరయనతిశిత।
శరములనొప్పించెప్పృథు-చరులంబెలుచన్ ॥ ౯౬ ॥

వ. అంత. ౯౭ ॥

చ. కలువలదాయముజ్జగము-కన్నువెలుంగులనిండుప్రోగుచు।
కఱ్ఱలదొరజోడుతమ్మిచెలి-కాఁడుకడానిపసిండిఛాయకు।

న్నెలవగువాఁడుజక్కవల-నెచ్చెలిపచ్చగుఱాలజోడుగా।
ములయొకిమీఁదుఁదోఁచెజగ-ముల్గడువేడుకఁజెందనత్తరిన్॥౧౦౦॥

గీ. వ్యూహరచనఘటించిర-ఘూద్వహుండు।
బలమునందందఁదగుభంగిఁ-బదిలపరచి।
కడఁకనిగుడంగరావణుఁ-గదిసిపోరెఁ।
గలహమపుడయ్యెనారెండు-బలములకును॥ ౧౦౧॥

గీ. మేఘనాదుండుపోరెసౌ-మిత్రితోడ।
రవిసుతుండువిరూపాక్షుఁ-గవిసితాఁకె।
నంగదునితోడఖర్వటుం-డనియొనర్చెఁ।
బౌంద్రకుఁడుసేసెనలునితో-భండనంబు॥ ౧౦౨॥

క. పుటశుఁడనుదనుజవీరుఁడు।
పటుశక్తిందురముఁజేసెఁ-బనసునితోన।
చ్చటదనుజభటులకును మ।
ర్కటులకునందఱకిద్వంద్వ-కలహంబయ్యెన్॥ ౧౦౩॥

వ. అయ్యిరుదెరంగులజోదులు మచ్చరంబునం గచ్చుకొని పెచ్చుపెరిగి విచ్చలవిడినిట్లు వ్రేట్లాడుచున్నం బోరు ఘోరం బయ్యె ననంతరంబ. ౧౦౪॥

క. ఘోరపరాక్రములగుహరి।
వీరశిఖామణులుబిట్టు-విదళించిననిం।
ద్రారాతిచమూనాథులు।
శూరతచెడితిరిగిలంకఁ-జొచ్చిరిభీతిన్॥ ౧౦౫॥

ఉ. ఈగతినాజిలోనబల-మెల్లవినాశముఁజెందనంతటన్।
వేగదశాననుండనుప-విక్రమధుర్యుఁడు మేఘనాదుఁడ।
భ్యాగతుఁడైవలీముఖుల-నందఱినొంచెమహావిషోజ్వల।
న్నాగశరంబువేసినర-నాథులబదులఁజేసెనీసునన్॥ ౧౦౬॥

క. చేసినయాపిమ్మటవిన।
తాసుతుఁడ-గ్చోటికలిమి-దంబఱరఁగ వేం।
చేసెనుపాశవిముక్తులఁ।
జేసెను రాసుతులఁగడువి-శేషప్రీతిన్॥ ౧౦౮॥

ఉ. అందువిభీషణుంగని ప్ర-హస్తుఁడుగొబ్బునడాసియార్చి వా।
సిందనరారుఘోరగద-చేఁ బ్రహరించినఁగంపమేమియుం।
జెందకనిల్చెనద్దనుజ-సింహముశీతనగంబుమాడ్కి నా।
చందముఁజూచి డెందముల-జానుగనచ్చెరువొందిరందఱున్॥

వ. అంత విభీషణుండు. ౧౦౯॥

గీ. అష్టఘంటమహాశక్తి-నడరిపూని।
యలప్రహస్తునిశిరముల-త్క్యషుగ నేసె।
వాఁడునుహృతోత్తమాంగుఁడై-వజ్రపాత।
భగ్నభూజమువలెఁజూడఁ-బడియెనపుడు॥ ౧౧౦॥

చ. అనిమొననట్లుగూలినప్ర-హస్తునిఁగన్గొనిధూమ్రలోచనుం।
డనుబలురక్కసుండతిర-యంబునఁగోతులఁబాఱఁద్రోలినం।
గినిసిమహీరుహంబునన్-గిన్హనుమంతుఁడువానిఁద్రుంచె నా।
జినిహతువానిఁజూచిహత-శేషులులంకకునేగిరత్తఱిన్॥ ౧౧౧॥

వ. చని వారు సమరవృత్తాంతంబంతయు రావణునితో విన్నవించిన.

మ. అసురాధీశుఁడుకుంభకర్ణునతిని-ద్రాసక్తుమేల్కొల్పి శ।
త్రుసమూహంబువధించఁబంచెనతఁడున్-దోర్గర్వమేపారయు।
దసముత్సాహముమీఱవచ్చికపులం-దాకెంగృతాంతాకృతిన్।
వెసబ్రహ్మాస్త్రమునన్సుమిత్రకొడుకు-ర్వింగూల్చెనద్దానవున్ ౧౧౩॥

గీ. దూషణునితమ్ములరిభయ-దూరమతులు।
వజ్రదేహప్రమాదుల-న్వారుగాడ్పు।
కొడుకుచేనీలుచేఁద్రుంచఁ-బడిరిపత్తి।
వనసుమదిలోనఁగలుగుదు-ర్మదముదొలఁగ॥ ౧౧౪॥

సీ. వజ్రదంష్ట్రుండను-వానిపీచమడంచెఁ,
బ్లవగోత్తముఁడుమహా-బలుఁడునలుఁడు।
బహువిధసమరలం-పటునకంపనుబట్టి-
కుముదుండురణభూమిఁ-గూల్చియార్చె।
నతికాయబలమదో-ద్ధతుఁడైనత్రిశిరుని,
సౌమిత్రిదురమున-సమయఁజేసె।
మునుపుగదేవాంత-కునిద్రుంచిపదపడి,
యినసుతుండునరాంత-కునివధించెఁ।

గీ. గుంభకర్ణాత్మజులగాడ్పు-కొడుకుదునిమె।
ఖరునికొమరునిమకరాక్షుఁ-గడఁగిపొడిచి।
పేరణంగించెగరళివి-భీషణుండు।
దురమునకునంతనింద్రజి-త్తుండువచ్చె॥ ౧౧౫॥

క. ఆయింద్రజిత్తుదారుణ।
సాయకములువరపిరామ-సౌమిత్రులస।
ద్ధేయచరిత్రులవీరులఁ।
బాయకమోహితులఁజేసి-భండనభూమిన్॥ ౧౧౬॥

ఆ. వాయుపుత్రునివాత-వాజియైయమ్మేటి।
నింగికెగసినిలిచి-నిశితకనక।
పుంఖమానమైన-భూరిశిలీముఖా।
సారములనుగపుల-బీరమడఁచె॥ ౧౧౭॥

క. ద్యోవీధినున్నయారణ।
కోవిదుశరవృష్టినిగిడెఁ-గుముదాంగదసు।
గ్రీవనలజాంబవంతుల।
తోవానరులెల్లఁడ్రెళ్ళి-దుర్దశనొందన్॥ ౧౧౮॥

వ. ఇత్తెరంగుననింద్రజిత్తుండు తత్తరంబునం గోతిమొనగాని మొత్తం
బులతోడ నయ్యుత్తమవీరుల నత్తరి విపత్తినొందించి వియత్తలంబు
ననంతర్హితుండయ్యె నంత. ౧౧౯॥

ఉ. ఎలమి విభీషణుండు మిధిలేశసుతాపతికిం బ్రణామముల్।
బలుమరు నాచరించి తగఁ బ్రాంజలియై పలికెన్ మహాత్మజ।
న్ముల యొకిమానిరూనతిని-గుహ్యకుఁడీతఁడు మంత్రపూతవా।
సలిలము నీదుపజ్జను వె-సంగొని వచ్చిన వాఁడు భూవరా॥ ౧౨౦॥

క. హితవృత్తి మెరయనంత।
ర్హితభూతవిలోకనార్ద-మిజ్జల మెసఁగెన్।
ధృతినీవుధ నేత్రంబుఁడా।
శ్రితరక్షక నేత్రశుద్ధి-సేయుము దీనన్ ౧౨౧॥

వ. ఇట్లు గావించినయనంతరక్షణంబున నంతర్హితంబులైన భూతంబులు నీ
దృష్టిగోచరంబులగు ఎవ్వారికివ్వారిం గృపసేయుదు నవ్వార
లును గగనంబున నంతర్హితంబులగు భూతంబులం జూతురని విభీ
షణుండు విన్నవించిన ౧౨౨॥

శా. ఆతోయంబుఁ బరిగ్రహించి రఘువం-శాధీశుఁడెంతేనియుం।
జేతఃప్రీతి నిన్నేత్రశుద్ధియొ-రిం-చె లక్ష్మణుండున్ సగో।
జాతాప్తప్రియపుత్రుఁడాదియగుకీశశ్రేష్ఠులున్ హాళిమై।
సీతావల్లభదత్తమంత్రజలసం-స్పృష్టాక్షులై రందఱున్॥ ౧౨౩॥

క. రవినందనహనుమజ్జాం।
బవదంగదనీలగంధ-మాదనమైంద।
ద్వివిదాదికపులు గాంచిరి।
దివినణఁగినయింద్రజిత్తు ధీరోదాత్తున్॥ ౧౨౪॥

గీ. అంతటనభోంతరంబున-నణఁగియున్న।
యింద్రజిత్తును బోడగాంచి-యదిరిపాటిపి।

కోపమే పారదుర్వార-ఘోరబహుళ
కాండములఁ జెండెఁ దొంటలక్ష్మ-ణుండు వాని॥ ౧౨౫

క. మును శక్రుకిఁ బ్రహ్లాదుఁ
కిని వోలె మహావిచిత్ర ఘోరరణంబో
ధనమయ్యె సుమిత్రిగిరం
దనుజకులమేఘనాదు-నకును బ్రోచిటన్॥ ౧౨౬

ఉ. అంతనిసర్గదుర్గమభు-జార్గళపక్షులు లక్ష్మణుండుక
ల్పాంతకృతాంతభీషణుడు-రంతమహోగ్రతఁ జేర్చి ఖేచరుల్
సంతసిలంగ ప్రీతియదిన-సంబున సంగరభూమిఁ గూల్చెదు
ర్దాంతపరాక్రమక్రమవి-ధానవినోదుని మేఘనాదునిన్॥ ౧౨౭

వ. అంత ఖరాంతకుండు మూలబలంబులం బొలియించె నిట్లు లక్ష్మణునిచేత నింద్రజిత్తు బొలియుట హతశేషదోషాచరులవలన విని రావణుండు కోపంబుతోడఁ బుడమికన్నియం ద్రుంచ నుద్యోగించి పెద్దలచే నివారించంబడి మగుడి నిబిడసమరసన్నాహసాహస సముత్సాహదోహలుండై వెండి మణిగణప్రముఖ వైజయంతికా విరాజమానంబును, తప్తచామీకర మాలికా జాలకావృతంబును, తరుణారుణప్రభాభారమణీయంబును, సకలశాస్త్రశోభితంబును, మహాజవ బహుతురంగసమేతంబును, రత్నకింకిణీనాదమేదురంబును, మహోదారసారథికంబును నగు నొక్క దివ్యరథం బెక్కి సముద్దండకాంచనకోదండధరుండై ప్రచండమండలాగ్ర ముసల ముద్గర పరశు పట్టిస పరిఘ గదాశూల భిండివాల ప్రాస శరశరాసన చక్రాది ప్రహరణప్రాణులును, శతాంగ మాతంగ తురంగ సింహ శార్దూల శరభ వరాహాది మృగవాహనారూఢులును, ప్రళయసమయ సమారంభ సంరంభ సముజ్జృంభణ శుంభ దంభోధర గంభీర నిర్ఘోష ప్రతిభటచటుల వికటాట్టహాస భాసుర కఠోర కంఠహుంకారులును నగు నసంఖ్యాతయాతు

ధానసైనికులు బలసి పరివేష్టించి కొలువ, హేషాగంధసింధుర బృంహిత దనుజ వీరభట సింహనాదంబులు భేరీమృదంగ శంఖ కాహళ ప్రణవ గోముఖాది మహావాద్య ధ్వానంబులతోడ నేకీభూతంబులై భూనభోంతరంబులు నిండింప నఖండిత త్వరాహంకారపరాభూతమాతరిశ్వ మహాశ్వ నికర ఖురపుట నిర్దళిత ధరాపరాగపటలంబు లంబుజాప్తబింబకబళనంబొనర్ప, సూతమాగధ వందిసందోహ సముచ్చార్యమాణ జయజయ శబ్దంబులు చెలంగ నభంగురసంగరోత్కంఠుండై దశకంఠుండు పురంబు నిర్గమించి నడచె నయ్యెడం గడు దుర్నిమిత్తంబులు వొడమె నవి సరకుగొనక కఱకుదనంబున నురువడించి చని రణవేదికా ప్రజ్వలన్మహాజ్వలనంబువోలె నున్న యన్నరేంద్రసార్వభౌమునిం జూచి కదియనడిచె నయ్యవసరంబున. ౧౨౮॥

చ. సురమునిసిద్ధసాధ్యబల-సూదనలోకనివాసమేదినీ।
శ్వరవృషభుల్ ప్రభాతరవి-సన్నిభ హేమవిమాన కాంతి వి।
స్ఫురణమునన్ దిశల్ వెలుఁగ-భోరన వచ్చి నభంబునందు ని।
ల్చిరి దశకంఠుతోడ వని-సేయన జేయుని రాముఁ జూడఁగన్ ౧౨౯॥

ఉ. ఆతరిమాతరిశ్వహ్రాద-యాతిగవేగహరిత్తురంగమో।
పేతము రాతిభీమముహి-మేతరభానువిభాప్రభావవి।
ఖ్యాతము నౌరథంబు కడ-కన్ బలశాసనుశాసనంబునన్।
మాతలి దెచ్చె మెచ్చుగ క్ష్మ-మాతలనాథకులేంద్రుచెంతకున్ ॥౧౩౦॥

ఉ. భూతలభర్త యెక్కె-పరి-భూతసమీరతరస్తురంగము।
ద్యోతరథాంగమున్ మణిశి-లోచ్చయభాసురశృంగతుంగమున్।
కేతుపటానిలోద్భవద-కించననాకధునీతరంగిమ।
జాతహితోపమానరుచి-సంగము నిర్జరరాట్ప్రతాంగమున్ ॥ ౧౩౧॥

వ. అట్లు పురందరస్యందనారూఢుండై దశరథనందనుండు దశముఖు నకభిముఖుండై నడచె నట్లెదురుకొని యద్దనుజేంద్ర మనుజేంద్రులి ద్దఱుం బరస్పరవిజయాభిలాషంబుల నశేషదివ్యాస్త్రశస్త్రంబుల నతివిచిత్రప్రకారంబునం బోరిరంత యుగాంత భీషణుండు యు గాంతకుపితకృతాంతభీషణుండును నిదాఘసమయ మధ్యాహ్న మార్తాండ దుర్నిరీక్ష్యుండును త్రిపురసంహరణ ప్రచండఖండ పరశుమహారౌద్రుండును నై రామభద్రుండు గిరిభేదనంబు సరి చ్ఛోషకంబు నరణ్యదాహకంబు నశనిజనకంబు గ్రహభుజనంబు జ్యోతిర్మయంబు, మహానిష్ఠురంబు నప్రతిహతంబు దూరపాతి యు, దుర్విభావ్యంబు, శత్రుసూదనంబు, బలకరంబు, జయదా యకంబు, సర్వాస్త్రరాజంబు, సత్యోత్తమసాధనంబు, సమంత్ర కంబునగు, బ్రహ్మాస్త్రసాయకంబు రావణవధార్థంబు చాపంబున సంధించిన.

మ. క్షితిగంపించె సముద్రముల్గలఁగెఁ గ్రమ్మొ-గ్గెన్ దిగ్గజశ్రేణిబ।
ర్వతసంఘంబు వడంకె మిన్నుమొరసెన్-రాలెన్ మహోల్కాతతుల్
గతిడప్పెన్ గ్రహపఙ్క్తికిం బడియెను-గ్రస్ఫీతనిర్ఘాతముల్।
దితిజవ్రాతము నేలఁగూలెఁ గవసెన్-దిగ్భ్రామముల్వెల్లుగన్॥ ౧౩౩

వ. ఇట్లు తిరౌద్రరసాదిర్భావ దుర్భరంబుగా బ్రహ్మాస్త్రంబు వింటస ధించి వారాశిబంధించి యాధనుర్ధరాగ్రేసరుండు రావణాసురు ని శిరంబవలీలఁ ద్రుంచి విజయలక్ష్మీసమేతుండై తేజరిల్లెనంత ది క్కులు వికాసంబునొందె సురభిశీతలమంద పవనంబులొలసెనా దిత్యాదిగ్రహంబులు ప్రకాశించె. లోకంబులు నిర్భీకంబులయ్యె. పురందరాది బృందారకులమందానందంబు డెందంబులం గ్రందుకొ న దేవదుందుభిధ్వానపూర్వకంబు గాఁ బుష్పవర్షంబు గురిసె గంధర్వ గానంబు చెలంగె రంభాదిసురాంగనాలాస్యప్రసంగంబు రాణించె సి ద్ధమునిచారణవిరచితాశీర్వాదనాదంబులు భోరుకలంగె. ఈప్రకారం

బున రావణసంహారంబు గావించి విభీషణునకు లంకారాజ్యపట్టాభిషే
కంబు సేయించి సురగరుడగంధర్వకిన్నరసిద్ధసాధ్య విద్యాధరత
పోధనసంస్తూయమానుండును సుగ్రీవాదివానరప్రముఖసైనిక పరివృతుండు
ను సీతాలక్ష్మణసహితుండునునై పుష్పకంబెక్కి యకౌసల్యాసూ
నుండు సకలజగన్నేయమాన పుణ్యశ్లోకధురంధరుండై గంధమాద
నపర్వతంబునకుం జనియెను। ౧౩౪॥

క. సురమునిసన్నిధి రాముఁడు।
తిరముగ శోధించెఁ బుడమి-త్రిజగన్నుతం।
గరుడోపేతంగోముల।
చరణసరోజాతనవ-జాతన్ సీతన్॥ ౧౩౫॥

వ. అంత॥ ౧౩౬॥

శా. సీతాలక్ష్మణసంయుతుఁ డవికల రా-జీవాక్షు భాస్వత్తనూ।
జాతాదభ్రవిగాహితు న్దివిజసం-సత్పూజితుం దాపసో।
పేతున్ రాముని రావణాంతకు గుణా-బ్ధిన్ దండకారణ్యవి।
ఖ్యాతావాసులు మౌనివచ్చిరి మునుల్-కౌతూహలంబొప్పఁగన్॥

గీ. వచ్చి మౌనులు జయజయ-ధ్వనులు చెలఁగ।
రాముని భిరాము జానకీరమణుఁ గాంచి।
యెదుట సంభ్రమంబునఁ గొని-హృదయవీధి।
నింపు లెసఁగ తత్నుతి జేసి రిట్టి నమున। ౧౩౭॥

గీ. జగదనుగ్రహకారికి శాశ్వతునకు।
జగము రావణుఁ డెదిరింప-జగతియందు।
నవతరించినవారికి-నారికి రామ-
చంద్రునకు మ్రొక్కెదము నీకు-జలజనాభ। ౧౩౮॥

గీ. తాటకాంతకునకు గాధితనయయాగ।
పాలునకు దుష్టమారీచ-భంజనునకు।

ఘోరబాహుసుబాహుసం-హారునకును।
బ్రణతులొనరించెదము నీకుఁ-బరమపురుష॥ ౧౪౦॥

క. గౌతమపాణిగ్రహీతీ।
పాతకమోచనవిధాన-పటుతరపదకం।
జాతస్వీకృతపరాగ।
వ్రాతుఁ గాద్యుత్సకు నీకు-వందనమభవా॥ ౧౪౧॥

గీ. ఖండపరశుశరాసన-ఖండనునకు।
జనకకన్యాకరగ్రహోత్సవకరునకు।
భార్గవవినిర్గళాగ్రహ-భంజనునకు।
నంజలిఘటింతెదము సరో-జాక్ష నీకు॥ ౧౪౨॥

గీ. ఎలమిఁ గైకకువరయుగం-బడినతండ్రి।
పలుకునిక్కము సాలింప-భార్యతోడ।
ననుఁగుసైదోడుతోడ గా-నన ము జేరి।
నిలిచినగుణాంబురాశికి-నీకు శరణు॥ ౧౪౩॥

సీ. భరతసంప్రార్థనా-బలపత్రపాదుకా,
ద్వయునకు శరభంగ-తాపసేంద్రు।
సురలోకసంప్రాప్తి-కరునకు సాధువి,
రోధివిరాధని-రోధనునకు।
ప్రాప్తగృధ్రపలాది-రాజసఖ్యునకును,
మాయావిమారీచమర్దనునకు।
బాహుమదాంధక-బంధచ్ఛేదనునకు।
శబరిసమర్చిత-చరణునకును।

గీ. వానరాధిప సఖునకు-వాలివధవి।
ధాయికిన గాఢ సింధుబం-ధునకు ఖలు।
రాక్షసవినాశకరునకు-రావణాంత।
కునకునకు వాదనము నీకు-వనజనాథ॥ ౧౪౪॥

క. దారుణసంసారార్ణవ।
తారకపాదారవింద-దాసవివత్సం।
హారజగదేకరక్షణ।
కారణమొప్పికెక్రొదమునీకుఁ-గరుణాజలధీ। ౧౪౫॥

గీ. భక్తరక్షణదీక్షితపరమపురుష।
సచ్చిదానందవిగ్రహ-సర్వజనక।
నామరూపకజనదోష-నాశయీశ।
కేశవనిరీశమమ్ముర-క్షించుమభవ॥ ౧౪౬॥

క. రక్షోరక్షితదశముఖ।
రాక్షసునివధించిజగము-రక్షించితిసో।
మోక్షణమమురక్షింపుము।
రక్షింపుములోకనాథ-రఘుకులతిలకా॥ ౧౪౭॥

వ. ఇట్లుస్తోత్రంబుచేసిసకలమునులూరకుండిరి. ఈ రామస్తోత్రంబు త్రిసంధ్యంబు భక్తిపూర్వకంబుగాఁ బఠించువాఁడు భుక్తిముక్తులువడయు ప్రయాణకాలంబునఁ బఠించువానికి భయంబునివర్తించు. భూతప్రేత భేతాళగ్రహంబులునశించు. సకలలోకబాధలడంగు॥ ౧౪౮॥

గీ. పుత్త్రకాముఁడుగాంచుస-త్పుత్త్రమణుల।
కన్యచక్రనిపతిఁబొందు-ఘనతమెఱయ।
మోక్షకాముఁడుగన్గొను-మోక్షమర్థ।
కాముఁడగువాఁడుజెందుఁబు-ష్కలధనంబు॥ ౧౪౯॥

క. ఈరామస్తవరాజం।
బారూఢిఁబఠించునట్టి-యనఘాత్ములకుం।
గోరికలెల్లలభించును।
శ్రీరామస్వామికరుణ-చేననిశంబున్॥ ౧౫౦॥

సీ. అంతరాఘవుఁడుసం-యమిపుంగవులకసా,
ష్టాంగప్రణామంబు-లాచరించి।
సమధికభక్తినం-జలిపుటంబుఘటించి,
యిట్లనిపల్కెము-నీంద్రులార।
సంశుద్ధికైసర్వ-జనసంఘములకేను,
బ్రాప్యుఁడమద్దృష్టి-పథముఁజేరు।
జంతువుమోక్షభా-జనమునందియములే,
దైవనిచ్ఛలునిర-హంకృతులను.
గీ. స్వాత్మలాభసంతుష్టుల-నధికశాంత।
చిత్తులనుసర్వభూతసు-హృత్తములను।
దాంతులనువిప్రులనుసర్వ-దాభజింతుఁ।
బ్రేమమిగురొత్తబ్రాహ్మణ-ప్రియులనగుట॥ ౧౫౧॥
క. మిమ్మొక్కటియడిగెదఁజి।
త్తములఁజింతించినిశ్చి-తముజేసిగతా।
హాత్ములారవచింపుఁడు।
సమ్మదముననాకుమీరు-సౌహార్ద్రమునఁ॥ ౧౫౨॥
గీ. పఙ్క్తికంధరవధమునఁ-బాపమెద్ది।
గలిగెనాయందునమ్మహా-కలుషమునకు।
నిష్కృతివచింపుఁడెద్దాని-నేనొనర్చి।
పాపముక్తుఁడనగుదునో-భవ్యులార॥ ౧౫౩॥
వ. అనియడిగిన నమ్మహాత్మునకమ్మహామును లిట్లనిరి. ౧౫౪॥
గీ. నిత్యసత్యవ్రతాచార-నిగమవినుత।
లోకరక్షాధురంధర-లోకనాథ।
కలుషసంహారలోకోప-కారముగశి।
వార్చనముసేయుమంబుజా-తాయతాక్ష॥ ౧౫౫॥
ఉ. ఏపునగంధమాదనమ-హీధరశృంగమునందులింగసం।
స్థాపనమాచరింపుదురి-తవ్రజశాంతికిలోకసంగ్రహా।

వ్యాపృతబుద్ధి వేధవశి-వారిజలోచనశంభులింగసం।
స్థాపనజన్యపుణ్యము వి-ధాతకునైన వచింపశక్యమే॥ ౧౫౬॥

గీ. శ్రీలు మెఱయ భవత్ప్రతి-ష్ఠితమహీశ।
లింగదర్శనమున జనా-ళికలభించుఁ।
గాశిశివలింగదర్శన-కలనకంటెఁ।
గోటిగుణితఫలంబు స-ద్గుణపయోధి॥ ౧౫౭॥

క. ఈలింగము నీనామము।
త్రైలోకమునం బ్రసిద్ధిఁ-జెందు నృపవరా।
భీలాంహోఘాగహనోగ్ర।
జ్వాలానలమగుచు సాధు-జనసులభంబై॥ ౧౫౮॥

క రామేశ్వరనామంబున।
సీమహి నీమహితలింగ-మిమ్ముగ వెలయున్।
రాము విలంబము సేయక।
సేమముగ శివప్రతిష్ఠ-సేయుము నెమ్మిన్॥ ౧౫౯॥

క అవిన విని పుణ్యకాలము।
జనపతి దివ్యముహూర్తముగ వి-చారించి ప్రభం।
జనతనయుని నెవరెనయం।
దన చెంతకు డాయఁబిలచి-తగ నిట్లనియెన్॥ ౧౬౦॥

గీ ఆంజనేయహనూమంత-యనిలతనయ।
శంభుపదమగు కైలాస-శైలమునకుఁ।
బోరి మనోవేగశాలివై-పొమ్ము సంప్ర।
తిష్ఠ సేయంగ లింగంబుఁ-దెమ్ము నీవు। ౧౬౧॥

క. పతి యిట్లాజ్ఞాపించిన।
నతిశయముగఁ బుణ్యకాల-మతఁడు ముహూర్త।
ద్వితయవ్యవధానముగా।
మతి నెఱిఁగి ప్రమోదమాన-మానసుఁడగుచున్॥ ౧౬౨॥

వ. భుజాస్ఫాలనంబుఁ గావించి సురగరుడగంధర్వకిన్నరసిద్ధసాధ్య విద్యాధర తపోధనపుంగవులు గనుంగొనుచుండ నుద్దండవేగం బైయక్కొండఁ జలింపంజేయుచు నభోమండలంబున కెగసి యా కాశమార్గంబుల ఘుంపుచుం జనిచనియునంట. ౧౬౩॥

మ. కనియె న్మారుతనందనుండు శుకశాఖాశోభారావాసముం
గనదుద్యచ్ఛరభ్రవిభ్రమతిర-స్కారిస్ఫురద్భాసముఁ।
ఘనరత్నజ్వలదంశుకస్థలపరి-ష్కారత్తుషారాద్రినం
పనికాలక్త్రికరక్త్రక్రమావిన్యాసంబు కైలాసముఁ॥ ౧౬౪॥

వ. మఱియును నవ్వెండికొండ పండుభానుమండలాంశ్రీ క్రమణరమణీయాత రాగ్రశిఖరనిర్గతముఖరనిర్గళనిర్ఝరశతంబులచేతను పారిజాతమహీజాతసంజాత సమంజస కుసుమమంజరీ పరిచ్యుతమకరందకుల్యాకూలకల్పితానల్పచింతామణి వేదికాజాలకేళత్కిన్నర సుందరీబృందంబులచేతను లాస్యప్రసంగతలాసికవిలాసనాట్యశ్యామానసానుగతజీమూతమాలికావేగుప సౌదామినీలతాసహస్రంబులచేతను, రుచిరవివిధమణిమరీచికాకాండసంతతోహతుందిల సుందరీమందిర రంగత్తురంగవదనసురంగనయనాసముచ్చార్యమాణపంచబాణవిరోధివిజయగాథాప్రబంధబంధుర మాధురీధురంధరవీణాక్వాణంబులచేతను, స్నానార్థసమాయాత సప్తమాతృకాచరణారవింద విన్యాసవన్యతరసురతరంగిణీతీర హిరణ్మయవాలుకాప్రదేశంబులచేతను, హిమవన్నగరాజకన్యకాపీనసమున్నతనిస్తుల స్తనమండలన్యస్తకస్తూరీ పంకలజలపూర నీరజాకర విశేషంబులచేతను, సకలదిగ్వలభిదుర్భవనిర్భరాకుంఠకంఠ నాదమహోత్తుంగపుంగవేంద్ర నిశాత విషాణకోణవిశృంఖల సంఘాతనితంబమణిఖని ప్రభాధాగధగ్యంబులచేతను, గంధసింధురవదనశుండాదండపీతప్రోజ్ఝితనిలింపతటినీజలచ్ఛటాపటల పాతనిరుద్ధగగనపథచూరవిస్ఫురత్పుష్పకవైమానిక నికరంబులచేతను, సుధారసవాపికాపొంత కాంతసంతానపాసపల్లవలచ్ఛాయాతల యక్షన్యాగాంత్రీ

కల్పితసురతాంతిమ శ్రమాపనోదక నవకిసలయతల్పంబులచేతను తరుణారుణకిరణసంతతి ప్రతిమల్లపల్లవసముల్లసద్బిల్వ తరువాటికాంతరనిరంతర పురాంతక చింతనామృతరసానుభవపులకితప్రతిక యోగికులాగ్రగణ్యులచేతను నికుంభకుంభోదర భృంగిరిటాది మహాప్రమథపరిచారక నిరంతరసంతాడ్యమానఢక్కాడమరుడిండిమపటహపణవాదివాదిత్ర నాదసంగతమారుతపూరితగుహాఘోషంబులచేతను, పంచబ్రహ్మపంచాక్షరప్రముఖనిఖిలశైవమంత్రరాజజపానుష్ఠాన నిష్ఠోత్సుకశుకపికశారికామయూర సమాశ్రితవితతవివిధవాసనాసనాథసకలర్తు ప్రత్యగ్రప్రసూన పరిష్కృతలతావితానపరిరంభసంభోగ సుఖాలసమలయపవనసంచారసమంచితోపవనంబులచేతను, ప్రియాంగనాభుజాలింగితకంధరగంధర్వపాణిపంకజపరిగృహీతయాతాయాతజాతరూపడోలికాపాశపరిణద్ధవిటపవిలసదనిమిషతరువాటికానికామ రమణీయాధిత్యకాభాగంబులచేతను, నభిరామంబై పార్వతీపరమేశ్వరయశోరాశియుంబోలెఁ బ్రకాశించుకైలాసపర్వతరాజంబు దర్శించి రోమాంచకంచుకితశరీరులై అనేకదండప్రణామంబులు గావించియందులింగరూపధరుండైన మహేశ్వరుండు దృష్టిగోచరుండుగా కున్న మరున్నందనుండు పాదాగ్రకుశాసనసమాసీనుండును, ఊర్ధ్వబాహుండును నిరాలంబుండును, నిరుచ్ఛ్వాసుండును, జితేంద్రియుండునునై తపంబుగావించి పరమేశ్వరునారాధించి ప్రసన్నుంజేసి లింగంబువడసి నంతలోఁదత్వవేత్తలగు మహామునులు హనుమంతునాగమనంబు లేమియుం బుణ్యకాలంబు స్వల్పావశిష్టంబగుటయు నెఱింగి రఘుపుంగవునితో నిట్లనిరి. ౧౬౫॥

క. అయ్యా హనుమంతుఁడు రా।
డయ్యెను మఱిపుణ్యకాల మతిసన్నిహితం।

బయ్యోనిక మించిచనునీ।
వియ్యోడఁదడవేలచేసె-దినకులతిలకా॥ ౧౬౬॥

గీ. పావనాచారజానకీ-దేవియొద్ది।
లీలఁగావించెవాలుకా-లింగమిచట।
విదియనీవుప్రతిష్ఠింపు-మిపుడుదీని।
కంటెనుత్తమమైనలిం-గంబుగలదె॥ ౧౬౭॥

క. అనిమునులువిన్నవించిన।
వినిజానకితోడరామ-విభుఁడెలమిన్గ్ర।
క్కువనిత్తరిఁగృతమంగళ।
ఘనకౌతుకుఁడగుచుమౌని-గణములతోడన్॥ ౧౬౮॥

వ. జ్యేష్ఠమాససితపక్ష దశమీ సౌమ్యవారంబున హస్తనక్షత్రంబున వ్యతీపాతయోగంబునం, గన్యయందుఁజంద్రుండు, వృషభంబున సూర్యుండునుండ నిట్టి దశయోగ పుణ్యకాలంబున సేతు మధ్యంబున గంధమాదనపర్వతంబునందు. ౧౬౯॥

ఆ. నిలిపెరాఘవుండు-నీలకంధరునిలో।
కైకగురుని వాంఛి-తారకరుని।
చంద్రశేఖరునిన-గేంద్రకన్యామనో।
హరునిలింగమూర్తి-ధరునిహరుని॥ ౧౭౦॥

క. లింగస్థితునీశానున్।
గంగాధరునభవునీల-కంధరుగౌరీ।
సంగతునిఁబుంగవేంద్రతు।
రంగునిశివుఁబూజచేసె-రఘుపతిభక్తిన్। ౧౭౧॥

ఆ. అంతలింగమూర్తి-యందునిల్చినసాంబ।
శంకరుండుకడుఁబ్ర-సన్నుఁడగుచు।
రాఘవునకులోక-రక్షకునకువరం।
బిచ్చెఁగరుణవెలయ-నివ్విధమున॥ ౧౭౨॥

ఉ. భూతలనాథచంద్రవరపుంగవనిశ్చలభక్తినిందునీ।
సేతుప్రతిష్ఠితంబయిన-శ్రీశివలింగముఁజూచియీమహా।
పాతకులైనవారికినిఁ-బాపములెల్లవినాశమొందుఁ।
జ్ఞాతహితప్రకాశమున-సంతతసంపదలందుచుక్కెవడిన్॥ ౧౭౩॥

గీ. మనుకులేంద్రధనుష్కోటి మజ్జనమున।
రామనాథేశలింగద-ర్శనమువలన।
పావనదుస్తరదురితము-ల్విలయమొందు।
సత్యమీవచనంబుసం-శయములేదు॥ ౧౭౪॥

క. ఇత్తెరఁగునవసత్తరనిమ।
హత్తరముసవరమొసంగి-యభవుఁడుహిమభూ।
భృత్తనయేశుఁడురవివం।
శోత్తమునకురాఘువునసు-నుపతరకరుణన్॥ ౧౭౫॥

క. అందముగరామనాథుని।
ముందటవందిశుఁబ్రముఖ-ముఖ్యనమందా।
నందప్రదమనిలిపెనెశ।
స్కందనందముఁడువిబుధు-లభినందింపన్॥ ౧౭౬॥

క. ప్రాకటముగనీశ్వరుఁ।
డేకారముచాపకోటి-చేనాపుణ్య।
శ్లోకుఁడుధరభేదించినను।
హానుసంధంబోటిజేసె నచ్చటనంతన్॥ ౧౭౭॥

క. తజ్జలములఁగొనిశివునకు।
మజ్జనవిధిసలిపెరామ మనుజేంద్రుఁడున్।
మజ్జనముతమతీర్థము।
సజ్జనములాపకోటి సంజ్ఞవహించెన్॥ ౧౭౮॥

మ. సురలుశ్రీసిద్ధులుసాధ్యులుస్వులుయ-క్షుల్ నాగగంధర్వకి।
న్నరవిద్యాధరులప్సరోగణముసా-నావానరుల్ హాళితో।

సురనిష్ఠావిధవానుషక్తమతులై-యొక్కొక్క లింగంబుని
ల్పిరి సేతుస్థితగంధమాదనమహా-పృథ్వీధరేంద్రంబునన్॥ ౧౭౯॥

గీ. ఇట్లు వివరించితిని మైథి-లీశకృతహ
రప్రతిష్ఠాపనప్రకా-రంబు మీకు
నిది పఠించిన విన్న రా-మేశలింగ
సేవనఫలంబు మోక్షంబుఁ-జెందు నరుఁడు॥ ౧౮౦॥

వ. అని సూతుండు చెప్పిన విని శౌనకాదిమహర్షులు తదనంతర కథావి
ధం బెట్టిదని యడిగిన ౧౮౧॥

మ. వననిక్షేపతటాకదేవగృహకా-వ్యబ్రాహ్మణోద్వాహనం
దనసంజ్ఞాసముదగ్రసప్తవిధసం-తానస్వతంత్రాఢ్యము
ల్లనమంత్రీశ్వరమానసాంబురుహఖే-లాలోలరోలంబకాం
చనగర్భాదిసుపర్వరక్షణకళా-జాగ్రత్కృపావీక్షణా॥ ౧౮౨॥

క. పశ్యల్లలాటదురితా
వశ్యాయసహస్రకిరణ-వర్షాకాలా
భ్రశ్యామలకంధరదృ
గ్దృశ్యపరిజ్ఞానవేద్య-దివ్యాకారా॥ ౧౮౩॥

భుజంగప్రయాతము.

ఫణిస్వామిమంజీర-భాస్వత్పదాబ్జా
రణత్క్షోణివిరూత-రాత్రించరౌఘా
గణేశాదిశైవాగ్ర-గణ్యాభినంద్యా
గుణీభూతదృక్కర్ణ-గోత్రేంద్రచాపా॥ ౧౮౪॥

గద్య — ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షవీక్షాపాత్ర,
యేనుగ లచ్చయామాత్యపౌత్ర, తిమ్మనామాత్యపుత్త్రి,
వివిధ విద్వజ్జనవిధేయ, లక్ష్మణకవినామధేయ ప్రణీ
తంబయిన రామేశ్వరమాహాత్మ్యంబను
మహాప్రబంధము నందుఁ
ద్వితీయాశ్వాసము.
శ్రీ. శ్రీ శ్రీ.

శ్రీరస్తు.

రామేశ్వరమాహాత్మ్యము.

తృతీయాశ్వాసము.

శ్రీరుచిరకలశజలధిగ।
క్షీరోత్పన్నతభద్రిరాజు-క్షీమాగ్రతనూ।
జారాధితచరణకృపా।
పూరితగురజానపల్లి-పురమల్లేశా॥ ౧॥

వ. అవధరింపుము శౌనకాదిమహర్షులకు సూతుండిట్లనియె. ౨

చ. ఇటువలె రామచంద్రుఁడుమ-హేశ్వరలింగమునిల్పనంతటం।
బటుజవశాలియైనహను-మంతుఁడురౌప్యనగంబునుండియుం।
తక్కటగతిరెండులింగములు-గైకొనివచ్చికుతూహలంబుని।
వ్వటిలఁగఁ జేరిమ్రొక్కెరఘు-వర్యునకున్ ధరణీతనూజకున్॥ ౩॥

క. ఆవెనుకన్ లక్ష్మణసు।
గ్రీవులకున్ బ్రమోక్షి-యతఁడు-గృతమతిసీతా।
దేవీసైకతలింగము।
శ్రీవెలయఁగఁబూజసేయు-శివభక్తినిధిన్॥ ౪।

ఆ. మునిసమేతు రాఘు-వునిఁజూచికోపంబు।
గిరలఁబరమఖేద-ఖిన్నుఁడగుచుఁ।
దనపరిశ్రమంబు-పనిలేక చెడుటను।
పగచిన్నపుసకనియె-వాయుసుతుఁడు॥ ౫।

సీ. కేవలక్లేశభు-క్తికినైజగంబునఁ,
బుట్టినాఁడను నేను-భూతలేంద్ర।
యుక్కుమీఱినపెక్కు-రక్కసిమూకచే,
నసిలోనఖిన్నుండ-నైతిమిగుల।
జగతినో కానొక-సరసిజాతాక్షియుఁ,
గనదుగానావంటి-కాన్పునెచట।
భవసాగరంబులో-పలమునింగియునంత,
బాధలకల్లఁబా-ల్పడితినహహా॥

ఆ. మున్నుసేవజేసి-ఖిన్నుండనైతిని।
కలహభూమిఁజాల కష్టినైతి।
నమితదుఃఖరాశి-నైతినీచేనవ,
మానమొందియుపుడు-మనుకులేంద్ర॥ ౬॥

క. సేవించెభార్యకైసు।
గ్రీవుఁడునిను రాజ్యసిద్ధి-కిన్సేవించెన్।
రావణానితమ్ముఁడూరక।
సేవించితి నేనుభక్తి-సేవధినిన్నున్॥ ౭॥

క. వానరుల నేకులుండఁగ।
నేనాజ్ఞాపించఁబడితి-నీ సేశిపలిం।

గాఁయనార్తము రౌప్యము।
హానిగ మునకరుగుమనుచు-నంబుజనయనా॥ ౯॥

శా. కైలాసాద్రికి జానకీరమణి శీఘ్రంబేఁగి లింగాకృతిన్।
నీలగ్రీవుని నందుఁగానక తపో-నిష్ఠన్ మహాదేవునిన్।
బాలేందూజ్జ్వలమౌళి సాంబశివునిన్-ఫాలాక్షు మెప్పించి నే।
హాళిం దత్ప్రతిలింగముం బడసియు-య్యోవచ్చితిన్ గ్రక్కునన్।

క. ఇతరంబగు లింగముకై।
కతమునఁ గావించె దేవ గంధర్వముని।
ప్రతతుల తోడన్ సత్వర।
ప్రతియిటు బూజింపు మన్న-వాఁడెవ్వఁడికెన్। ౧౦॥

గీ. దేవరజితాద్రినుండి నా-తెచ్చినట్టి।
యీమహేశ్వరలింగము౦-కేటికకటా।
యుపలలోమందభాగ్యుండ-నైననాదు।
తనువుభారంబునకయవ-తారమొందె॥ ౧౧॥

ఆ. ఈదురంతశోక-మేనుసహింపఁగాఁ।
జాలనయ్య ధరణి-పాలసులక।
యేమి సేతునింక-నెప్పటికేనుదు।
తలిసి చూడ నాకు-దిక్కు-లేదు॥ ౧౨॥

క. కావున దేహత్యాగముఁ।
గావించెదనను మునీంద్ర-కాంతంబున నెం।
తేవగచి పుడమిఁబడియె।
వ్యాపవిగ దుర్గోపశోక-పరవశుఁడయ్యెన్। ౧౩॥

ఆ. అతనిఁజూచి మంద-హాసంబు సేయుచు।
సురలుమునులుఁగపులుఁ-జూచుచుండ।
మధురభాషణముల మారుతాత్మజశోక।
మల్లఁదోలఁగ రాముఁ-డిట్టులనియె॥ ౧౪॥

ఆ. మహినిజాతజాయ-మానమృతప్రాణి।
వర్తనంబునాత్మ వర్తనంబు।
సంతసంగనీమ-సంతయు నెఱుఁగుదు।
నెల్లవేళలందు-నిడ తేజ ౧౪॥
ఆ. పుట్టువెఱుఁగుమృదుఁ-బాశియు నొక్కఁ-డేని।
కంబుఁ జెందుజనుఁడు-కర్తగాని।
పరమపుణ్యశీల-పరమాత్ముఁ డెప్పుడు।
నిర్గుణాండుసుమ్ము-నిత్యమహిమ॥ ౧౫॥
సీ. ఇట్టితత్వమునిశ్చ-యించిశోకము మాను,
మగవాఁడ వీవని-రంజనంబు।
లింగత్రయవిముక్త-ముం గేవలమునిరా,
శ్రయమునునిర్వికా-రంబుజ్యోతి।
రాత్మకంబును నైన-యాత్మనుదర్శింపు,
మాత్మబోధనిరోధ-మైనశోక।
మేలచేసెదవునీ-వెల్లకాలముఁ దత్వ।
నిష్ఠఁ గైకొనుముని-ర్దిష్టవృత్తి।
గీ. ఆత్మచింతయొనర్పు దే-హాదికమున।
మమతవిడువుముధర్మంబు-మట్టుపరము।
మనఘమానముపాలింపు-మనము సాధు।
జనునిసేవింపుమింద్రియ-జయముఁ గనుము॥ ౧౬॥
క. పరనిందసేయకుముహరి।
హరముఖ్యసమస్తదేవ-తార్చనము నిరం।
తర మొనరింపుము సుగుణా।
కరపలుకుము సూనృతంబుఁ-గలకాలంబున్॥ ౧౭॥
ఆ. తానబ్రహ్మమగుట-తత్వంబెఱుంగమి।
ప్రబలమగుచు మోహ-భరముగ్రమ్మెఁ।

బాసఁగ దానియందుఁ-బాసఁగె శుభాశుభ।
భ్రాంతినిజమువోలెఁ-బవనతనయ॥ ౧౯॥

గీ. శుభముగానిపదార్థంబు-శుభమువోలెఁ।
గానఁబడుమోహవైభవ-కలనవలని।
భ్రాంతులకు రాగముదయించు-రాగపాశ।
బద్ధులై పుణ్యపాపైక-పరతఁ జెందు॥ ౨౦॥

క. సురవిద్యాధరయోనుల।
నరిదిగఁ బ్రబథ వింటుయుగ్ర-యాతనలకు నా।
కరముగు నరకముఁ జెందుదు।
రరిసూదనమోహావశతె-నఖిలప్రాణుల్॥ ౨౧॥

సీ. కస్తూరిచందనా-గరుసుగంధంబులె,
ద్దానినంటినమలం-బైనశించు।
భక్ష్యభోజ్యాదిష-వనపదార్థంబులె,
ద్దానిసోఁకననశు-చితవహించు।
ధవళదుకూలవస్త్రంబులెద్దానిసం,
గమునమాలిన్యంబు-గడుగ్రహించుఁ।
గలితసుగంధిశీ-తలజలపూరమె,
ద్దానిసంగతినిమూత్రమనఁబరగు॥

గీ. నట్టిదేహంబు సుఖకరం-బగుటయెట్లు।
వినుము చెప్పెదనంజనా-తనయనీకుఁ।
బరమతత్త్వరహస్యంబు-భవమునందు।
జంతువులకును సౌఖ్యలే-శంబు లేదు॥ ౨౨॥

ఆ. మొదట జన్మమొందుఁ-బదపడి బాల్యంబుఁ।
జెందు జవ్వనంబుఁ-జెందు మఱియు।
నంతముదిమిఁ జెందు-నంతట మరణంబుఁ।
జెందు మరల జనన-మొందు నరుఁడు॥ ౨౩॥

క. మానవుఁ డివ్విధమున న-
జ్ఞానంబున వంతఁ జెందు-సంతతమయ్యా।
జ్ఞానము దొలఁగిన నుత్తమ-
మైన మహాసుఖముఁ జెందు-ననిలతనూజా। ౨౪॥

క. జ్ఞానము వలనం జెడుఁ గ।
జ్ఞానము కర్మమునఁ జెడదు జ్ఞానము నాబ్ర।
జ్ఞానిలయు పరబ్రహ్మ।
జ్ఞానము వేదాంతవాక్య జనితంబు సుమీ॥ ౨౫॥

గీ. అట్టియెరుక విరక్తుఁడౌ-నట్టిమాన।
వునకు నుదయించుఁ గానియ-న్యునకుఁ గాదు।
జగతిముఖ్యాధికారికి-సంభవించు।
జ్ఞానవిభవంబు గురునిబ్ర-సాదమహిమ॥ ౨౬॥

గీ. అంతరంగసితములు కా-మాదు లెపుడు।
విడుచు మానవుఁ డాత్మసం-వేదియగును।
నపుడు బ్రహ్మస్వరూపుఁడై-యమరు నతఁడు।
శాంతమానస వినుము కే-సరికుమార॥ ౨౭॥

క. మేలుకొను నతని నిద్రా।
శీలుని భుజియించు నతని-సితుఁడగు వానిం।
బాలిశు నున్మత్తుం గల।
కాలముఁ జేకొను మనందుఁ-గాలుఁడు జనులన్॥ ౨౮॥

గీ. నిశ్చయము సంక్షయాంతముల్-నిచయములును।
ముచ్ఛ్రయంబులు పతనాంత-ములు దలంప।
నరయ సంయోగములు వియో-గాంతములగు।
జీవితము మరణాంతంబు-సిద్ధమనఘ॥ ౨౯॥

క. పతనమునకుం బెఫలసం।
తతులకుఁ బెరచోటభయము దగలనికరణిన్।

క్షితిఁ బొడమిన జంతువులకు।
మృతికంటె భయంబు లేద-మిథ్యావచనా॥ 3౦॥

సీ. పటుతరస్తంభసం-ధారమైనగృహంబు,
కాలంబుచనజీర్ణ-కలనఁ జెంది।
నశియించుకరణి నా-నాప్రాణినికరంబు,
వాలాయముగ మృత్యు-వశతనడఁగు।
దినములు రాత్రులు-చనచన సర్వమా,
నవులకాయుష్యంబు-నాశ మొందు।
నాత్మను శోకింప-నగునన్యమున కేల,
శోకం బెదవు తెల్వి-లేక నీవు।

గీ. నెరయఁ బరువెత్తుచున్న వా-నికిని నిలిచి।
యున్నవానికి నైన నా-యువు నశించుఁ।
దానిసమవర్తియును జను-దానినిలము।
దూరమరిగియు మృత్యువు-తోనమరలు॥ 3౧॥

క. పళులుద్భవించుమేనం।
దల వెండ్రుక లెల్ల నెరియు-దంతములూడున్।
బలముడుగు శ్వాసకాసము।
లలముకొను స్మృతిని దేహ-మలజడినొందున్॥ 3౨॥

గీ. వరదకట్టియయొకచోట-వనధియందుఁ।
గలసియంతట విడిపోవు-కరణిదార।
పుత్రబాంధవధనపశు-క్షేత్రవర్గ।
మొక్కచోఁ గూడు నెడఁబాయు-నొక్కవేళ॥ 33॥

సీ. చనుచున్న తెరువరిఁ-గనిత్రోవనొక తెరు,
వరి నేను నీతోడ-వచ్చెదనని।
యంతవారిద్దఱుఁ-గొంత కాలముగూడి,
చని వెండియును భిన్న-సరణిజనిన।

పగిదిభార్యాసుత-ప్రిభృతులకూటమి,
సత్వరంబుగఁగ పి-నాథ వినుము।
మేని పుట్టువుతోడ మృత్యువుజనియించు,
ందేహమింతయుఁ-జెందవలదు।
గీ భ విమరణంబుఁదప్పింప-బ్రిస్తానః।
నలవిగాదుశరీరి దేహాంత వేళ।
గర్వముఁడైన్యతెండుర్పిఁడు-గావిననన్య।
తనువుఁగైకొనిమునువంటి తనువువిడుచు॥ 34॥
క. కేసరిసుతకలకాలము।
నాసంబోకఁగోటఁబ్రాణి-పర్గంబునమం।
దాసమకూడదుకర్తము।
చేసర్వజనుల్వియుక్తిఁ-జెందుదు రెందుర్॥ 35॥
క. ప్రాణంబులు దేహంబులు।
పోణిమి చెడుమగుడఁబ్రిథమ ముందెందుజగ।
త్రాణాత్మజజన్మముని।
ర్యాణంబంగలుగ నేర-వాత్మకు నెపుడుక్ ॥ 36॥
గీ. కానశోకహరంబువి-జ్ఞానమద్వ।
యంబుసద్రూపమమలంబు-నైనబ్రహ్మ।
మాత్మభజింపుము-నారతంబు।
విగతశోకుఁడవగుదువి-వేకధుర్య॥
గీ. త్వత్కృతంబగుకార్యంబు-మత్కృతంబు।
మత్కృతంబగు కార్యంబు-త్వత్కృతంబు।
లీల నాయొనరించిన-లింగపూజ।
లీలనీయొనరించిన -లింగపూజ॥ 37॥
వ. కావునసీనామంబున లింగప్రతిష్ఠఁగావించిన ముక్తుండ వగుదువు.
హరదత్తంబగు హనుమన్నామక లింగంబు దర్శించి రామనాథేశ్వ

రుంజూచిన నరుండు కృతకృత్యుండగు యోజనసహస్రదూరంబు నకైన హనుమల్లింగంబు సంస్మరించి రామేశ్వరునిం దలంచి సాయుజ్యంబు వడయుంగుండని రాఘవుండు మఱియునిట్లనియె.

ఆ. అతఁడుచేసినాఁడు-యజ్ఞంబులన్నియు।
సకలతపములతఁడు-సలిపినాఁడు।
హర్షముప్పతిల్ల-హనుమదీశ్వరరాఘు।
వేశ్వరులనుజూచు నెవ్వఁడైన॥ ౪౦॥

వ. హనుమత్ప్రతిష్ఠితలింగంబును, రామేశ్వరలింగంబును, జానకీలింగంబును, లక్ష్మణేశ్వరలింగంబును, సుగ్రీవకృతలింగంబును, సేతుకర్తయగు నలుండునిలిపిన లింగంబును, అంగదేశ్వరలింగంబును, నీలస్థాపితలింగంబును, జాంబవదీశ్వరలింగంబును, విభీషణుండు గావించిన రత్న లింగంబును, ఇంద్రాది దేవతా ప్రతిష్ఠిత లింగంబును, శేషాది నాగరాజపూజిత లింగంబును, నన ద్వాదశరూపంబుల శివుండు సాక్షాత్కరించి రాత్రిల్లు సార్వకాలంబు నీలింగంబులందు మహేశ్వరుండు సన్నిహితుఁడై యుండుఁగావున పాపక్షయార్థంబు శివలింగస్థాపనంబుఁ గావింపుము. ౪౧॥

క. కాకున్న మత్ప్రతిష్ఠిత।
సైకతలింగంబుకడు వె-సందివియుమూర్ధా।
ర్వాకరయింతటనిలిపెనఁ।
జేకొనినీతెచ్చినట్టి-శివలింగంబున్॥ ౪౨॥

క. లలిఁబాతాళంబురసా।
తలమతలముసుతలమునవి-తలలోకతలా।
తలములుభేదించిసను।
జ్జ్వలమైయాలింగమమరె వానరముఖ్యా॥ ౪౩॥

ఉ. నేమముతోడ నేనిచట-నిల్పనయీశివలింగమూర్తినీ।
సామినివీకతోఁదివియఁ-జాలెదులావరియున్న వాఁడెసం।
గ్రామజయాఢ్యలింగమిటఁ-గైకొనిపిల్లగిలంగఁజేయుము।
ద్రామతనీదులింగముము-దంబుననిల్పుముమామశోకమున్॥ ౪౪॥
చ. అనవుఁడుసంతసంబునద-శాననవైరికిమ్రొక్కియంజనా।
తనయుఁడుగ్రక్కునంబెటికె-డన్సికతామయలింగమేనురా।
ప్యాగమునుండితెచ్చి,స-మంచితలింగమునిందునిల్పెదన్।
వినకరిలింగసైకతవి-ఖేదనముంబనియేతలంపఁగన్॥ ౪౫॥
సీ. అనివిచారముచేసి-హనుమంతుఁడంతటఁ,
దమకంబుమదినిసం-దడిగొనంగ।
సురలునుమునులువా-నరులుదైత్యులురఘు,
స్వామిసౌమిత్రియు-జానకియును।
కనుఁగొనుచుండసై-కతలింగమూర్తినిఁ,
గరమునఁగొనియత్న-గౌరవమున।
లావునవటునిటు-లాదిచలింపంగఁ,
జేయఁ మఁగదలంగఁ-జేయలేక।
గీ. కిలకిలధ్వనిసేయుచుఁ-గేశవసుఁడు।
తోకనిగుడించిరెండుచే-తులనుబొదివి।
యూఁచిబెరికియుఁబెకలింప-నోపఁడయ్యె।
నవనిఫలయుక్తమగునెదు-రాగ్రహంబు॥ ౪౬॥
వ. అంత. ౪౭॥
మ. అమితోదారబలుండువాయుతనయుం-డాలింగమున్వాలపా।
శమునంజుట్టిబిగించితీవ్రముగహ-స్తంబుల్ భువిన్నొప్పి వే।
గమునిండారఁగనభ్రవీధికెగసెన్-గాఢోద్ధతిన్ భూమిచ।
క్రము శైలంబులతోనరణ్యములతోఁ-గంపంబునొందింపుచున్॥
ఆ. ఇట్లుగగనవీధి-కెగసిరాఘవలింగ।
మునకుఁగ్రోశమాత్ర-మునవనరుండు:

పుడమిఁ ద్రెళ్ళి మూర్ఛఁ-బొంది వడంకుచు
శివవిరోధి మేలుఁ-జెందువాఁడె॥ ౪౯॥

ఆ. పుడమిఁబడియెగాఢ్వ-కొదుకుముకున్నోటఁ
గన్నుదోయివలనఁ-గర్ణరంధ్ర
ములన పాపమార్గ-మునఁ జాలనెత్తురు
గురిసి నిండె రక్త-కుండమయ్యె॥ ౫౦॥

వ. అంత దేవదానవ తపోధన నరవానరులు హాహాకారంబుఁ జేసిరి. రామలక్ష్మణులు సీతాదేవియు నంతరంగంబుల నెంతయుఁ జింతిలుచు శోకవ్యాకులత్వంబు నొందిరంత నందఱుం జని ఘూర్ణిత గాత్రుండై ధాత్రిం బడి రక్తంబుఁ గ్రక్కుచు మూర్ఛిల్లియున్న మునినందనుం జూచి కపులు పుడమిం బడిరి. జానకీదేవియు వాత్సల్యంబునం గరపల్లవంబులం దదీయ దేహస్పర్శనంబు సేసి తండ్రీ నీకిట్టి దుర్దశ వాటిల్లె నే యువిద గదె రాఘవుండు బాష్పధారాకులలోచనుండై తనతొడమీఁద నతని నిడుకొని కరకమలంబుల నెమ్మేను నిమురుచు నిట్లనియె.

క. దీనులమగుమముజంపా
కాననమునఁ జూచి మేలుఁ-గావించుటకై
భానుజునితోడ సఖ్యము
మానుగఁ జేయించితివి స-మంచితవృత్తిన్॥ ౫౧॥

క. అ ఘోరినుఁ గనుంగొని
జననీజనకులను బంధు-జాతములను బే
ర్కొని తలఁచ మునియు నక్కతి,
గొనకొని యంతనిపచింతు-గుణరత్ననిధీ॥ ౫౩॥

సీ. బహుయోజనంబైన-పాథోనిధానంబు
తివిరి నాకై దాటి-తివిరి మహాత్మ
తలపాతమున వొట్టి-దట్టించితివి వీక,
నాకైన గేంద్రుమై-నాకునసఘు

సురగణంబులు మెచ్చ-సురసను నాగిమా,
త్ర్యకసునాపైగచ్చి-తివిగుణాఢ్య!
ఛాయాభిధానరా-త్రుసినిశిక్షించితి,
వధికదోశ్శక్తినా-స్తైహారిశ।

ఆ. దినసమాప్తసమయ-మునను వేళము(జేరి।
లంకపొంక మెఱు(చి-శంక లేక।
పశ్చిముఖుని కళి-ఖవనంబులోనికి।
నరిగితపిమదర-మనిలతనయ॥ ౫౪॥

క. పెళవెళ(గి నయులంకా।
పురిలోపలసీత వెదకి-పొడగానక మే।
దురమగునశోకవనమున।
కరిగికనుంగొంటి వచట-నవనీపుత్రి౯॥ ౫౫॥

చ. కనుగొని సాగిమ్రొక్కి మణి-కల్పితముద్రిక యానవాలుగా।
విలయమెలర్పనిచ్చియువ-వేణియొసంగినమానికంబు(జే।
కొని సుకుమారచారుగుమ-గుచ్ఛవిరాజదశోక కాననా।
వనిరుహాభంజనంబు బుధ-వత్సల సేయవెసాకమేలుగా౯॥ ౫౬॥

వ. అంత. ౫౭॥

ఉ. శంకయొకింత లేక బహు-సైన్యలరావణతుల్యులన్నిరా।
తంకబలాఢ్యులన్విజయ-ధాటికశీతిసహస్రవీరులం।
గింకరనామదైత్యులని-కృత్రిమదైత్యులసంగరక్షితిం।
బొంకమడంచియంతకుని-ప్రోలికిబంపవెవానరోత్తమా॥ ౫౮॥

చ. అని యొనజంబుమాలిని(-బహస్తకుమారుని సప్తమంత్రినం।
దనులవధించి పంచపృత-నాపతులం బొలియించి దత్సున।
త్సుని(దెగటార్చియంతటన-కుంఠితశక్తిని(దాళ్ళి(గట్టి(గ।
న్కృన్గొని పోవరావణుని-కొల్వునకుంజనితీవు పావనీ॥ ౫౯॥

ఉ. ఆసభలోననిల్చిదను-జాధిపువాక్కులధిక్కరించిదు।
ష్టాసురులెల్లదల్లడిల-నాదటరావణువీడుతండ్రికెం।

తేసఖుఁడైనవహ్నికిన-తిప్రమదంబుగఁగాల్చెక్రమ్మరన్।
ఖ్యాపురశక్తినాఁటిఁయవి-పావనినీవుమహాపయోనిధిన్॥ ౭౦॥

గీ. అంటెవచ్చితిబుద్ధిసమూ-కాద్రిపదకు।
నిర్విఘ్నంబుగ నాకైయ-నేకగతుల।
ననుగవించితి ఖేదమో-యాంజనేయ।
నాకుసీవంటిచుట్టము-న్నాఁడెయెందు॥ ౭౧॥

గీ. నీవునిదురింపుచున్నావు-నేలమీఁద।
నాకునపరిమితంబగు శోకమొందఁ।
బ్రాణములుబ్రోవఁడవగునీవు-బ్రదుకవేనిఁ।
బ్రాణములునిల్చునే నాకుఁ-బవనతనయ॥ ౭౨॥

క. ఏమిపని నాకుసీతా।
సౌమిత్రులచేతభరత-శత్రుఘ్నులచే।
నేమిమహీరాజ్యముచే।
నేమిభవద్రహితసుఖము-లేటికివత్సా॥ ౭౩॥

క. లెమ్ముహనుమంతభూమిత।
లమ్మునిదురింపనేల-లలిఁబల్లవపుం।
జమ్మునఁజేయుమునిద్రా।
రమ్మిప్పుడునాకునొక్క-తల్పమువత్సా॥ ౭౪॥

సీ. స్నానంబుసేయంగఁ-జనియొదనిప్పుడు,
కొనితెమ్ముచీరయుఁ-గుండికయును।
సురపూజనమునకు-సురభిపుష్పములేర్చి,
పోసఁగఁగోయుము పత్ర-పుటమునందుఁ।
గానలోకే నేగి-కందమూలంబులా,
హారమునకును దె-మ్మాదరమున।
వజినదర్భాంశుక-వ్రజసమాహరణంబుఁ,
గావింపుమాచార-మావహిల్ల।

గీ. జగములభినుతి సేయనో-షధులు తెచ్చి।
యన్నదమ్ములమమ్ము బ్ర-హ్మాస్త్రబంధ।
ముక్తులను జేసినాడవు శక్తిమెఱయ।
దాతవు లక్ష్మణప్రాణ-దాతవీవ॥ ౬౫॥

క. కేసరిసుతయని మొనసీ।
బాసట చే రావణాది-బలముల దైత్యా।
గ్రేసరుల గెల్చి లీలన్।
భూసుతవతిసాధ్వి మఱలఁ-బొందితి సుఖినై॥ ౬౬॥

ఆ. అంజనాకుమార-హనుమంత జానకీ।
శోకమునను సకల-లోకవినుత।
యుచితవృత్తిమున-యోధ్యకుఁ దోడ్తెని।
చనక విడిచి నీవు-చనుట దగునె॥ ౬౭॥

క. ఓపౌలస్త్యమదాంతక।
రోపవనకుమార యోమ-హోన్నత బాహో।
టోపవిరాజిత యోకరు।
ణాపర యోవత్సలేది-న్నన్నుఁ గొనుమీ॥ ౬౮॥

క. అని బహుభంగుల నుపలా।
లనవచనము పాడి రఘుకు-ల ప్రవరుండా।
తని నోటిమాట లేమికి।
వనరుచుఁ గన్నీటఁ దడిపె-వాయుతనూజున్॥ ౬౯॥

వ. అంతఁ గొంతసేపునకు మూర్ఛ-విడనాడి ప్రబోధంబునొంది. ౭౦.

మ. కనియెన్మారుతి సర్వలోకపరిర-క్షాదక్షునంభోజలో।
చను లీలాధృతమానవాకృతిని వి-శ్వధ్యేయు నారాయణున్।
మునివంద్యుం జరణధూళిధూసరునతాం-భోవాహసంకాశు భూ।
తనయాలక్ష్మణవానరాన్వితు మహో-దారున్ హరిన్ రాఘవున్॥

క. కని రఘువరకరసంస్ప।
ర్శనపరిపూర్ణాంగుఁడగుట-జగతీస్థలినో।

య్యనఁజాగి మ్రొక్కి మారుతి।
ఘనభక్తి దలిర్ప నిటల-ఘటితాంజలియై॥ ౭౨।

గీ. సారివలలాము తారక-బ్రహ్మనాము।
జానకీరాము జలధర-శ్యామునతఁడు।
శ్రుతిమనోహారిగంభీర-సూక్తిగుంభ।
దోహలంబుగ నుతిసేయ-దొడఁగె నిట్లు॥ ౭౩॥

దండకము.

శ్రీరామ విశ్వస్వరూపా హరీయాదిదేవా పురాణాగమాహస్తదేవా మహాపుష్ప కాశీనవాక్షోల్ల సద్యానరానిక సంజుష్టపాదాబ్జ నిష్పిష్ట దుష్టాసురేంద్రా జగద్వాంఛితార్థ ప్రదానిర్మలాత్మా సహస్రోత్తమాంగా సహస్రాంఘ్రిపద్మా సహస్రాక్షనారాయణా। రాఘవాభక్తలోకార్తిహారీ మహీనందనావల్లభా నారసింహా సురారాతిరాడ్భంజనాహోగ్రమూర్తీ, నిశాతాగ్రదంష్ట్రోద్ధృత క్షోణిచక్రా అవక్రోజ్జ్వలద్విక్రమాశాంబరీ వామనాసిద్ధవంద్యా బలింద్రారియాగాంతకా మందరాద్రివధారీ మహాకచ్ఛపా వేదసంరక్షకా మత్స్యరూపా జితక్షత్రియా భార్గవ శ్రీస్థిరా త్రించరధ్వాంత సంతాపపంకేజనీబాంధవా రాఘవా చండకోలాక్ష కోదండనిర్భేద నాపారివధ్వంసకృద్భార్గవత్రాసకారీ,అహల్యాసతీశాపసంతాపహృత్పాదపంకేజనాగాయుతోదారసత్త్వోజ్జ్వలత్తాటకాప్రాణహృత్సాయకావాలివక్షశ్శిలాఖండలాపోద్ఘనోద్దండ మాయాసువర్ణాంగ సారంగసద్దర్పహారీ దురంతాఘసంతాపహారీ, దశస్యందనోర్వీశ దుఃఖాబ్ధిసంశోషణాగస్త్యరూపా, అనేకోర్మి మాలావలీఢాఖిలాశాంత దుర్దాంతవారాశిగర్వాపహా మైథిలీమానసాంభోజ మార్తాండవిశ్వైకసాక్షీ సరాజేక్షణాభక్త సంరక్షణాసక్త రాజేంద్రసీతాపతీ తారకబ్రహ్మరూపా వరేణ్యాచిదానందమూర్తీ ప్రసన్నార్తిహారీ జగన్నాయకారామగంద్రా కృపాసా

గరాగాధిపస్తుత్య ధ్వరతారుణదక్షా శరత్కాలచంద్ర ప్రసన్నాననా నీలజీమూతసంకాశపుణ్యాకృతీ, పద్మగర్భాదిబృందారకానంద సంధాయి లీలావతారాహతారాతి బాహాబలోత్సేక కాకాసురైకాంబకా దానత్రిప్రాంబకా శారదారంభ రాకా నిశాకాంత సాహస్ర శోభాతిరస్కార కారిస్ఫురత్కీర్తి సందోహసంఛన్న దిఙ్మండలామండలాగ్ర ప్రచండాహి రాజోపహారీకృతాశేషదోషా చరప్రాణవాతామహా తాపసస్వాంత హృద్దివ్య సౌందర్య లీలారసాసార సాహస్త్రిజాశేష కీశాధిరాజ్య ప్రదా వేదవేదాంత సంవేద్యనిర్ణాయరూపా, మహీతోయశుష్మానిలాకాశభూతోద్భవా విడ్జిత విద్యయోగీశ్వరోపాస్య ఓంకారమంత్రార్థ విజ్ఞేయ భక్తప్రియానంత కళ్యాణచారిత్ర షడ్భావదూరాకృపాధార చిత్తాంబుజా చండరశ్మ్యండలీమధ్యవర్తి సుధాభానుమూర్తి భుజంగేశశాయీ చతుర్వ్యూహదేహా అనంతావతారా శతానందముఖ్యామర ప్రార్థితా విశ్వవిశ్వంభరా భావక్త్రదైత్యసంహారకామాది కాంతర్గతారాతిజైత్రా సమస్తాశ్రితా రామచైత్రా సితాంభోజనేత్రా ధరిత్రీ కుమారీ కళత్రా మనోజ్ఞాతసీపుష్ప సంకాశగాత్రా పవిత్రా గుణామృత కాకుత్స్థవంశాగ్రణీ భక్త చింతామణీ నీకు దండంబు నీకుం బ్రణామంబు నీకున్నమస్కారముల్ నీకు జేజే నమోవాకముల్నీకు కారుణ్యదృష్టిం బ్రసన్నుండవై నన్ను రక్షింపవే నిన్ను సేవించెదన్ నిన్ను భావించెద న్నీపదాంభోజ దాస్యంబు గావించెదన్ మ్రొక్కెదన్ రామచంద్రా మదీయాపరాధంబు క్షంతవ్యమో స్వామి నామీఁదనీ మేదురాంచత్కృపాదృక్ప్రసాదంబుతోరంబుగాఁ జేసి చేపట్టవే రాఘవా మజ్జనార్ద్రాది భుక్తక్రియా జాగరూకత్వ నిద్రాసుషుప్త్యాద్యవస్థావిశేషంబులన్నన్ను రక్షింపుమీజానకీకాంత వేదాంత వాక్యంబులన్నిన్ను వాక్రుచ్చఁగాలేవు లోకత్రయిన్నిన్ను వర్ణింపనెవ్వాఁడు శక్తుండు నిత్యోత్సవా నీమహాత్మ్యం బచింత్యంబనంతంబు సర్వాత్మకా నీకచంబుల్ మహా మేఘముల్ లోక

వాధా సుధాభానుభానుల్ భవన్నేత్రముల్ శేషభృత్కర్ణణాశాయీ
దిశల్నీకుఁ గర్ణంబు లానందకందా కృశానుండునీమోము దేవేశ్వరా
శారదాదేవి నీజిహ్వ శాణాసనామ్నాయ పారీణ నీప్రాణము ల్వా
యువుఙ్ఞానవిద్యానిధీవారిధుల్నీకుఁ గుక్షిప్రదేశంబు రాజీవపత్రేక్షణా
యంతరిక్షంబునీనాభి యోగీశ్వరధ్యేయపాదా భవత్పాదముల్ భూ
మిశ్రీకేశవానీశరీరంబు విశ్వంబుశ్రీరామచంద్రా సముద్రంబునన్
ఫేనపుంజోర్మికా బుద్బుదశ్రేణిచందంబునన్ దేవతిర్యఙ్నరాదిప్రపం
చంబునీయందు జన్మించునీయంద యేకీభవించున్ జగజ్జీవనారత్న
బృందంబుసూత్రంబునందుం బోలెసర్వంబునీయందగున్సూత్రమై పొల్చుధ
ర్మాకృతీ నిన్ను నిర్మోహులున్ విరక్తాత్ములధ్యాత్మనిత్యుల్ మునీం
ద్రుల్ నివృత్తాభిలాషుల్ జితస్వాంతులత్యంత నిష్ఠానిధుల్ భక్తి
యుక్తుల్ వివిక్తస్థలాసీనులాచారవంతుల్ బుధుల్గాంతురాదిత్యకోటి
ప్రభా తారకాదిత్యచంద్రాగ్ని విద్యుత్సమూహంబులెచ్చోటతే
జంబు వాటింపఁగాఁజాలవెద్దానధీరుల్ ప్రవేశించి శోకించరచ్చోట
నీదివ్యధామంబు శ్రీరామచంద్రా కృపాసాంద్ర నీతత్త్వమెవ్వారికిన్
నిర్ణయించగ శక్యంబుగాకుండు నేనేమి వర్ణింపఁగా నేర్తు లోలాత్ము
డన్ బాలుఁడ న్గర్వశీలుండ నానేరము ల్పెక్కు లెంచన్సహించం
దగున్ మ్రొక్కెద న్నిన్ను బ్రార్థించెద వేఁడెదన్ దివ్యపాదార
విందద్వయీ దాస్యయోగ్యత్వుఁగాఁ జూచినన్నుంగటాక్షించిరక్షిం
చవే యుగ్మ మద్భాగుమందార భూమీరుహా రామరాముం బ్రశంసిం
చినిర్వంచనప్రౌఢభక్తిన్ జగత్ప్రాణసూనుండు శ్రీజానకీదేవినీరీతిఁ
గైవారముల్చేసె శ్రీమైథిలీనీకుదండప్రణామంబు సర్వాఘసంహారిణీ
నీకుఁ జేమోడ్పు దారిద్ర్యవిచ్ఛేదనీ నీకు జేజే ఋణధ్వంసినీ నిన్ను
సేవింతు భక్తప్రజాభీష్టసంధాయినీ నిన్నుభావింతు ధన్య న్విదేహక్షు
మాధీశకన్య బ్రశంసించెద న్రాఘవానందదాత్రి క్ష్మాపుత్రిక న్విద్య
నాద్య న్బ్రధానస్వరూప న్నవప్రాణైశ్వర్య సంహర్త్రి భూతిన్నతి
న్భాగ్యరాశిన్ జానకిన్గొల్చెదన్సత్కృపాదివ్యమూర్తిన్ హరిప్రేయసిన్ప్ర

ష్టావిద్యం ద్రయీరూపిణిం బార్వతీరూప నాత్మందలంతు బ్రప్ప
న్నాననాంభోరుహన్ లక్ష్మి దుర్గాభిపుత్త్రిన్ బవిత్ర న్భజింతు
న్మృగాంకప్వన న్బూజగావింతు సర్వాంగసౌందర్య సంశోభిని
న్నిన్ను వర్ణింతు ధర్మస్వరూపన్ దయామూర్తి సావిత్రి గాయత్రి
బద్మాలయన్బద్మపాణి న్సరోజాక్షవక్షస్స్థలీమందిరం జంద్రబింబా
నన న్జంద్రబింబాననాఖీర నాహ్లాదరూప న్మహాసిద్ధసాధ్వి న్సుభ
ద్రప్రదాత్రిన్ దిగ్లోకైకధాత్రిన్ ధరిత్రీకుమారి న్జగత్పావని
న్సీత సర్వానవద్యాంగినంభోజగంధి న్మహాదేవి వాక్పుష్పపూజా
విధానంబున న్సేవగావింతుమాతల్లికి న్రాఘవస్వామిదేవేరికి న్సీత
కు న్భక్తజాతంబు మీఁదం గృపాశీతలాపాంగవీక్షాసుధాసార
ముం జిల్కు-విద్యాణికి న్నిత్యకల్యాణికి న్నీలజీమూతరేఖాతిర
స్కా-రకృద్వేణికి న్బారిజాతప్రవాళోల్లసత్పాణికిం దమ్మిపూమే
డలం గ్రీడ గావించు వాల్గంటికి న్వేల్పుపూఁబ్రియాళ్ళచే మ్రొ
క్కు-గొన్నట్టి రాక న్నెమం।జాళువాహోగ్రుజ్జొంపంబుడా ల్తళుక్కు-
లం జిల్కు-గాఁ జాము నెమ్మేనిచాయం జగంబెల్ల నిండించుసీతా
మహాదేవికి న్నీకుఁ బల్మాఱు నే మ్రొక్కెదన్. ౨౪॥

గీ. ఇవ్విధంబునహనుమంతుఁ-డింపు వెలయ।
రామచంద్రునిసీతను-బ్రస్తుతించి।
సమధికానందసందోహ-జనితబాష్ప।
వారిపూరితహృదయుఁడై-యూరకుండె॥ ౨౫॥

క. మునులారపఠనసుకృత।
జనకసుతారామచంద్ర-సంస్తవపఠనం।
బొనరించునరుఁడు గాంచును।
ధనధాన్యగజాశ్వసంప-దలుమోక్షంబున్॥ ౨౬॥

వ. ఈసీతారామస్తోత్రంబు భక్తిపూర్వకంబుగా నేకవారంబు విను
వారికిం బఠించువారికి నారోగ్యవిద్యాపుత్త్రవనితాసౌఖ్యంబులు

సిద్ధించు బ్రహ్మవధాది ఘోరపాతకంబులు నశించు. నరకదర్శనం బులేదు. సకలమనోరథంబులు ఫలించు. సమస్తక్రతుఫలంబుదొ రకు నిట్లు వాయునందన ప్రార్థితుండై కౌసల్యానందనుం డతని కిట్లనియె ౨౨॥

క. ఎఱుఁగక కావించితివి।
త్రుటిసాహసమీవుహరివి-ధాత్రాదిసుర।
ల్వేఱుపరిమితప్రతిలింగముఁ।
జెఱుకఁగనోపుదురెయసుర-భీకరమూర్తీ॥ ౨౩॥

గీ. హరునికపరాధ మొనరించి-యవనిమీఁదఁ।
బ్రదిల్పమూర్ఛిల్లితివిగదా-ధీరవర్య।
యింక నెన్నటికిని వార్వ-తీశునెడల।
ద్రోహ మొనరింపకుముగంధ-వాహతనయ॥ ౨౪॥

వ భవత్ప్రతిష్ఠానం బగు నేతత్కుండంబు నీనామంబున నిటిమొదలు గ ముజ్జగంబుల నతివిఖ్యాతం బైవర్తిల్లు దీనియందు మజ్జనమాత్రం బున మహాపాతకసంఘాతంబు నశించు నని మఱియు నిట్లనియె॥

గీ. శివజటాఘాతసంజాత-శీతలోర్మి।
గౌతమీనదిసరిదగ్ర-గణ్యకీర్తి।
యశ్వమేధాఖ్యయజ్ఞస-హస్రఫలమె।
సంగుఁదనీట మునిఁగిన-జనులకెల్ల॥ ౩౧॥

గీ. దానికంటెనుశతగుణం-బైనఫలము।
మనుజవరులకొసంగువి-ఖ్యాతరంగ।
యమునయుసరస్వతియు రెండు-నమరతటిని।
కరణిఫలమీయఁగా నేర్చు-నరులకెందు॥ ౩౨॥

గీ. భువనపావనులీమూఁడు-పుణ్యనదులఁ।
గలసిప్రవహించు నిచ్చోటఁ-గపివరేణ్య।
యచటనవగాహనమునస-హస్రగుణిత।
ఫలముసిద్ధించుజనులకు-నలఘుమహిమ॥ ౩౩॥

క. ఇక్ష్వాఁడునదులనవగా।
హమ్మునఫలమెద్దిగలుగు-ననఘూజనబృం।
దమ్ముఁ గీహనుమత్కుం।
డమ్మునఁదత్ఫలముమజ్జ-నంబునఁదొరకున్॥ ౧౪॥

మ. మనుజాండైవసుధన్ జనించియుహనూ-మత్కుండతీరంబునన్।
ఘనభక్తింబితృకార్యమరిసలుపం-గానొల్లఁడెవ్వాఁడుకో।
పసులైపోదురువానిఁజూచిపితరుల్-పాకారిముఖ్యామరుల్।
మునులున్సిద్ధులుకోపమూనుదురుద-న్మూఢాత్ముపైనెంతయున్॥ ౧౫॥

గీ. హనుమత్కుండసన్నిధి-ననఘులార।
జపముహోమముదానంబు-సలుఁపడేని।
జనునిజీవితమప్రయో-జకముదుఃఖ।
భాజనంబగుగదువిష్ట-పద్వయమున॥ ౧౬॥

క. హనుమత్కుండసన్నిధి।
నేనరుఁడుతిలోదకంబు-నీడునియతుండై।
వానిపితరులాజ్యనదీ।
పానముసేయుదురునిజము-పలికితివత్సా॥ ౧౭॥

వ. ఇట్లు శ్రీరామచంద్రుండు పలికిన పలుకులు విని సంతుష్టస్వాంతుండై హనూమంతుండు వెండికొండనుండి తన తెచ్చినలింగంబు రఘుపుంగవు నాజ్ఞాక్రమంబున రామనాథేశ్వరు నుత్తరంబునం బ్రతిష్ఠించి కృతార్థుండయ్యెహనుమద్వాలవేష్టితసంజాతంబగు వలిత్రయంబు రామనాథేశ్వరుండు ధరించు నిట్లు సేతుమధ్యంబున గంధమాదనగిరి శృంగంబున శ్రీరాఘవుండు శివలింగప్రతిష్ఠాపనంబు చేసినతెరంగు మీకెఱింగించితి నిదిపఠించువారును, విన్నవారును, దురితంబులం బారద్రోలి శివలోకంబునం బూజవడయుదురని సూతుండు వివరించిన శౌనకాదిమహర్షుల మ్మహాత్మునకిట్లనిరి. ౧౮॥

గీ. జలజహిత తేజరోమహ-ర్షణతనూజ।
రావణుఁడు బ్రాహ్మణుఁడుగాదు-రక్కసుండు।
వానిఁదునిమిన నెటువలె-వచ్చెభువన।
కర్తయగు రఘువరునకు-బ్రహ్మహత్య॥ ౮౯॥

క. ఇది తెల్లఁగ వచియింపుము।
మదిసంశయమెల్లఁదీర-మాకిపుడు దయా।
హృదయా సమస్తార్థవిశా।
రదుఁడవు నీవనఘ బాద-రాయణ కరుణన్॥ ౯౦॥

వ. అనియడిగిన సూతుండిట్లని చెప్పందొడంగె. ౯౧

క. వనరుహభవునకు సుతుఁడై।
జనియించె బులస్త్యుఁడధిక-శాంతాత్ముండా।
తనికుద్భవించె విశ్రవుఁ।
డనవిశ్రుతుఁడైన పుత్త్రుఁ-డసమానుండై॥ ౯౨॥

క. మునిపుంగవుఁడు పులస్త్యుని।
తనయుండగు విశ్రవుండు-ధర్మాత్ముండై।
యనిమిషులకు దుష్కరమగు।
ఘనతపమొనరించె నజుఁడు-కౌతుకమొందన్॥ ౯౩॥

వ. అతండు తపంబు సేయుచున్న కాలంబున నంగాలాంబుద సంకాశదేహుండును, హేమనిష్కాంగద ధరుండును నగు సుమాలియను రాక్షసుండు పాతాళస్థానంబువలన నిర్గమించి నెత్తమ్మికేలం బూని పాలమున్నీటికన్నియం బోనితన చిన్నిముద్దు కన్నియం దోడ్కొని భూలోకంబున నన్నియెడలం గ్రుమ్మరుచుండె నయ్యిందుముఖి సౌందర్యంబు వర్ణింప నరవిందసంభవునకైన నలవిగాదు.

చ. మినుకుఁగడానిపైఁడిజిగి-మించు మలచాయయు సంగ్రహించి కొ।
న్ననఁగల సౌకుమార్యము ఘ-నంబగు పద్మసుగంధసారమున్।
గొని తనజాతసంభవుఁడు-కోమలి మేను రచించె వీని కిం।
గనుఁగొనఁగాని దద్భవము-కాంతి మృదుత్వ సుగంధ సంపదల్॥ ౯౪

గీ. తరుణి నెమ్మోముతో డసు-ధాకరుండు
సాటిగాలేక జనితల-జాడ్యభరమున
శివజటాజూటవనదుర్గ-సీమఁ జేరి
నబ్జమును ముకుళీభావ-మాశ్రయించె॥ ౯౬॥

క. ముక్కు తిలకుసుమము పురా
చక్కరకెమ్మోవిఫలిరె-జక్కవలేపో
చిక్కనిచనుఁగవచొక్కపు
చెక్కులజిగి లెక్కసేయ-శేషునితరమే॥ ౯౭॥

క. కుంతలంబులుగదనములర
విందంబులు కరములలరు-వెంద్రుకలలినీ
బృందంబులు నడకలుకదు
మందంబులు మాటలెన్న-మకరందంబుల్॥ ౯౮॥

క. తమ్ములు నయనములలిబో
తమ్ములు చికురములు పర్వ-తమ్ములకనుఁగుం
దమ్ములు గుబ్బలు మరుకుం
తమ్ములపాల్గారెబుధులు-వానింగన్నన్॥ ౯౯॥

క. మంజులతనమరికెంపుల
కెంజాయకుజాట్టమైయ కృత్రిమరుచులన్
రంజిల్లిలోఁగరువాలెర
క్రొంజిగురుటనమేలుగూర్చఁ-గొమ్మకుభళిరే॥ ౧౦౦॥

గీ. మేలుగలవాలుగలకెల్వఁ-జాలువాలు
వాలుగన్నులునిజరుచి-జాలకలనఁ
దరుణహిమకరరేఖను-దధినిగ్రమ్ము
తరుణిఫాలంబునవఘున-స్ఫురణమహిమ॥ ౧౦౧॥

సీ. మాలూరఫలముల-మేలుచూరలుపట్టి,
కందుకంబులతీరుఁ-గ్రిందుపరచి

నెత్తమ్మిమొగ్గల-బిత్తరంబుగ్రమించి,
చక్రవాకస్ఫూర్తి-నాక్రమించి।
కుసుమగుచ్ఛంబుల-పసహసింపఁగఁజాలి,
ధర్మకుంభములఁజే-పట్టనేర్చి।
మత్తవారణకుంభ-మహిమంబుభేదించి,
యలఘుపర్వతలీలఁ-జాలకఁజూచి॥

గీ. బాహుమూలంబులోరయుచు-బలసిపొగడు।
కొనివిజృంభించిరొప్పుల కుప్పలగుచు।
మేలువట్రువసిబ్బెంపు-మెఱుఁగుగుబ్బ।
చన్నులలరారెనలశర-చ్చంద్రముఖికి॥ ౧౦౨॥

క. లలితాధరమధురసుధా।
రలుగ్రోలఁగఁదలఁచిసుంద-రంబగునాభి।
బిలమువెడలివచ్చినచీ।
మలబారనరోమరాజి-మగువకుఁదనరెన్॥ ౧౦౩॥

క. సురకన్యలసురకన్యలు।
గరుడోరగయక్షరాజ-కన్యలునరకి।
న్నరకన్యలెందరైనను।
గరిగమనకుదనుజరాజ-కన్యకుసరియే॥ ౧౦౪॥

క. మొగముసిరిగళముతీరును।
బిగిగుబ్బలబెడగునడుము-పేదరికమహో।
తగనింతింతనితెలుపఁగ।
నగునేనలుమోముఁబెమ్మ-లయ్యకునైనన్॥ ౧౦౫॥

క. అనిపొగడఁదగినచక్కని।
తనకన్నియతోసుమాలి-తగభూలోకం।
బునమెలఁగుచునొకచోటం।
గనుగొనివైశ్రవణుఁబుష్ప-కస్థుఁగుబేరున్॥ ౧౦౬॥

ఆ. కనికుశేరనముఁడు-తనయుండుమనలకు।
దొరికెనేని వెరపు-దొరఁగి తృప్తిఁ।
జెందఁగలముటంచుఁ-జింతించి తనకూఁతుఁ।
బిలిచియిట్టులనియెఁ-బ్రేమగులుక॥ ౧౦౭॥
గీ. అమ్మ కైకసి సంప్రాప్త-మయ్యె నీకు।
నిండుజవ్వనమటు గాన-నిన్ను పదున।
కవ్వనికినైనఁ దగువాని-కీయవలయు।
నెవ్వఁడువరించునో కాని-యొల్లఁగ రాదు॥ ౧౦౮॥
క. తగుమగనికిఁ బడుచునిడం।
దగునిట్లిడకున్నఁ గన్న-తండ్రికి దుఃఖం।
బగుఁగాన వాడుబడుచుల।
జగతింగను వారికెల్ల-సౌఖ్యము గలదే॥ ౧౦౯॥
ఆ. అఖిలక్ష్మి కరణి-నన్ని తెరంగుల।
దొడ్డదానవమ్మ బిడ్డ నీవు।
తగరు మీతలనుచుఁ-దగడుదునని యెట్టి।
వారు వెరచియుడుగ-రారు విన్న॥ ౧౧౦॥
చ. కావుగ పన్నునింగనక-గర్భనిశాత్రుఁ బులస్త్యపుత్రు విభూ।
దేవుని విశ్రవుం బరమ-ధీరగుణాకరు నీవరయోగిపు।
డ్భావమునన్వరింపుము శు-భంబుగ నీకుఁగు వేరసన్నిభుల్।
శ్రీవెలయంగుమారులు ప్ర-సిద్ధులుగ ల్గెదరబ్జలోచనా॥ ౧౧౧॥
క. అనిపలికినన వ్వాక్యము।
విని కైకసి మందహాస-విలసితముఖియై।
వినయమున నట్లయగుఁగా।
కనిమనమున సమ్మతించి-యుండె భితబుద్ధిన్॥ ౧౧౨॥
వ. అంత
క. బాలారత్నము సాయం।
కాలంబున జనకు నాజ్ఞఁ గైకొని తగన।

పౌలస్త్యబర్హశాలకు।
లీలావతిచనియెహంస-లీలాగతులన్॥ ౧౧౪॥

క. ఛనిముని చెంగటలజ్జా।
వనతాననకమలయగుచు-వనితామణియుం।
య్యనఁజరణాంగుష్ఠాగ్రం।
బునవనిలిఖించు మందె-మునదపెందగదురన్॥ ౧౧౫॥

క. ఆసమయంబునన౦బురు।
హాసనకులదీపకుఁడుహు-తాశనవిభతే।
జోసహ్యుఁడగ్నిహోత్రము।
సాసించెన్ విశ్వవృందు-దంచితనిష్ఠన్॥ ౧౧౬॥

వ. అనంతరంబ ౧౧౭॥

మ. కనియెం జెంగట విశ్వవృందుడపుడురా-కాచంద్రబింబాననన్।
ఘనవేణిం బికవాణిఁ గుందరదన-న్నవ్యప్రవాళాధరం।
దనుమధ్యన్మదకుంభికుంభపృథులో-ద్యద్వాహుమూలంకన్।
స్తనభారానమితాంగి హంసగమనన్-దైతేయకన్యామణిన్॥ ౧౧౮

క. కనిసాగసులగనియగున।
ద్దనుజేంద్రకుమారి-చక్కదనమునకంతే।
మనమున నచ్చెరువడియా।
ముని మొగమునవలతినగవు-మొలుచంబలికెన్॥ ౧౧౯॥

క. లలనా తెలియంబలుకుము।
పాలయులుకవహించివల్ల-భున్ మొరగినవ।
స్థలిలోనఁడాగవచ్చిన।
వలరాయనిసతివో కాక-వనదేవతవో॥ ౧౨౦॥

గీ. తరుణి యొవ్వానిముద్దుకూ-తురవునీవు।
వచ్చితెచ్చటనుండినీ-విచ్చటికిని।
యేమి కార్యంబుఁదలఁచినీ-విందునిలచి।
తెల్పుఁగఁబలుకు మునిజముగా-నిందువదన॥ ౧౨౧॥

ఉ. నావినియావినీలకచ-నమ్రతనంజలిసంఘటించి మ|
ద్భావమెఱుంగఁజాలుదువు-భవ్యతపోమహిమంబునన్ జగ|
త్పావనయేను కైకసిని-దధ్యము సుమ్ముసుమాలికూఁతురన్|
వావిరినీదుసన్నిధికి-వచ్చితిమద్గురునాజ్ఞచొప్పునన్॥ ౧౨౨॥

క. మిగిలినకార్యంబెఱుఁగం|
దగుదువునీదివ్యదృష్టిఁ-దాపసయనినా|
మ్మగువవచించిననట్లా|
త్మగతంబునెఱిఁగితపసి-మానినికనియెన్| ౧౨౩॥

సీ. కైకసినీమనో-గతవాంఛయెఱిఁగితి,
పుత్త్రలాభముఁగోరి-పొసఁగనిపుడు|
ననుఁజెందితివినీవు-నవబోఁడితెలియంగ,
వివరింతులెస్సగా-వినుముక్రూర|
మైనసాయంసమ-యమునవిప్పుడునన్ను,
వరియించితివిపుత్త్ర-వాంఛఁగాన|
దారుణాకారుల-దారుణశీలురఁ,
గ్రూరకర్ములఁబాప-కుటిలమతుల|

గీ. దారుణాభిజనప్రియ-తములసుతుల|
రక్కసులఁగాంతువనిపల్కె-మ్రొక్కెకేలు|
దమ్ములుమొగిడ్చినొసలనం-దముగనిలిపి|
పలికెనిట్లనితపసితోఁ-గలువకంటి॥ ౧౨౪॥

క. మునికుంజరనీవలనం|
దనయులనీదృశులఁగాంచఁ-దగునేయనన|
మ్మునియునిరొమత్కాలోచిత|
ఘనమతియగుకొడుకుగలుగుఁ-గడపటనీకున్॥ ౧౨౫॥

గీ. వాఁడుధార్మికుఁడతిసాధు-వర్తనుండు|
సర్వశాస్త్రార్థతత్త్వవి-శారదుండు|

శాంతచిత్తుండు సద్గుణ-శాలి యతఁడు।
కంబువిభకంఠి మదిసంశ-యంబు వలదు॥ ౧౨౬॥

వ. ఇట్లు దివ్యజ్ఞానసంపన్నుండును, మహానుభావుండును, బ్రహ్మర్షిశేఖరుండును, షడ్గుణైశ్వర్యశాలియునగు విశ్రవుండు సుమాలికన్యయగు నక్కైకసికిం జెప్పి దానిం బరిగ్రహించె నవ్వరారోహయు సౌహార్దతియు, సౌందర్యవతియు, సౌభాగ్యవతియునై విశ్రవుని డెందంబునకానందంబు సంపాదింపుచు నభిమతసముచితోపచారంబులు గావింపుచుండె నంత నయ్యింతికిం గతిపయకాలంబునకు గర్భంబు నిల్చిన. ౧౨౭॥

సీ. ఎనలేని వలిగుబ్బ-చనుమొనల్నలుపెక్కె,
సొగసు సైకపుగౌను-జాడఁదయ్యెఁ।
గలికికన్నులయందుఁ-దెలిడాలు రెట్టించె,
వెలిదమ్మిపోలికె-నలరె మోము।
కడు నల్లనగు మనే-ర్పడియె లేనూగారు,
తఱచు కోరికలు డెం-దమున మొలిచె।
నోపిక లేక ని-ట్టూర్పులగ్గలమయ్యె,
నెమ్మెనఁ జెమటలు-గ్రమ్మె సారె।

గీ. పొదలె నెంతయు నలయిక-నిదుర మించె।
నడరెఁ గూర్కులు నడకలు-జడను పడియెఁ।
దళుకు రెప్పలు సోమరి-తనముఁ బూనె।
నెగడె నొకచెల్వ ప్రొద్దులు-నిండె సతికి॥ ౧౨౮॥

వ. అంత ౧౨౯

మ. కనియెం గైకసి పుత్త్రు నద్భుతమహా-కాయున్ మహోగ్రున్ దశా।
ననువింశద్భుజకాండుఁ గృష్ణవదనం-దామ్రధరున్ భీకరున్।
ఘనదంష్ట్రాన్వితు భూమిభారకరు ర-క్తశ్మశ్రుకేశున్ మదాం।
ధుని లోకాంతకు నాదితేయవిజితున్-దుర్వృత్తమున్ రాక్షసున్॥

గీ. వాఁడు రావణుఁడను దశ-వదనుఁ డనఁగ।
నామము వహించె నంతన-న్నలినముఖికిఁ।
గుంభకర్ణాహ్వయుం డైన-కొడుకు వొడమె।
నంత రాకాశి శూర్పణఖాఖ్య వుట్టె॥ ౧౩౧॥

క. అంతట నుదయించెను గుణ।
వంతుఁడు శాంతుండు ధర్మ-వర్తనుఁ డుదయా।
వంతుఁడు విభీషణాఖ్యుఁడ।
నంత సమాఖ్యుండు పశ్చ-మాత్మజుఁ డగుచున్॥ ౧౩౨॥

వ. దశగ్రీవాదు లైన వీరు విశ్రవుని పుత్త్రులది కారణంబుగ రావణకుంభకర్ణ వధంబు నవక్లిష్టకర్ముం డైన రామునకు బ్రహ్మహత్య ఘటించె నది గావున నందద్దోషశాంతి కొఱకు రామేశ్వరలింగ ప్రతిష్ఠాపనంబు గావించి శ్రీరామచంద్రుండు కృతార్థుం డయ్యె నిట్లు రామునకు నెచ్చోట బ్రహ్మహత్యా మోక్షంబయ్యె నది బ్రహ్మహత్యా విమోచనంబను తీర్థంబయ్యె నందున వగాహనంబుఁ గావించిన బ్రహ్మహత్యా వినాశనంబగు రావణుండు ఛాయారూపంబున నచ్చోట నేటికిం గానంబడుచుండు. ౧౩౩॥

గీ. దానిముందట నొక మహా-త్తరబిలంబు।
గలదు పాతాళమార్గమా-బిలమునందు।
రావణవధప్రసక్తయౌ-బ్రహ్మహత్య।
నుండునట్లుగఁ జేసెర-ఘూద్వహుండు॥ ౧౩౪॥

ఆ. ఆబిలంబుమీఁద-నమరంగ దుట్ట్వాపం।
బొక్కటి చెవియందు-నుచితరీతి।
కాలభైరవునిన-ఖండితశాసను।
నిలిపె రక్షకొఱకు-నృపవరేంద్ర॥ ౧౩౫॥

గీ. భైరవుని శాసనంబున-భయముఁ జెంది।
దారుణోద్యోగ మెడలి యొం-తయుఁ గృశించి।

యాగభీరబిలంబున-నణఁగియుండె।
బ్రహ్మవిదులార రావణ-బ్రహ్మహత్య॥ ౧౩౬॥

సీ. శ్రీరామనాథుని-క్షేత్రమునననిశంబు,
  నుండు వేడుకతోడ-నుండు గౌరి।
యుభయపార్శ్వములందు-నుండి సేవింతురు,
  భక్తిచేఁ జంద్రుండు-భాస్కరుండు।
బ్రోలవహ్ని వసించు-ముదమునఁ దూరుపు,
  మొదలైనదిశలందు-గడిపి వరుస।
నమరనాయకముఖ్య-లష్టదిక్పాలకుల్,
  వర్తింపుదురుహృష్ట-వదనులగుచు।

గీ. భవునితనయులు గణనాథ-బాహులేయు।
లిద్దఱు భజింపుచుందుర-హీనభక్తిఁ।
బరమమాహేశ్వరులు వీర భద్రముఖులు।
తగినయెడలవసింతు రాదరముతోడ॥ ౧౩౭॥

భుజంగప్రయాతము

సురల్ పన్నగుల్ దాన-వుల్ చారణుల్ కిం-
న్నరుల్ సిద్ధసాధ్యాది-నాకౌకసుల్ దు-
త్వరత్వంబునన్ సంత-తప్రీతి రామే-
శ్వరుం గొల్తు రుత్కృష్ట-సంసిద్ధికిన్॥ ౧౩౮॥

క. సరయూయమునాగంగా।
సరస్వతుల్ రామనాథు-జగదారాధ్యుం।
బరమేశు సేతువునఁ ద।
త్వరతభజింపన్ స్వకీయ-పాపచ్యుతికిన్॥ ౧౩౯॥

గీ. భువనగురు రామనాథునిఁ బూజసేయు।
పూజకులశ్రోత్రియులు విప్ర-పుంగవులను।

నెమ్మి రామేశ్వరంబున-నిలిపి రాముఁ
డొసఁగె వారికిఁ గ్రామంబు-లురుధనంబు॥ ౧౮౦॥

శా. సైవేద్యారము రామచంద్రుఁ డొసఁగెన్ - నానావిధగ్రామముల్
దేవగ్రామమణి రామలింగమునకున్ - దేదీప్యమానంబులౌ
గ్రైవేయాంగదరత్నకుండలవరిష్ఠా-రావళుల్ చంద్రికా
ధావళ్యాపహసద్దుకూలపటముల్ - దాల్పించి నిచ్చెంగడున్ ॥ ౧౮౧॥

వ. ఈయుపాఖ్యానంబు విని వారికిఁ జదివించినవారికి సకలపాపక్షయకరంబగు. శరీరాంతంబున హరిసాయుజ్యంబు సిద్ధించునని సూతుండు శౌనకాదిమహర్షులకు వివరించె॥ ౧౮౨॥

మ. కరుణాసాగర కామదర్పహర లో-కత్రాణదీక్షాధురం
ధరగర్వాంధజలంధరాంధకమహా-దైతేయసంహారని
ర్జరసంసేవితపాదపద్మముని రా-జస్వాంత రాజీవసం
చరదిందిందిర యిందుశేఖర సదా-చారప్రియాపాపకా॥ ౧౮౩॥

క. పుష్కరలోచనలోచన
పుష్కరపూజావిధాన-భూషితచరణా
పుష్కరభవముఖమందుర
పుష్కరనిధిరాజతూణ-భువనధురీణా॥ ౧౮౪

పృథ్వీవృత్తము.
ధరాధరసుతాపయో-ధరవివిక్తకస్తూరికా
స్ఫురత్ప్రమరవాసనా-సురభితోరుదోరంతరా
శరచ్ఛరదసత్ప్రభా-శరదరేందుమందాకినీ
సురద్రుమమరాళభా సురకరీరగౌరీచ్ఛవీ॥ ౧౮౫॥

గద్యః — ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షవీక్షాపాత్ర,
యేనుగ లచ్చయామాత్యపౌత్ర తిమ్మనామాత్యపుత్త్రి,
వివిధ విద్వజ్జనవిధేయ, లక్ష్మణకవినామధేయ ప్రణీ
తంబయిన రామేశ్వరమాహాత్మ్యంబను
మహాప్రబంధము నందుఁ
ద్వతీయాశ్వాసము.
శ్రీ. శ్రీ శ్రీ
శ్రీరస్తు.

రామేశ్వరమాహాత్మ్యము.

చతుర్థాశ్వాసము.

శ్రీ మల్లనమంత్రిమనః।
కామితఫలదాయికల్ప-కద్రుమశుభకృ।
న్నామగురుజానపల్లీ।
ధామామల్లేశలింగ-ధరణిశశాంగా॥ ౧॥

వ. అవధరింపుము శౌనకాదిమహర్షులకు సూతుండిట్లనియె. ౨॥

క. అవనిసురులారయిప్పుడు।
వివరించెద నేనుమీకు-విస్పష్టముగా।

భవహరమగు రామేశ!
స్తవరాజం బిది వినుండు-శ్రద్ధాయుక్తిన్॥ ౩॥

క. శ్రీపతి రాముఁడు లింగ
స్థాపన మొనరించి యందు-సర్వేశ్వరుగా
రీపతినిఁ బాపహరుఁగరు
జాపరు రామేశుఁ బొగడె-భక్తిదలిర్పన్॥ ౪॥

గీ. మఱియు సౌమిత్రియును లోక-మాన్యజాన
కియును సుగ్రీవముఖులైన-కీశవరులుఁ
గమలజాదిసుపర్వుల-గస్త్యముఖ్య
మునులు వేర్వేఱఁ బొగడిరి-ల్లను మళివుని॥ ౫॥

వ. రాఘవుం డిట్లనియె. ౬॥

క. మ్రొక్కు—మహాత్మునకు జనకు
మ్రొక్కు—మహామాయునకును-మోఘేచ్ఛునకున్
మ్రొక్కు—త్రిశూలికిభవునకు
మ్రొక్కు—మహేశునకుఁ బంచ-ముఖునకు నీకున్॥ ౭॥

క. హరిభుజంగమపరివృఢ
హరికినిజకింకరార్తి-హరికిహిమరు
గ్గౌరికి సుమాయుధారికిఁ
జేరి ప్రణామములు నీకుఁ-జేసెద భవా॥ ౮.

సీ. అఖిలరూపునకు దే-వాదిదేవునకు శా,
శ్వతునకు సాక్షికి-శంకరునకు
వేదాంతవేద్యన కాదిశూన్యనకువి,
జ్ఞానదాయకునకు-శంభునకును
నందివాహనునకా నందపూర్ణునకువి,
శ్వాధీశ్వరునకుఁ బ-రాకృతికిని

భక్తభయచ్ఛేద-పరమకారణపాద,
పద్మరేణువకుస-ద్బాంధవునకు।
గీ. భగ్నవకుఘోరపాతక-భంజనునకు।
గాలకాలునకద్భుత-శీలునకును।
గాలునకుశర్వునకునీల-కంధరునకు।
రామనాథేశునకునీకుఁ-బ్రణుతిసేతు॥ ౯॥
వ అవిద్యానిహంతకుం బాపహరునకు, సంసారసంతాప శాంతిహే
తువకు మదీయబ్రహ్మహత్యావినాశకిం బార్వతీ నాథునకుం గైలా
స నిలయునకు, గంగాధరునకు, విరూపాక్షునకు నిరాకృతరసా
పదునకుం బినాకపాణికి, మదనహరునకుం బునఃపునఃప్రణామం
బులుగావింతు. ౧౦.
వ. లక్ష్మణుండిట్లనియె॥ ౧౧॥
సీ. రామనాథాయపు-రచ్ఛిదేశంభవే,
పరమేశ్వరాయతు-భ్యంనమోస్తు।
పర్వతకన్యకా-పతయేనమోస్తుతే,
నాగేంద్రముఖగుహ-నందనాయ।
రవిశశివహ్నినే-త్రాయకపర్దినే,
దేవాయసోమాయ-తేనమోస్తు,
కరుణార్ణవాయమా-ర్కండేయభవభిదే,
విభవేనమస్తేక-విస్తుతాయ।
గీ సాక్షిణేనమఉగ్రాయ-శంకరాయ।
నీలకంఠాయభీమాయ-నిర్మలాయ।
శూలినేసకలజ్ఞాయ-సుదిరాయ।
మదనవీర్యహరాయన-మశ్శివాయ॥ ౧౨॥
క. క్రతుపురుషాయగణాద్యధి।
పతయేవరదాయదుర్ల-భాయవసానాం।

పతయే చ తస్కరాణాం।
పతయే రుద్రాయ సాధు-పతయే స్తు నమః॥ ౧౩॥

గీ. కర్మవశమున నెక్కుడౌ-కష్టజనితు।
నచట నచ్చట నాకు నీ-యంఘ్రికమల।
భక్తి సిద్ధించుగాత గో-పతితురంగ।
యిందురేఖోత్తమాంగ రా-మేశలింగ॥ ౧౪॥

క. వేదాచారాభిరతియు।
వేదాన్యవిరుద్ధమార్గ-విముఖతయును సం।
పాదింపుము నాకుఁ గృపా।
మేదురవీక్షణముచేత-మీనాంకహరా॥ ౧౫॥

పంచచామరము.

హరా సురాద్రిచాపపాప-హారినామధేయశం।
కరాకరాంచితత్రిశూల-కాలకాలనీలకం।
ధరాధరాశతాంగతార-తారహారతారకా।
సురాళిహీరగౌరధీర-మాన్య నీకు మ్రొక్కెదన్॥ ౧౬॥

గీ. పరమకారుణశంకర-ఫాలనయన।
గిరిసుతాకుచకుంకుమాం-కితసువక్ష।
విశ్వనాయక రామేశ-విపదంబుధి।
మాన్పి సన్నతియొసఁగుము-మదనమదన॥ ౧౭

మత్తకోకిల.

నీలలోహితపార్వతీప్రియ-నిమ్నగాధరధూర్జటీ।
ఫాలలోచనదాససంసృతి-బంధమోచనసంస్మృతీ।
శూలహస్తనిరస్తమాయవి-శుద్ధరూపకృపానిధీ।
బాలచంద్రకిరీట నీపద-భక్తి నాకు నొసంగుమీ॥ ౧౮॥

వ. సీతాదేవి యిట్లనియె. ౧౯॥

తోటకవృత్తము.

దితిజాంతకవిశ్వప-తీశరణా।

గతపాలకనిత్యవి-కాసనిధీ।
నతిసేవరచించెద-నాకెపుడుం।
బతిభక్తియొసంగుము-భవ్యమతీ॥ ౨౦॥

వ. హనుమంతుం డిట్లనియె ౨౧॥

గీ. దేవదేవజగన్నాథ-దీనపాల।
రామనాథకృపాధార-రాజమకుట।
తావకీనపదాంబుజ-ద్వయమునందుఁ।
బట్టువడుగాతశశ్వల-భక్తినాకు। ౨౨॥

క. నానాప్రపంచసత్తా।
భానము లెవ్వానివిడిచి-భాసిల్లవుత।
ధ్యానాత్మరామనాథును।
మానాయకుఁగొల్తునెపుడు-మానసవీధిన్॥ ౨౩॥

వ అంగదుఁ డిట్లనియె ౨౪॥

గీ వెలుఁగునెవ్వానివెలుఁగున-విశ్వమెల్ల।
వెలుఁగదిజగమెవ్వాని-వెలుఁగులేక।
అట్టిరామేశునకుభయ-హరునకమర।
వంద్యునకుశంభునకునీకు-వందనంబు॥ ౨౫॥

వ జాంబవంతుం డిట్లనియె. ౨౬॥

క. మానుగనేపరమేశ్వరు।
నానందముగనుటచేస-మస్తానందం।
బైనెగడునమ్మహాత్మును।
దానందునిరామనాథు-నాత్మభజింతున్॥ ౨౭॥

వ. నీలుండిట్లనియె. ౨౮॥

ఆ. దేశకాలభేద-దిగభిన్నమేవస్తు।
వద్వితీయమగుచు-నమరునెద్ది।
అట్టిభేదవిరహి-తాత్మనీశ్వరురామ।
నాథునభవులోక-నాథుఁగొల్తు॥ ౨౯॥

వ. నలుండిట్లనియె ౩౦॥

క. జలజాసనహరిరుద్రులు।
వలనుగ నెవ్వానిమాయ-వర్తింతురని।
ర్మలరూపునతనిమాయా।
విలసనవిరహితుని రామ-విభు నిఁ దలంతున్॥ ౩౧॥

వ. కుముదుం డిట్లనియె. ౩౨॥

క. నానాజగదుద్గతికిఁ బ్ర।
ధానము కారణమటంచుఁ-దగఁ జెప్పిరియే।
వ్వానినెఱుంగక బుధులని।
దానాత్ముని వానిఁ దలఁచె-దన్ రామేశున్॥ ౩౩॥

వ. పనసుండిట్లనియె. ౩౪॥

గీ. పొసఁగ నెవ్వానిమాయచేఁ-బొడమె జాగ్ర।
దాదివిశ్వప్రపంచము-త్వద్ద్యుతముగ।
నతనివిజ్ఞానఘనుజాగ్ర-దాదిరహితు।
రామనాథుని సేవింతుఁ-బ్రేమమెసఁగ॥ ౩౫॥

వ. గజుండిట్లనియె. ౩౬॥

గీ. కారణాత్మ నెవ్వనిఁ-గానలేక।
కడగిపరమాణువులుజగ-త్కారణమని।
తార్కికులు గలహింతురా-తని సుఖాత్ము।
నాత్మరూపుని రామేశు-నాశ్రయింతు॥ ౩౭॥

వ. గవాక్షుండిట్లనియె ౩౮॥

గీ. పటుతరాజ్ఞానపాశని-బద్ధులగు।
బాశముక్తులఁ గావించు-పరమగురుని।
రామనాథునిశాంతుశ-రణ్యు శివుని।
రక్షకుని జేరికొల్తుని-రంతరంబు॥ ౩౯॥

వ. గవయుండిట్లనియె ౪౦॥

ఉత్సాహము

ధ్వస్తపురనిశాచరుఁ సు- ధాకరార్కమౌళిసాధ్వ।
ద్యస్తవిశ్వవిశ్వనాథు- నాగమాంతవేద్యునా।
భ్యస్తయోగసుజనగమ్యు - నాదిదేవునీశ్వరుం।
బ్రస్తుతింతు రామనాథుఁ- బార్వతీమనోహరుఁ ॥ ౪౧॥

వ. శరభుండిట్లనియె ౪౨॥

ఆ. పరమరేణువాత్మ- పరమార్థమనుచునె।
వ్వాని మోహశక్తి- వశముఁ జెందు।
పలుకుదురు విరుద్ధ- భావులప్పరమాత్ము।
రామనాథుమితి- ధాము నెంతు॥ ౪౩॥

వ. గంధమాదనుండిట్లనియె

భుజంగప్రయాతము

సమస్తాఘసంఘాత-శాంత్యర్థమంబా।
సమేతుఁ గణాధీశుఁ-జందారి వాళిఁ।
రమానాథబాణుఁ సు-రతారిణదక్షుఁ।
నమత్సేవధిఁ రామ నాథున్భజింతున్॥ ౪౪॥

వ- సుగ్రీవుండిట్లనియె ౪౫॥

సీ. జన్మజరామృత్యు- సలిలప్రపూర్ణంబు,
సంతాపబడబాగ్ని-సంకులంబు।
దారపుత్త్రక్షేత్ర ధనవీచినికరంబు,
దుష్టరోగవ్యాళ-దుస్సహంబు।
కామాదిపరిపంధి-గణఘోరమకరంబు,
విషయస్పృహాఫేన-విలసనంబు।
బహుళదారుణవిప-త్సాకీనవారంబు,
మజ్జజ్జనాండకుం భప్రజంబు।

గీ. భవదుదారపదాంభోజ భక్తిపార।
మనఁగఁ దగుభవజలరాశి యుందుమునుఁగు।

చున్న నన్నుద్ధరింపుము - తూర్జితాంగ।
వృషభరాజతురంగ రా - మేశలింగ॥ ౪౬॥

వ. విభీషణుం డిట్లనియె. ౪౭॥

మ. జనన వ్యాఘ్రము పాపసింహ మతిదు - ష్ట వ్యాధి చోరంబు నా।
శనసర్పాకుల మింద్రియాదవగ మీ - ర్ష్యా పర్ణముల్ బాల్య యో।
వనకూపంబును భీతికంటకము దు - ర్వారోగ్ర సంసారకా।
ననముం జొచ్చితి ధర్మమార్గము జగ - న్నాథా కృపం జూపవే॥ ౪౮॥

వ. సర్వవానరులిట్లనిరి.

శా. పాపం బెల్లెడఁ గూర్చి ఖేదము జనిం - పన్ యోనులం బుట్టి కుం।
భీపాకాది దురంత దుర్గతుల నా - ప్పిం జెందియా పిమ్మటం।
బాపోత్కృష్టనికృష్టయోనితతులం - బల్మారు జన్మించి ని।
త్యాపన్నత్వము సంగ్రహించితిమి దే - వా మమ్ము రక్షింపవే॥ ౫౦॥

గీ. ఘోరగంభీర సంసార - కూపగతుల।
జడుల వివశుల దీనుల - చపలమతుల।
కడు ననాథుల మము నీవు - కరుణఁ జూచి।
కావవే యీశ రామేశ - గగనకేశ॥ ౫౧॥

స్రగ్విణీమిళితభుజంగప్రయాతము.

హరా। భక్తమందార - యా - పన్నరక్షా।
పరా। ముక్తసంగాకృ - పా - ముగ్ధచర్మాం।
బరా। శుక్తియుక్తాభ్ర - భా - శోభితాంగా।
పరా। వ్యక్తచిన్మాత్ర - భా - వా పురీశా॥ ౫౨॥

క. రక్షింపుము కరుణార్ణవ।
రక్షింపుము దీనపాల - రాజకిరీటీ।
రక్షింపుము భువనేశ్వర।
రక్షింపు మమ్ము దేవ - రామేశశివా॥ ౫౩॥

వ. బ్రహ్మ యిట్లనియె. ౫౪॥

గీ. కవిజనస్తుతయేణాంక-కలితచూడ।
యీశలక్ష్మీశసఖహారి-దీశవంద్య।
సగుణకలిహారహాలా-సర్వకామ।
సకలభవప్రణవాత్మక-శరణుశరణు॥ ౫౫॥

వ. ఇంద్రుండిట్లనియె ౫౬॥

గీ. ఏమహాత్మునిశక్తిభ-క్తిప్రధాత్రి।
విశ్వమాతయుమాదేవి-వేదమూర్తి।
యతనిజగదేకనాయకు-నమితతేజు।
శంకరునిరామనాథుని-సంస్మరింతు॥ ౫౭॥

వ. యముండిట్లనియె. ౫౮।

క. సూనులుగజముఖగుహులె।
వానికివృషభేశ్వరుండు-వాహనమతనిన్।
శ్రీనిధిరామేశ్వరున।
జ్ఞానవివృత్తికిభజింతు-జగదేకగురున్॥ ౫౯॥

వ. వరుణుండిట్లనియె. ౬౦।

క. పూనిమృకండునిసుతుఁడె।
వానింబూజించివైభ-వమునఁగృతాంతా।
ధీనుఁడుగాఁడద్దేవున।
దానందునిదలఁతుమృత్యు-హరురామేశున్॥ ౬౧॥

వ. కుబేరుండిట్లనియె ౬౨।

క. లాక్షారుణదేహునకుం।
జక్షుశ్శ్రుతికుండలునకు-సర్వేశునకున్।
రక్షకునకు రామేశున।
కక్షరునకుఁబ్రణుతిసేతు-నచలితభక్తిన్॥ ౬౩॥

వ. ఆదిత్యుండిట్లనియె. ౬౪।

గీ. రామనాథమహాదేవ-సోమచూడ।
దక్షయజ్ఞవినాశన-భర్గరూప।

నీకునంజలిఁగావింతు-నిష్ఠతోడఁ।
కరుణఁజూడుముభువనేశ-కలుషనాశ॥ ౬౫॥

వ. సోముండిట్లనియె. ౬౬।

క. శూలికిగుణశాలికిఫణి।
మాలికిశశిమౌళికిన్న-మంచితభసితో।
ద్ధూళితునకుఁబాలితది।
క్పాలకునకు రామనాథ-ప్రభునకు జేజే॥ ౬౭॥

వ. అగ్నియిట్లనియె. ౬౮।

మాలిని. హరిహయముఖదిక్పా-లావళీభర్తృమౌళి।
స్ఫురదురుమణితేజః-పుంజనీరాజితాంఘ్రిన్।
తరుణశశిరభానూ-త్తంసుదిగ్వాసునీశున్।
నిరతముమదినుంతు-న్నిష్ఠతో రామనాథున్॥ ౬౯॥

వ. వాయువిట్లనియె. ౭౦।

క. హరునకుహరిరూపునకుం।
బరమాత్మకు వ్యాఘ్రపద్మ-పటునకు రామే।
శ్వరునకునీకుఁబ్రణామం।
బురుకృపతో నాకభీష్ట-మొసఁగుమురుద్రా॥ ౭౧॥

వ. బృహస్పతియిట్లనియె. ౭౨।

వ. చింతాతీతాత్మునకున।
హంతాసాక్షికినిఁబ్రత్య-గద్వయునకునా।
కాంతునకువందనంబులు।
భ్రాంతినివృత్తికినొనర్తు-రామేశునకున్॥ ౭౩॥

కందమిళితమణిగణనికరవృత్తము.

జలరుహభవనుత-చరణక । మలని।
ర్మలగుణమణిగణ-మదనమదహరా।
వలయితవిషధర-వరగిరి । నిలయా।
నెలకొనికొలిచెద-నినుమదినభవా॥ ౭౪॥

లయగ్రాహి.

కేశవనుతుఁ బ్రియసు-రేశనుతపాదయు-గా శహరవిస్ఫురద-కేశరవినత్తు।
త్రేశశిఖిలోచనగి-రీశకుసుమాయుధవి-నాశను నిమానసని-వేశజననాథు।
క్లేశభయకాననహు-తాశనజటీధరజి-తాశవలయాకృతిబిలేశయపతీరా
మేశ్వరదిండుసూ-కాశనిభదేహబల-లాశమదభంజనని-రీశనినుగొల్తున్

వ. శుక్రుండిట్లనియె ౨౬॥

ఆ. సుకృతియోగిలభ్య-సుమహామాత్రా।
రూపునకు సదాగ్ర-పారణునకు।
స్వైరవిహారునకును-సాత్త్వికునకు రామ।
నాథ దేవునకు నమో-నమస్సులు॥ ౨౭॥

వ. అత్రి నేయుమిట్లనిరి. ౨౮॥

ఆ. పరమయోగిహృదయ-పదములవాత్మభా।
వమున వెలుఁగు చిన్న-వానిశివుని।
విభునమన్నభాస-వేద్యునీశ్వరు రామ।
నాథుఁ గొల్చెదము ప్రకామకలన॥ ౨౯॥

వ. అగస్త్యుండిట్లనియె ౩౦॥

గీ. ఆదిదేవమహాదేవ-యనఘ విశ్వ।
నాథ యవ్యయశివ రామ-నాథదేవ।
యంబికానాథ వృషభాంక-హర క్షమింపు।
మస్మదపరాధ సాహస్ర-మును రమంగ్య॥ ౩౧॥

క. దారాపత్యక్షేత్రా।
గారద్రవిణములయెడన-ఖండితకరుణా।
ధారయహంకారము మము।
కారము లేకుండ నాకుఁ-గరుణింపఁగదే॥ ౩౨॥

వ. సుతీక్ష్ణుండిట్లనియె ౩౩॥

చ. ధనములు రత్నసంతతులు-ధాన్యములున్నతమిత్రవర్గముల్।
వనితలు గోగణంబులును-వస్త్రచయంబును క్షేత్రగేహముల్।

గుణ, గోపమోక్షహేతువులు-గావటు గావవిరక్తిఁ గోరదగ్।
ఘనకృపనాకొసంగుముజ-గచ్ఛుభదాయక రామనాయకా॥ ౧౪॥

వ. విశ్వామిత్రుండిట్లనియె. ౧౫॥

చ. మదిఁ జొరవిన్న శాస్త్రమత-మర్మములుం జదువంగఁ బట్టుబా।
జదువులు నిష్ఫలంబులగు-సత్యము మద్ద్యుతకస్తెడిన్న ప।
త్పదజలజాతనిశ్చలిత-భక్తిమహత్త్వము లేని వానికిన్।
పదములబోధరూపశివ-శర్వమహేశ్వర రామ వేశ్వరా॥ ౧౬॥

వ. గంధర్వులిట్లనిరి ౧౭॥

శా. ఆనందాత్మక రామనాథపదీ-యాంఘ్రిద్వయీనందన।
ధ్యానాసక్తులుగాని మానవులకుం-డధ్యంబుగా నేరికిన్।
దానంబుల్ మఖముల్ తపోనియమముల్-ధర్మంబులున్విష్ణుల।
స్నానాతీర్థనిమజ్జనప్రముఖపు-ణ్యంబులప్పుడున్వ్యర్థముల్॥ ౧౮॥

వ. వసిష్ఠుండిట్లనియె ౧౯॥

ఉ. పాపములాచరించియును-బాయకమర్త్యుఁడు రామనాథని
న్నోపికఁ జేరిభక్తిభర-ముల్లసిలం బ్రణమిల్లి నేవితి।
త్పాపసమూహముం బుసిహ-బొంధవబంధురిని స్థిపుంజని।
ర్వ్యాపితఘోరసంతమస-రాశిగతిన్ లయమొందునొబ్బఁగన్॥ ౨౦॥

వ అత్రియిట్లనియె ౨౧॥

క రామేశనిన్నుఁ జూచిప్ర।
ణామముఁ గావించికొలుచు-నరుఁడు గబాధా।
ధామము గమాతృగర్భగు।
హోమధ్యముముగుఁ జొరక-నమృతము జెందున్॥ ౨౨॥

గీ. జనుఁడునినుఁ జేరిమొక్కు-మఁ దనగుబంధు।
వర్గములనెవ్వఁడుదలంచు-వారిదురిత।
విగహితులఁ జేయునదఁగన-న్నరుఁడు ధన్యుఁ।
డగుట చిత్రమె రామేశ-యభ్రకేశ॥ ౨౩॥

వ. గౌతముండిట్లనియె. ౯౪॥

మాలిని. ఇదిపరమరహస్యం-బెప్పుడుం బావకాంచ।
త్పదకమలసపర్యా-తత్పరుం డైనవానిం।
జెదరనిదృఢభక్తిం-జేరి సేవించువారుం।
బొదలుదురుకృతార్థీ-భూతులై రామనాథా॥ ౯౫॥

గీ. ఎఱుఁగఁదగునిన్ను నిర్మల-హృదయులైన।
వివిధ వేదాంత వాక్యాది-విమలచేత।
శాంతి దేరంగ సర్వశా-స్త్రములు విడిచి।
కొల్వవలెనిన్ను రామేశ-కుధరచాప॥ ౯౬॥

వ. భృగుండిట్లనియె ౯౭।

రథోద్ధతావృత్తము.
దీనపాలభవ-దీయసత్పద।
ధ్యానసంహృతస-మస్తపాపుఁడై।
మానవుండజును-మాయతుస్వయం।
భానుఁజెందుముని-భావితున్నినున్॥ ౯౮॥

చ. వ్రతములనోచనేలయుప-వాసములుండఁగ నేలశాస్త్రపా।
ఠతులెఱుఁగంగ నేలనిర-తంబునుగంగమునుంగ నేలస।
త్క్రతువులు సేయనేలఫణి-రాజవిభూషణ రామనాథ శా।
శ్వతునకుబోధ కారణభ-వత్పదసేవకులైనవారికిన్॥ ౯౯॥

గీ. రమ్యభోగాపవర్గప-విప్రదంబు।
పాపవాదికనరకని-వారకంబు।
తారకంబిట్టినీపద ద్వంద్వభజన।
మేలవిడవాఁడు రసికుఁడ-హీనభూష॥ ౧౦౦॥

వ. అంగదుండిట్లనియె. ౧౦౧॥

గీ. విశ్వనాయకమంత్రాణ-విలయకేళి।
గౌరితోఁగూడనీపురీ గ్రామునకు వచ్చి।

నన్నుఁ జేర్చుము సచ్చిదా-నందమయువి।
రాజితనిజాంఘ్రికమలంబు-రామనాథ॥ ౧౦౨॥

వ. గంధర్వులిట్లనిరి. ౧౦౩॥

గీ. దుఃఖకల్లోలమాలికా-దుస్తరోగ్ర।
పారరహితభవాంబుధిఁ బడినమాకుఁ।
దావకపదాంబురుహభక్తి-తోఁ జిక్క॥
నన్యగతిలేదు రామేశ-హరసదీశ॥ ౧౦౪॥

వ. కిన్నరులిట్లనిరి. ౧౦౫॥

క. ఆమయశాస్త్రాలభ్యమౌ।
ద్దామభవాటవివెతలఁ-దగిలినమాకున్।
రామేశ్వరలింగ మహి।
స్తోమార్చిత మంచిత్రోషఁ-జూపుముకరుణన్॥ ౧౦౬॥

వ. యక్షులిట్లనిరి. ౧౦౭॥

గీ. రామనాథేశ యింద్రాదిరాగ-రాక్షసులనేక।
దర్పమున నేచుచున్నా-రతాళలేము।
వారినణఁగించి జయమొంద-వలయుఁ గాన।
గరుణదీపింపఁ బోసట-గిమ్మునీవు॥ ౧౦౮॥

వ. నాగేంద్రులిట్లనిరి. ౧౦౯॥

గీ. నీమహత్త్వమచింత్యంబు-నీలకంఠ।
యల్పమతులము వేమహా-మహానుభావ।
యెట్లునుతిసేయఁగలముని-న్నెందుచూడ।
ప్రణుతిఁగావించెదము నీకు-రామనాథ॥ ౧౧౦॥

వ. కింపురుషులిట్లనిరి. ౧౧౧॥

క. కట్టువడి వివిధరోగా-నులఁ।
బుట్టుచుగిట్టుచును వెతలఁ-బొందితిమహాహా।

పుట్టువుచావుసమాన్యము।
మట్టుగ రామేశలింగ మధితానంగా॥ ౧౧౨॥

చతుర్విధకందము.

శ్రీరామనాథసరసవి।
హారాకరుణాసముద్ర-యాశ్రితవరదా।
గౌరీశ సౌమ్యవదనపు।
రారీహారశరణుశరణు హరినుతచరణా॥ ౧౧౩॥

వ. విద్యాధరులిట్లనిరి ౧౧౪॥

క. శతధృతిసారధికిశివా।
పతికినసంగునకువృషభ-పతికేతునకున్।
శితికంఠునకునునీకును।
నతులొనరింతుము రామ-నాథమహేశా॥ ౧౧౫॥

వ. వసువులిట్లనిరి. ౧౧౬॥

క. గణబృందపూజితాంఘ్రికి।
గణనాథునకమఱినిమ్న-గాధరునకుని।
ర్గుణునకురామేశ్వరునకుఁ।
బ్రణామములిదెనీకుమమ్ముఁ-బాలింపుశివా॥ ౧౧౭॥

వ. విశ్వదేవతలిట్లనిరి. ౧౧౮॥

గీ. జ్ఞప్తిమాత్రైకనిష్ఠులౌ-సంయములకుఁ।
బునరుదయశూన్యమగునట్టి-భూయమిచ్చు।
వానికినిహంబునకునీకు-వందనంబు।
ప్రేమమునమమ్మురక్షింపు-రామనాథ॥ ౧౧౯॥

గీ. తత్త్వములకెల్లనుత్తమ-తత్త్వమగుచు।
వస్తుతత్త్వస్వరూపుఁడౌ-వానిసాధ।
సాంతరాపేక్షలేకస్వ-యంప్రకాశుఁ।
డైనరామేశుఁగొల్చెద-ననుదినంబు॥ ౧౨౦॥

వ. సాధ్యులిట్లనిరి.

గీ. స్వాతిరిక్తవిహీను నా-ద్యంతరహితు।
విశ్వసత్తాప్రదాయకు-విగతమోహు।
సేవకాజ్ఞానభేదను-దేవునభవు।
స్వామినర్చించెదము భక్తి-రామనాథు॥ ౧౨౧॥

విద్యున్మాలావృత్తము.

శ్రీరామేశా-చిన్మాత్రాత్మా।
ధీరోపాశ్యా-ధీమధ్యస్థా।
గౌరీనాథా-కంఠేకాలా।
శ్రీరమ్యాంగా-జేజేనీకున్॥ ౧౨౨॥

వ. వారలిట్లనిరి. ౧౨౩॥

సీ. సచ్చిదానందుని-శ్చలునద్వితీయుని,
అంగుని బ్రహ్మాత్ము-సంగశూన్యు।
నవికారు నాదిమ-ధ్యాంతవర్జితుఁ బరి,
శుద్ధుసనాతను-బుద్ధునంత।
తక్షాదిజగదేక-సాక్షిననంతుఁ బ,
రమ్యచిద్రూపుస్వ-యంప్రకాశు।
నప్రమేయుని చింత్యు-ననఘు నావిర్భావ,
సంకోచరహితు వి-జ్ఞానకరుని।

గీ. నిత్యునిర్లేపునిష్క-ళు-నిరుపమాను।
విగతకర్మభూమానందు-విభుమహాత్ము।
దేవు రామేశు నెపుడుఁ జిం-తించెదము స।
మస్తపాపక్షితికిమాన-సాబ్జసీమ॥ ౧౨౪॥

స్రగ్ధర.

శ్రీరామేశుండు రమేశా-ర్చితచరణుఁ గృపా-సింధు బహ్న్యల్లలాటున్।
గౌరీవక్షోజలిప్తా-గరుసురభితవ-క్షఃస్థలున్ వ్యోమకేశున్।

రారాజజ్జహ్నుకన్యా-ప్రవిమలకుసుమ-ప్రస్ఫుటోహారిమాలిన్!
క్షీరస్వచ్ఛాంగసర్పిం-చెదముహృదయరా-జీవమధ్యోపవిష్టిన్॥
కందగర్భితగీతము.

ధరణీధరశైలకార్ముక!-పరమపురుష!
నాగభూష-పర్వతీశర-ణా! సురవర!
సదయహృదయమృగ! ధరని-శ్చలగుణగణ!
శశి-ధరసుకిరీటా॥ వృష-స్వామితురగ॥ ౧౨౬॥

మ. మునిహృత్పద్మవిహారహారశరదం-భోదస్ఫురత్కా-యకా!
యనర్దైతేయవిఘాలఘాలశిఖినే-త్రాస్తేత్సుకోదండదం!
డనభీవర్జితభృత్యభృత్యధికరూ-ధస్వాంతరాజీవశీ!
వనదాంచద్గిరిభానభాసముదయ-వ్యాప్తాఖిలాశాంతకా॥ ౧౨౭।

సీ. రామేశమేశని-రంతరపూజిత,
జితపురాసురసురా-ర్చితసుచరణ!
రణభయంకరకర-ప్రవిలసత్సారంగ,
రంగద్గవేంద్రతు-రంగరాజ!
రాజశేఖరఖలా-రాతిదోషవిదార,
దారసంత్యక్తశ-రీరభాగ!
భాగమనీరుద్ధ బహుసూర్యసూర్యగ్గజ,
దినకరకరటీక్ష్ణ-తీక్ష్ణతవసన!

గీ. సనకముఖమునిరంజన-జనవరహిత!
హితసదాచారచారణ-స్తుతవిహార॥
హారదహిపాలషాలనా-యత్తచిత్త!
చిత్తభవభూతివిలపిత-సితనిజాంగ॥ ౧౨౮॥

వ. దేవా! నీవు నిత్యముక్తుండవు నవిప్రియుండవు నద్వితీయుండ వయ్యును నిజమాయాసమావేశంబున నవ్యాక్తాత్ముండవయితివి యుట్టి నీవలన శబ్దగుణకంబగు నాకాశంబుపుట్టె, నాకాశంబు

వలన శబ్దస్పర్శగుణకంబగు వాయువు జనించె, వాయువువలన
శబ్దస్పర్శరూప గుణకంబగు నగ్నిపొడమె, నగ్నివలన శబ్దస్పర్శ
రూపరసగుణకంబగు జలంబుదయించె, జలంబువలన శబ్దస్పర్శ
రూపరసగంధగుణకంబగు పృథివీభూతంబు జనించె నిట్టి పంచ
సూక్ష్మభూతంబుల సత్త్వగుణసమష్టిభావంబున మనోబుద్ధిచిత్తాహం
కారాత్మకంబగు నంతఃకరణంబు సృజింపంబడియె. సత్త్వగుణవ్య
ష్టిభావంబున శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణంబులన శబ్దస్పర్శ
రూపరసగంధగ్రాహకంబులగు పంచజ్ఞానేంద్రియంబులుద్భవించె.
రజోగుణసమష్టిభావంబునం బ్రాణాపానవ్యానోదానసమానంబు
లనం బంచప్రాణంబులు జనించె రజోగుణ వ్యష్టిభావంబున
వాక్పాణి పాద పాయూపస్థంబు లన వచనాదాన గమన
విసర్గానంద విషయకంబు లగు పంచ కర్మేంద్రియంబులు సంభ
వించె నిట్టి జ్ఞాన కర్మేంద్రియ దశకంబును, ప్రాణ పంచకం
బును, మనోబుద్ధి ద్వయంబును, సప్తదశకం బగు లింగశరీ
రం బయ్యె. సూక్ష్మ భూతంబు లైదునుం బంచీకృతంబులై
స్థూలంబులనంబరగ నీస్థూల భూతపంచకంబువలనం జతుర్దశ లో
కసహితంబును, సమస్తద్వీపసమన్వితంబును, మేరుమందరహిమవ
దాది పర్వత సంయుక్తంబును, దేవ దానవ నర పశు పక్షి మృ
గాది జంతుసమేతంబును, బహువిధ స్థావర సంకులంబును, విచి
త్రంబునునగు బ్రహ్మాండంబుసంభవించె. రజోగుణంబున బ్రహ్మనై
సృజియింతువు సత్త్వగుణంబున విష్ణుండవై పాలింతువు త
మోగుణంబున రుద్రుండవై హరింతువు. నీవ జాగ్రత్స్వప్నసుషు
ప్త్యవస్థాత్రయంబును, స్థూలసూక్ష్మ కారణ దేహాభిమానంబువహిం
చి విశ్వతైజసప్రాజ్ఞ నామంబులు ధరించి క్రీడింతువు. పారా
వారంబునం దరంగంబుల చందంబున, గగనంబున మేఘంబులతె
రంగునం బతంగబింబంబునం బ్రభలకరణి ననేక నామరూపచరా

చర భూతంబులు నీయందుజనించి వెండియు నీయందె యేకీభావంబు నొందు. అణువుకంటె నణుతరుండవు మహత్తుకన్న మహత్తరుండవు. దూరంబునకు నపాదుండవు సర్వంబు గ్రహింపు నపాణివి. శబ్దంబు విను నకర్ణుండవు. రూపంబులు గాంచు నచక్షుండవు. సర్వతఃపాణిపాదుండవు సర్వతోక్షిశిరోముఖుండవు సర్వతశ్శ్రుతిమంతుండవు. సర్వంబు నావరించియున్నవాఁడవు. నిత్యుండవు. సత్యుండవు నిష్కళుండవు. నిరంజనుండవు. నిర్లిప్తుండవు నిర్వికారుండవు నిర్వాణనిధివి నిస్తరంగబోధసముద్రుండవు. సచ్చిదానందఘనుండవు అమలుండవు అజుండవు అనఘుండవు. సర్వభూతాశయస్థితుండవు. గతివి. భర్తవు ప్రభుండవు సాక్షివి నివాసంబవు. కర్తవు. ఘనుండవు. ఉన్నతుండవు. శరణంబవు సుహృత్తవు నిర్హేతుకబంధుండవు దయాపరుండవు. భూతభావనుండవు. సర్వవ్యాపివి సర్వాధ్యుండవు సర్వభూతాంతరాత్మవు. కేవలుండవు నిర్గుణుండవు. షడ్గుణైశ్వర్యసంపన్నుండవు. సనాతనుండవు. యోగిధ్యేయుండవు ద్వితీయవస్తుశూన్యుండవు. ప్రత్యగాత్మవు, శ్రోతవ్యుండవు, ద్రష్టవ్యుండవు, మంతవ్యుండవు, నిదిధ్యాసితవ్యుండవు, ప్రణవగమ్యుండవు, నీతత్వంబు బ్రహ్మాదులెఱుంగరు. సూర్యచంద్రాగ్నిప్రకాశకంబు నీతేజంబు. సమస్తప్రపంచంబు నీస్థూలశరీరంబు. నీనిశ్వాసంబులు వేదంబులు నీవు భూమియందావేశించి భూతంబులం దాల్తువు. వైశ్వానరుండవై ప్రాణుల దేహంబాశ్రయించి ప్రాణాపానవాయుసమేతుండవై చతుర్విధాన్నపచనంబు సేతువు. రసాత్మకుండవై సోమరూపంబున నోషధులం బోషింతువు. సూర్యుండవై జగంబులు వెలింగింపుచు ప్రజోత్పాదనాకారంబు వర్షింతువు. స్మృతిజ్ఞానాపోహనంబులు నీవలనం బొడము. నీవసకలోపనిషద్వేద్యుండవు వేదాంతకర్తవు వేదవేత్తవు నీ

వక్షరాక్షరపురుషులకన్న నుత్తమపురుషుండవు అమాయుండవు మాయివి నిర్గుణుండవు సగుణుండవు జీవుండవీశ్వరుండవు కారణాంతర్గతుండవు. కార్యరూపుండవు సులభుండవు. అసులభుండవు. దూరస్థుండవు. నికటవర్తివి ధ్యేయుండవు ధ్యాతవు. స్తుత్యుండవు స్తోతవు అవాఙ్మానసగోచరుండవు వేదాంతప్రతిపాదితంబున, ప్రకృతి శరీరంబులగు పరంబుకన్నఁ బరుండవు. మహేశ్వరుండవు. నీయాజ్ఞవలన నాదిత్యుండుదయించు. పవనుండుసంచరించు నింద్రాగ్నులు ప్రవర్తింతురు. మృత్యువు బరుగులిడు. నీయాజ్ఞ నతిక్రమణంబునుం జరింపదు. నీవు సర్వనియామకుండవు నీమాయాప్రభావంబచింత్యంబనిర్వాచ్యంబు. దురత్యయంబు, నీయందుఁ బ్రసన్నులగువారు నీమాయం గడతురు. సర్వక్రతుభోక్తవు, సర్వకర్మఫలప్రదాతవునగు నిన్ను యథార్థంబుగా నెఱుంగంజాలక యన్యదేవోపాస్తిగావించు నకృతార్థులగు వారలపరిమితస్వర్గాదిభోగంబులననుభవించి పునర్జననక్లేశంబునొందుదురిదియెఱింగి భవ్యమతులు ఫలాకాంక్షులుగాక కర్తృత్వాభిమానంబువిడిచి యజ్ఞదానతపఃకర్మంబులాచరించి భగవదారాధనంబు చేసి ముక్తిఁజెందుదురు. మహాత్ములుకొందఱుపూర్వజన్మకృతసుకృతపరిపాకంబువలన నిర్మలాంతఃకరణులై యాచార్యునుపాసించి శ్రద్ధాళులై యింద్రియములనిరోధించి తాత్పర్యంబునం బొదలుచు మహావైరాగ్యంబుశోభిల్ల వివిక్తస్థలంబున సుఖాసీనులై సమాకాయశిరోగ్రీవులై నాసాగ్రంబువిలోకింపుచు చిరంబు నిశ్చలంబు నగు. హృత్పుండరీకంబున నచింత్యావ్యక్తవిశదామృతాదిమధ్యాంతరహిత విశోకప్రశాంతశివస్వరూపుండవైన నిన్ను దీర్ఘకాలనైరంతర్యంబులం జింతించి మహానందరసమగ్నతం జెంది కృతార్థులగుదురు. ధ్యానంబునం గొందఱు, జ్ఞానయోగంబునం గొందఱు కర్మయోగంబునం గొందఱు, సంకీర్తనస్తవనంబున

నపూజన దాస్యంబులం గొందఱు, నిన్నారాధించి నిత్యా
భియుక్తులై సిద్ధిపడయుదురు. సమలోష్టాశ్మకాంచనులు, శత్రుమి
త్రసములు. నిందాస్తుతితుల్యులు, సంగవివర్జితులు, నిశ్చలచిత్తులు
హర్షామర్షభయోద్వేగముక్తులు, యదృచ్ఛాలాభసంతుష్టులు, ని
ర్మత్సరులు నగు భక్తులు నీకుం బ్రియతములై వెలుంగుదురు. ఫల
జలపుష్పపత్రమాత్రసమర్పణంబునం దృప్తుండవై దాసులం గృ
తార్థులం గావించు పరమకృపాపాదుండవు నీవ యింద్రుం
డవు, చంద్రుండవు, బ్రహ్మవు, హరివి, శివుండవు, కాలుండ
వగ్నివి, విరాట్టువు, స్వరాట్టువు, అక్షరుండవు, మరుదశ్వవసు
రుద్రాదిత్యగ్రహాపగంధర్వయక్షాదిమూర్తివి, నీవభూతభవ్యప్ర
భుండవు, నీవపరమగతివి, నీవు సర్వంబు నై యుండుదువు. నిన్నె
వ్వరెఱుంగరు. జపాకుసుమాదిసంయోగంబున శుద్ధస్ఫటికంబు
నానాత్వంబు భజించుతెఱంగునం బ్రకృతిసాంగత్యంబునం జేసి
బహుప్రకారంబులం గానంబడుదువుగాని నీవొక్కరుండవు నీ
యందు సర్వంబు జనించె. నీయంద నిలిచె నీయందలీనంబగు నీవ
సర్వబ్రహ్మాండవ్యాపి- గగనగతుండగు తపనుండు పెక్కు జలఘటం
బులం బెక్కు మూర్తులు వహించి చూడంబడు వడువున నీవొక్క
రుండవయ్యు నభోవాతాగ్నిసలిలపృథ్వీదేవనరతిర్యగాది నానో
పాధుల ననేకప్రకారంబులం గనుంగొనంబడుదువు. నీవ సర్వ
క్షేత్రంబుల క్షేత్రజ్ఞసంజ్ఞవూని వసింతువు నీవ షడ్వింశతముం
డవై ప్రకృతివిలక్షణుండవై ప్రకాశింతువు ప్రాణాయామ
పరాయణు లగు యోగులకు లభ్యుండవై నాదబిందుకళా
తీతుండవయి రాజిల్లుదువు. రజ్జువునందు సర్పంబును,
శుక్తియందు రజతంబును, మరుమరీచికయందు జలంబును,
మిథ్యాభూతంబై తోఁచు పగిది నీయందు విశ్వంబు భ్రాంతి
కల్పితంబయి తోఁచుటసత్యంబుగాదు. నేతినేతీతి వాక్యంబుల

నిఖిలోపాధినిషేధం బొనరించి సర్వాధిష్ఠానంబవగు నిన్ను తత్త్వమస్యాది మహావాక్యార్థవేత్తలు సోహంభావనాపరులయి యెఱుంగుదురు. గురువేదాంతవిశ్వాసంబులు లేనివానికి నీతత్త్వంబు తెలియనలవిగాదు. సర్వప్రకాశకుండగు సూర్యుని వికలచక్షుండు దర్శింపనేరని విధంబున నవిద్యామోహితుండు సర్వవ్యాపకుండవయిన నిన్నెఱుంగనేరక పుట్టుచుం జచ్చుచునుండు. క్షణమాత్రంబయిన నీవు లోననిలిచిన సుకృతి కృతకృత్యుండగు. కృష్ణపింగళుండవు విరూపాక్షుండవు ఊర్ధ్వరేతస్కుండవు. నీలకంఠుండవు. ఉమాసహాయుండవు. పరమేశ్వరుండవయి లోకసంరక్షణంబుకొఱకు విశుద్ధోర్జితదివ్యమంగళవిగ్రహంబు ధరించి కైలాసశిఖరంబున విహరింతువు. నీవ వటవిటపిమూలభాగంబున వీరాసనస్థుండవయి యుపదేశముద్రాంకితుండవయి పరమగురుండవై వయోవృద్ధులగు శిష్యులకు నిస్సంశయంబుగా బ్రహ్మతత్త్వంబు మౌనముద్రను ఉపదేశింతువు. హరిహిరణ్యగర్భాది దేవతలపూజలం బలుగొనుచు వారియభీష్టంబులు కృపసేతువు. భక్తులకు భక్తుండవయి వినోదింతువు. దిగంబరుండవయ్యు సకలైశ్వర్యశాలివి, ఉగ్రుండవయ్యుం బ్రశాంతుండవు, అర్ధనారీశ్వరుండవయ్యు నిస్సంగుండవు, విషధరుండవయ్యు నమృతప్రదుండవు, అద్వితీయుండవయ్యు ననేకమూర్తివి, అత్యద్భుతప్రభావుండవు, నీతత్త్వంబు నీవె యెఱుంగుదువు. నీగుణకథనంబు సేయ మేమెంతవారము. జడమతులము, అజ్ఞులము, విషయాసక్తులము, చపలస్వభావులము. దుస్తరంబగు సంసారసాగరంబున మునుంగుచుం దేలుచుం దరిగానక బహుక్లేశంబు లనుభవింపుచున్నారము. మమ్ముద్ధరింపుము. ప్రసన్నుండవగుము. మాదుఃఖంబు నివారింపుము. మమ్ముం జేపట్టుము. నీదాసులంగా భావించి కటాక్షింపుము. మా మోహజాలంబు ద్రుంపుము. మా విన్నపంబు చిత్తగింపుము. మా హృదయంబుల నీ నివాసంబు సేయుము. మాయపరా

ధంబు సహింపుము- నీకు నమస్కారంబు- నీకు నంజలి, నీకు శరణా
గతి, నీకు వరివస్య, నీకుఁ బ్రపత్తి, నీకు సమారాధనంబు, నీకు నీరా
జనంబు. ౧౨౯॥

వ. అని సూతుండు చెప్పినవిని శౌనకాదిమహర్షులు తదనంతర కథా
విధం బెట్టిదనియడిగిన- ౧౩౦॥

క. పశ్యల్లింగాటదురితా।
వశ్యాయసహస్రకిరణ-నష్టాకాలా।
భరిశ్యామలకంధరస్య।
స్ప్రశ్యపరిజ్ఞాన వేద్య-దివ్యాకారా॥ ౧౩౧॥

భుజంగప్రయాతము.

ఫణిస్వామిమంజీర-భాస్వత్పదాబ్జా।
రణత్కోణినిర్యాణ-రాత్రించరౌఘా।
గణేశాదిశైవాగ్ర-గణ్యాభివంద్యా।
గుణీభూతదక్షక్రతుధ్వంస-గోత్రేంద్రచాపా॥ ౧౩౨॥

గద్య.—ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్ష వీక్షాపాత్ర
గోనుగ అచ్చియామాత్యపౌత్ర తిమ్మనామాత్యపుత్త్ర
విద్వజ్జనవిధేయ లక్ష్మణకవినామధేయ ప్రణీ
తంబయిన రామేశ్వరమాహాత్మ్యంబను
మహాప్రబంధము నందుఁ
ఉత్తరాశ్వాసము.

శ్రీ, శ్రీ, శ్రీ.

శ్రీరస్తు.

రామేశ్వర మాహాత్మ్యము.

పంచమాశ్వాసము.

శ్రీమద్భారద్వాజమ
హామునికులతిలక భీమయామాత్యతనూజా
శ్రీమన్మాదమల్లేశ్వర
స్వామీ గురుజానపల్లి సదనవిహారా॥ ౧॥

వ. అవధరింపుము శౌనకాదిమహర్షులకు సూతుండిట్లనియె. ౨॥

క. శ్రీవిశ్రుత రామేశ్వర
దేవుని విఖ్యాతకథను ద్విజులారా
నే వివరింతు వినుండని
భావంబున గురుని దలంచి పలుక దొడంగెన్ ౩॥

క సిరివిరిబోడికి నెలవై
మరకతకురువిందవజ్రమయభవనంబై
నిరుపమవిభవంబై మఱి
పుర మొప్పుం బాండ్యదేశ భూషణమగుచున్ ౪॥

క పరబలహర్యక్ష జనాయక
సురక్షితంబగు మధురపు సుప్రజవిద్యా

ధరవిబుధసురమణీభా।
సురమైమణిపురముదనరు-సురపురముగతిఁ॥ ౫॥

సీ. వివిధవజ్రశిలాది-విరచితాభ్రంకష,
ప్రాకారవలయవి-భ్రాజితంబు।
సలిలప్రపూరసం-శోభితాతలలోక,
గంభీరతరపరి-ఘాపయోధి।
అనిమిషయువతిది-వ్యవిమానమార్గావ,
రోధకృద్వివిధకాంతి-సౌధరాజి।
ఘనగోపురాగ్రసం-ఘటితహాటకకుంభ,
కలితహీరకత్తార-కాగణంబు।

గీ. పద్మరాగోపలాబద్ధ-భవనవేది।
బహుళసౌభాగ్యశోభిత-పణ్యవీధి।
రతిమనోభవనిభసతి-పతియుతంబు।
మహికినూపురమనఁబొల్చు మణిపురంబు॥ ౬॥

సీ. రంభోర్వశీముఖ్య-రమణీవిలాసంబు,
లంగనారత్నంబు-లందుఁగూర్చి।
ఘనవైజయంతవి-ఖ్యాతసౌభాగ్యంబు,
ప్రాసాదపఙ్క్తుల-పదిలపరచి।
కమనీయసురదీర్ఘి-కాగభీరత్వంబు,
పరిఘాపయోరాశి-దిరముచేసి।
దివిషద్ద్రుమాణిక్య-ధేనుదాఁవినోద,
శైలిరాజాలయందు-సంగ్రహించి।

గీ. పద్మభవుఁడమరావతీ-పట్టణంబు।
సారముహరించియమ్మహా-దారపురము।
కౌశలంబొప్పనిర్మించెఁ-గాకయున్న।
కలదెతాదృక్ప్రసిద్ధశృం-గారలక్ష్మి॥ ౭॥

గీ. దిటముగానిందుసుడిగట్టు-తియ్యనీటి।
కపిలినివ్వలనవ్వలఁ-గానొనర్చి।
నలువతననేర్పు నెగడంగ-నిలిపెనఁగ।
వీటఁగోటయుఁ బరిఖయు-వినుతిఁగాంచు॥ ౮॥

గీ. అగలుదిగులొందుతనపుత్త్రి-కైనరాజు।
తమివిమిన్నందిచనవప్పు-దాకునను చు।
నెట్టుకొనివారివెసఁగోట-జొట్టుకొనిరొ।
ననుచుజనులాడుకొనఁ ఖేయ-ముమరుఁబురిని॥ ౯॥

గీ. పురము నెంతయు నొక్కశిరం-బునవహించె।
జిత్రమనిచిల్వ తేనిద-ర్పించుశాంఛ।
పడఁగిపాతాళమున కేగె-నఁగఁబురిని।
బహుళగంభీరనీరమై-పరిఘదనరు॥ ౧౦॥

మ. జలఖేలత్ఫణికన్యకాకుచతటీ-సంఘట్టనోద్ధూతచం।
చలకల్లోలవిధూతహాటకసరో-జశ్రేణినిర్యద్రజః।
కలితంబైవిహరన్మరాళకులరం-గద్భూజితోపేతమై।
యలరుంచుత్పరియందుఖేయావలయం-బంభోధిగంభీరమై॥ ౧౧॥

గీ. అతులకలధౌతరత్నాది భిత్తులగుచు।
మిన్నొరయుమిన్నయివ్వీటి-మేడగములు।
పద్మినిబాంధవునిఁ గ్రిందు-పరచునన్న।
పూనిమిత్త్రిండనితలంచి-మానెఁగాక। ౧౨॥

చ. అనిశముదిత్వరంబునను-హాటకనిర్మితహర్మ్యసీమలం।
దనుపమకామసంగరభ-రాలసనీలసరోజలోచనా।
జనములసేవదీర్చుసుర-శైవలినీకనకారవిందబృం।
దనవపరాగగంధసము-దంచితమందమరుత్కిశోరముల్॥ ౧౩॥

ఉ. కూరిమిఁగిన్నరుల్సభలఁ-గూడివియజ్ఝరతీరకుంజముల్।
చేరియనూనగానములు-సేయఁగ వీణలు మేళవించిత।

స్ఫారసువర్ణసౌధచర-భామలముచ్చటలాలకించిచి।
స్ఫారవినోదముల్ మగుడ-స్వైతునువీణలవాయ సిగ్గునన్॥ ౧౩॥

గీ. సౌధవీథులవదుజూచి యాను చంద్రుఁడు।
తత్పురస్త్రీలనగు మోము-లరసి చూచి।
జాలముల వెంటకిరణములు సాచిసాచి।
విసరుహాక్షులలావణ్య-వీక్షవేఁడు। ౧౪॥

క. పురమరకతవరణశిఖా।
తృణచయచిత్రణమను మమేయము-గమకించు గా।
కరమాణి సౌధచ్ఛవిపు।
ష్కరమునినవిహారులగోత్రిఁ జనునిజమును మించి॥ ౧౫॥

క. చాలంబోపెనువనప్పురి।
సాలముపీఠీంపదాటఁ జాలిమూలంమిన్।
జాలుకొనిచుక్కలిదియును।
కూలంబనియేను గోట-గుమ్మముదాకెన్॥ ౧౬॥

గీ. కావ్యపరిచితిలేనివా-క్యంబుకిహా।
శాస్త్రనైపుణ్యమేరసం-బంధవింము।
యనుమక్షీపునిరసించు-రచటినాసు।
శేశ్వపాలవిచిత్రవిద్యాస ప్ర్యదిపలన॥ ౧౭॥

ఉ. అర్కవిభ్రమతాపులు-రాసవేదవిచక్షణుల్సమి।
తృర్కశులింద్రవజ్జైష-కాయులజేయుపరాక్రములు భో।
దుర్కులసాహసాంకులును-దాంధవిరోధిశిరోధిశాణసం।
పర్కధగద్ధిద్ధితకృ-పాణులుతత్పురి రాజనందనుల్॥ ౧౮॥

క. భాసుర జితశరధిసమా।
భ్యాసము పేశలముగాన-నలకేసరివరా।
కేసరివిక్రమముననా।
రాసుతులువసుస్థిరస్థా-రశ్రేష్ఠునకున్॥ ౨౦॥

మ. అలవీటన్నెలకొన్న వైశ్యులయిలా-భాపేక్షదీప్యాంతరం।
బులసంబోయి సువస్తురత్ననికరం-బుల్ నావలం దెచ్చుచోఁ।
జెలువొప్పన్వెలిదీవికేగి కొనిల-క్ష్మిం దెచ్చుటం జేసివా।
రలయిండ్లం గమలావధూటి గని మై-రాజిల్లు నెల్లప్పుడున్॥ ౨౦॥

ఉ. శ్రీయువతీ ప్రియాంఘ్రిసర-సీజభవుల్ జనరక్షణక్షమో।
పాయవిచక్షణుల్ భువన-పావన దేవనదీసహోదరుల్।
న్యాయపథప్రవర్తనుల-నారతభూసురపాదభక్తితో।
బాయుతులుగ్రసత్త్వబల-భద్రులు శూద్రులు వొల్తురప్పురిన్॥ ౨౧॥

క. సుడివడ బెడిదపు పిడుగుల।
నడరుచుఁ బెనుచేతనడఁచు-రలమృధుఁ బుడమిం।
బడనైచిన కవ్వడి వడి।
కడజడననిన గుదురందుఁ-గలవీరభటుల్॥ ౨౨॥

మ. కరమొప్పం బురిప [illegible] శం-బుగ్రీవికల్ కుందబ్బం।
దరదల్ నీలకి చాంగిటల్ మకరప-త్రిభ్రాజి గండస్థల్।
పరమాలూరకుచల్ ముకుందపద భా-స్వన్మథ్యముల్ దివ్యభా।
స్వరశృంగారవిధుల్ దనర్తురచట-న్వారాంగనారత్నముల్॥ ౨౩॥

చ. మరునిమదంపుటేనుఁగులు-మారుని పెంపుడిలేండ్లు శంబరా।
సురరిపుగేళికీరములు-సూనకదంబుఁదుబోంత్రి దిసేయుబం।
గరుసునుబువ్వుదీవలుఁజ-గన్నుతియానకటాక్షమాధురీ।
పరిచితభాషణాంగరుచి-భాసినులప్పురిలో విలాసినుల్॥ ౨౪॥

చ. అరయఁగ నారదభ్రమక-రాలకలైనుక మోహనోక్తిబం।
ధురతదనర్చిపర్వతిమ-నోహరతుంగకుచావనమ్రులై।
పరగిన వేశ్యలందు సిరి-బర్వ యతిస్పృహణీయమూర్తులై।
కరము వసుంధర స్వమతిఁ-గాం మటచిత్రమెయొంచి చూచిరన్॥

సీ. వనితనీదండకై-వలసివచ్చిన వాఁడ,
విలువెంతి చెప్పినఁ-వేగనిత్తు।

నిచ్చలు విరిబంతు-లిచ్చి మన్నింపుమీ,
వనపద్మముకునో-వనజగంధి!
మగువరో కొసరక-మానసమ్మెదలర,
యతనుసౌఖ్యవినోద-మాచరింపు!
పవలక నేనొంటి-వచ్చినప్పుడు నీవి,
విడిపోకయుండు నే-విద్రుమోష్ఠి!

గీ. యనుచుఁ దమతోడ నెరజాణ-తనము మీఱ
జాణశేఖరులాడెడు-పరసవర్తి
వచనరచనలకలరి భా-వజునితూఁపు
లమ్ముదురు పుష్పలావిక-లప్పురమున॥ ౨౬॥

గీ. స్తబకములఁబోల్చి విస్ఫార-స్తనములఁ బొసఁగి
భ్రమరవిలసితవృత్తసం-పదలఁ బొదలి
యతులమృదుకలికామంజు-లతలఁ దనరి
చాటుకృతులన్ వీటఁ బూఁ-దోటలమరు॥ ౨౭॥

గీ. వీటనీటగు మన్నెపూఁ-దోటలందుఁ
గ్రొవ్విరులతావి మిన్నంది-కొనఁగనందుఁ
దిరుగు తెరగంటి యన్నులే-తెంచి కాంచి
భళిభళీ యనెనొప్పుచు-నిలుతురెప్పుడు॥ ౨౮॥

మ. కరిమున్నొక్క కృపేశుపూజ సేయఁగనుమా-కాంతుండు దా మెచ్చితే
త్వరతం దాఁగను మెప్పుఁగాంచు మనిశం-భత్వారకుంభీంద్రముల్
హరుమూర్త్యంతరమట్లుఁ డొంటెటిఁగి పూ-జార్థంబు హస్తంబునం
గరముల్ చిప్పెకల్పు ద్విర్ద్రసకి-త్కృంగజాతపుంజంబులన్॥ ౨౯॥

మ. నలువొప్పన్ ద్విజరాజుగావున నిదా-నందియ్యనోషట్పదీ
కలితాశాతతరంగిణీజలజం-కంబట్టి యెయ్యంగనో
పలసత్పట్టణగంధసింధురపతు-ల్వే మూడునేకాంతమం
దలపర్యంతము జామహస్తములు శ్రీ-దాలంపటత్వంబునన్॥ ౩౦॥

చ. అలపురరాజబృందముల-కప్పవమానుఁడమిత్రవృత్తుఁడై
బలసినవారివాహములఁ-బాయఁగఁదోలఁగనేర్పితాతఁడు
జ్వలజవవిద్య నేర్చుకొనుశక్తినిసంతతమభ్యసింపుచుం
బలిమిఁజరించనాతనికి-భవ్యసదాగతిసంజ్ఞవర్తిలున్॥ ౩౧॥
మ. హరిణోత్కృష్టగతిప్రథన్వెలసి గా-జాంచజ్జయశ్రీపద
స్ఫురదాత్మీయసులక్షణంబులుబహు-స్తోమంబులగ్గించిచూ
దరహిన్ సింధువునందుదేవమణితో-డంబుట్టియుచ్చైశ్శ్రవ
స్తురగశ్రేష్ఠముకన్నఁబెద్దలవలెన్ శోభిల్లుఁబౌరాశ్వముల్॥ ౩౨॥
ఉ. ఏదెసఁజూచినన్గజము-లేదెసఁజూచినవాజిమండలం
బేదెసఁజూచినన్రథము-లేదెసఁజూచినసైనికవ్రజం
బేదెసఁజూచినన్రుచిర-హేమధరాధరసార్వభౌమదా
యాదములట్లశోభిలును-హార్మ్యహిరణ్మయరాసులప్పురిన్॥ ౩౩॥
చ. చలువలుగట్టుహారములు-చక్కఁగనైచిమెఱుంగుమేనులం
గలపముఁబూసితాసనలు-గ్రమ్ముసరుల్ నవరించికస్తురిం
దిలకముదిద్దియొద్దికల-నెచ్చెలులంజతగూడివేడ్కవే
శ్యలసొగసుల్ గణింపుచన-యంబువిటుల్విహరింతురప్పురిన్॥ ౩౪॥
చ. మలయసమీరుఁడన్నగరి-మాపటివేళవిలాసదీర్ఘికా
జలములనీదులాడివిక-సన్నవపుష్పలతాంగనాళికిన్
మెలకువనట్టువల్గఁజపి-మేలుగవచ్చిశ్రమంబుఁదీర్చఁగాఁ
బలుమఱువిప్పటిల్లుఁగల-పౌరులకున్ సురతప్రసంగముల్॥ ౩౫॥
వ. మఱియునప్పురంబు కప్పురంబువోలె సదామోదజనకంబై, యుద్యానంబువోలె సుమనోమనోహరంబై, త్రిదివంబుఁబోలె సోమోత్కర్షవిశ్రుతంబై, కాసారంబువోలెఁ బద్మాకరంబై, రఘువంశంబువోలె రామాలంకృతంబయి, సముద్రంబువోలె వాహినీసంకులంబయి, నృపసైన్యంబువోలె బహుళధార్మికంబై, రామాయణంబువోలె శోభనకాండంబయి, మహాప్రసాదంబువోలెబహువసుస

పూర్ణంబయి, భారతంబువోలె సుశ్లోకంబయి, కుబేరదిగ్భాగంబువోలె సార్వభౌమనివాసంబయి, శంకరశరీరంబువోలె సర్వమంగళాధారంబయి, ద్వారకాపురంబువోలె నచ్యుతాగ్రజ సత్త్వకలితంబయి, వైకుంఠంబువోలెఁ బురుషోత్తమశోభితంబయి, శరత్కాలంబువోలెఁ బ్రసన్నరాజరుచిరంబయి, సువర్ణశైలంబువోలె లోకాధ్యుషితంబయి, అంతరిక్షంబువోలె ననంతరత్నప్రభాంచితంబయి, సత్కావ్యంబువోలె నలంకారప్రచురంబయి, పూర్ణిమాచంద్రమండలంబువోలెఁ గళానిధియయి, యొప్పు నప్పట్టణంబునకధీశ్వరుండు. ౩౬॥

సీ. తనమహావిమలచి-త్తము పార్వతీమనో,
హరునకుఁ గేళిమం-దిరము గాఁగఁ।
దనధర్మమార్గవ-ర్తనచరిత్రము క్షత్రి,
జాతికమూల్యభూ-షణము గాఁగ।
దనఘనాద్భుతనిరం-తరదానవిభవంబు,
కల్పభూజాదుల-గణనమాన్పఁ।
దననితాంతసమృద్ధ-ధనవిజృంభితమైన,
సిరికుబేరునకైన-సిగ్గొనర్పఁ।
గీ. దనయశంబుదిగంతదం-తావళీంద్ర।
దంతకాంతులకధికసాం-ద్రత ఘటింప।
సమరునిత్యప్రతాపని-రస్తకోటి।
తరణివిభుఁడైనశంకర-ధరణివిభుఁడు॥ ౩౭॥

మ. దిగిభశ్రేణిదశావశత్వమునవ-ర్తించె న్మహాశేషప।
న్నగుఁడిచ్చిందిరిగాంగులింద్రులలమై-నాకుంగసంబోయెనో।
ప్వగ్రశ్రీదేవిఁ గౌఁగిలించెఁ గుహనా-పాత్రీశ్వరుండాదటన్।
జగతీభారము శంకరుం డురుభుజా-స్తంభంబునం దాల్చుటన్॥ ౩౮॥

సీ. రాజమౌళియనంగఁ-బ్రఖ్యాతి చెలువొంచి,
జితకాముఁడనఁగఁ-బ్రసిద్ధిఁ జెంది
సర్వజ్ఞుఁడితఁడనఁ-జాలగౌరవమంది,
సంతతంబును శివా-శ్రయతఁ దనరి
అహితపురచ్ఛేద-నాసక్తి విలసిల్లి,
భూతదయాళుఁడై పొగడుగాంచి
అక్షయతూణీరుఁ-డై యాజిజయమొంది,
లోకపాలశ్రేణి లోన హెచ్చి

గీ. సామజాంతకవిక్రమ-శాలియగుచు
భూతినలరారు నమ్మహా-పుణ్యమూర్తి
శంకరాహ్వయుఁడగుట కా-శ్చర్యమేల
నతని దలఁచినఁ బ్రజకు సౌ-ఖ్యంబు గలుగు॥ ౩౯॥

క. కురధుఁడు విషమేక్షణుఁడ
ధ్వరహరుఁ డుగ్రుండు గాని-ధన్యుండా శం
కరుఁడైశ్వర్యము శోభిలఁ
బరగెన్ భువి వెలితిలేని-పౌరుషమహిమన్॥ ౪౦॥

ఉ. మానుగఁ దియ్యవిల్లువిరి మచ్చిక నారియుఁ జావితూఁపులుం
బూనినవాఁడతం డిమతి-పూని వాఁడితఁడింతమాత్రమే
కానిమ ఱెద్దియుం గొఱఁత-గాదు మనోభవశంకరక్ష్మా
జానులకున్ జగత్రితయ-సన్నుతరూపవిలాససంపదన్॥ ౪౧॥

చ. ఇలపయి శంకరక్షితిత-లేంద్రుఁడు కల్పతరుత్రపాకరో
జ్వలదురు దానశీలతన-జస్రము శోభిలుచుండఁ బేఁడిగు
బ్బలి వెరపెక్క థనార్థులకుఁ బంచియిచ్చుండ నానంచుదేవతా
నిలయము గానమానుసని-నిర్భయవృత్తిఁ జరింపు వెండియున్॥ ౪౨॥

ఉ. వేమరుఁ బుణ్యకాలముల-వేడుక శంకరరాజు ప్రాజ్ఞుఁడై
హేమమునంబరంబులును-హేశుగురించి బహూపసుపర్వను

త్రాములకిచ్చుచుండఁగను-దంచితశస్త్రిసమృద్ధశాలియై।
కామవిరోధిమాన్పెఁజిర-కాలికనైజదిగంబరత్వమున్॥ ౪౩॥

చ. అని మొనవైరిరాజులుభ-యానకఘూర్ణితరానకధ్వనుల్।
విని పఱ వెత్తియెత్తియట వీఁపగ కంటకకుంఠితాంఘ్రులై।
పనిచెడిఖిన్నులై పతగ-భావము భావములందుఁ గోరుచున్।
వనరుహసంభవుం బరుష-వాక్కులనిందయొనర్తురంతయున్॥ ౪౪॥

గీ. అనృతవాదియుఁ బాపచిం-తావిలుండుఁ।
బరధనాపేక్షయును నెవ్వఁ-బడినవాఁడు।
రోగియును నెందులేఁడొక్క-రుండుఁ దలఁప।
శంకరుం డేలు నిఖిలరా-జ్యంబునందు॥ ౪౫॥

గీ. గోవులెల్లప్పుడును బాలు-గురియుచుండుఁ।
బుష్పఫలసంపదలనొప్పు-భూరుహములు।
బహుళసస్యంబు ముక్కారు-బండుచుండు।
నతఁడు పాలింప ధాత్రిపు-ణ్యంబు కలిమి॥ ౪౬॥

క. పానీయశాలికలును।
ద్యానంబులు సలిలపూరి-తములగు చెఱువుల్।
నానామణిమయ దేవ।
పానములాస్పదుఁడు నిలిపె ధరఁ దగ నెపుడున్॥ ౪౭॥

చ. ఫలఘృతశాకపంచవిధ-భక్ష్యసశర్కరపాయసాంచితో।
జ్జ్వలకలమాన్నదానము-సత్రిసహస్రము లెల్లచోటుల।
న్వలనదలిర్పఁజెల్పి హిమ-వన్మలయాచలమధ్యతీర్థముల్।
లలిభజియింప నేగుద్విజు-లందను పున్నెముఁ శంకరుండొగిన్॥ ౪౮॥

మ. చతురంభోధిపరీతభూతలపతు-ల్సమ్యక్ప్రకారంబునన్।
నుతిభద్రేభతురంగహేమమణిసం-దోహంబులర్పించియా।
నతులైశ్వర్యగనేక హేళినివహా-నందంబుతో శంకర।
క్షితిపాలుం డుధరిత్రియేలె విలస-త్కీర్తిం బ్రతాపోన్నతిన్॥ ౪౯॥

క. ఈవస్తువిపుడు తనకుం
గావలెనిమ్మనుచు నోరయనిఁ-గని వేఁడెడువాఁ
డేవంక లేఁడు శంకర
భూవరు రాజ్యమునఁ బ్రజలు-బొరిసిఁగనుటన్॥ ౫౦॥

సీ. ఆనృపాలుఁడు గావించు నధ్వరముల
నిజహవిర్భాగభోగసం-తృప్తులగుచు
మనుగుడుపు పెండ్లికొడుకుల-మాడ్కిఁ బుష్టి
గాత్రులై రింద్రుఁడాది గాఁ-గలుగు సురలు॥ ౫౧॥

క. ఏనుజులహరిపతిశౌత్రవ
మనుజేంద్రుల గెలిచి దివిజయ-మహనీయుండై
ఘనభూచక్రము దాల్చెను
తనసిరి బుధనుతముగాన-తండతులధృతిన్॥ ౫౨॥

క. కావలసినయప్పుడయా
భూవరుపుర వరరాష్ట్ర-ములఁ బర్జన్యం
డావిర్భవమొందిసుభి
క్షోవహముగ వానగురియు-నంచితవృత్తిన్॥ ౫౩॥

క. నగరంబులు రాష్ట్రంబులు
నగణితధనధాన్యయుతము-లై యభయములై
సొగసెఁగఁ బ్రముదితమానస
లగుమనుజుల్ దన్నుఁబొగడ-నానృపుఁడలరెన్॥ ౫౪॥

వ. మఱియు నప్పుడమిఱేఁడు మూఁడుగన్నుల వేల్పుం బ్రోత్సహింతోడం
గూడిపోరాడి యోడించి మించిన క్రీడియుం దమకునీడు గాఁడని
వాడిమెఱసి పలుకు విలుకాండ్రు దన్నుఁ గొలువ బలుపడిం బరిఘవిల్లి
యొల్లకడలు గెలిచి కొలిచినిలిచిన రాచపట్టిం జేపట్టి మట్టుపఱచి బెట్టి
దంబగు కినుకం గసుపట్టియని యొనరించిన తోనిందునిమి యెవఁడు
కపిలుగడలు కొను నెలుంగుల బలుకంబంబుల గెలుపువాఁరిలు వారి

యుంచి జింకనెక్కు నెక్కటిగోమికుటంబుగా నెకసక్కెం
బులాడు వడిగల మేలుజక్కి పౌజుల డెక్కల తెరవునం గ్రమ్మి ముమ్మ
రంబుగా నెగయు నెలదుమ్ము కడలుంజడి యడుసు గొలుపదాడియా
డిపుడమి చేడియ ఘనదానయొడయండై యడిగెడు వారికోరిక కెక్కు
డుగా విశేషము డియిడుచుం గడుంబోడవగు పొగడుం గాంచి పుడుకు
దోడుకుం దెగడి నెగడికవలి రాయని వడుగు పరచి బుడుత నెలదారిం
గేరి పెట్టుచెట్టుచట్టులరట్టుపాలు జేసి పాసింబేర్చి నేర్చినవాడై
జన్నంబులెన్నియునొనర్చి వేన్నుండు మొదలగు జన్నంపు తిండి
పిండులకుం బండుగ సేయుచు నక్కజంబగు చక్కదనంబు సంజా
క్కల తేనికిం జక్కెరవిలుకానికి నెక్కువయై చక్కజక్కరాహుత్తు
పెక్కురక్కసులం జక్కాడుకరణి వెక్కసపుటక్కరులనుక్క
డంచి జలయొడ నిక్కువం పుడుక్క వనెరపుచు మిక్కిలివన్నె కె
క్కుమక్కంటి మెచ్చుం దోడవరు పడగదారి వడువున నుడువలం
తిరై తనయానపూని కానిడకలుమాని మానికంబులు కానుకలొ
సంగిదొరలందరు శరణని మొక్కుచుం గొలువ విలువలేని కలిమి
యుంబలిమియు నెలకొని తనయందునింపొందచందమామచందం
బున నందతేకవిందై యొందునుంగొంతలేక చెందొవవిందు తాల్ప
రియదుగు కెందమ్మిదోయి డెందంబునంబొందుపరచి హత్తుకొన్నబ
త్తింబు త్తిడివిరులగుత్తులుం దామరపువ్వు మొత్తంబులిడి కొల్చుచు
నె త్తమ్మివిడిది పడంతుకం దన వెడందరొమ్మున నిమ్ముగా నిడుకొన్న
కొన్నినవిలుకాని తండ్రియుంబోలె సిరులనిరవొందుచు నొయ్య
వనయెవ్వకిమీదు జగంబేలుచుండె నంత. ౫౫॥

శా. కోకిలపంచమస్వరవి-ఘూర్ణితకర్ణవధూవియోగిహృ|
ద్భీకరపుష్పగుచ్ఛమధు-బిందుఝురీవిచరన్మధువ్రతా|
స్తోకసుగంధక్రియానిలవ-శోభితసర్వజనత్స్వవప్రద|
శ్రీకలితంబువొల్చె వన-సీమలయందు వసంతమెంతయున్|| ౫౬||

గీ. చైత్రయాత్రోద్యతానంగ-పార్థివాను
సచివకృతరక్తరాంకవ-చటులపటకు
టీరములనంగ వనులనిం-పారెఁ బాల
పల్లవాంచితభూరుహ-ప్రతతులపుడు ॥౫౭॥

కం. అవనీచ్యుతపత్రములై
నవపల్లవలక్ష్మి చేఁగ-నందగు మహీరు
ణ్ణివహములు లేమిఁ దొలఁగిన
భువిలోసిరిచేత వెలయు-పురుషులకరణిన్ ॥౫౮॥

కం. శుకచంచూపుటనిభకిం
శుకముకుళవ్రజములపుడు-చూడఁగనొప్పెన్
మకరధ్వజతేజోగ్ని
ప్రకటప్రభలచటనచటఁ-బర్వనసంగన్ ॥౫౯॥

గీ కలితదక్షిణదిగ్వధూ-గర్భమునజ
నించినసమీరశిశువుమ-న్నించిలతలు
చిగురుటుయ్యాలనుంచిపో-షింపఁ బెరిగె
భీతివిరహులకాత్మలోఁ-బెరుగుచుండ ॥౬౦॥

సీ. సహకారమంజరీ-సౌరభ్యవిభవంబు,
మాధవీమంటప-మండితంబు
వ్యాకోచకేసర-వాసనానిలయంబు,
మల్లికాస్ఫుటదినాం-తోల్లసితము
మలయమారుతపోత-మానితభువనంబు,
స్మరశరోల్లేఖన-సాధనంబు
డోలికాకేళీవి-లోలబాలారత్న,
మఖిలర్తుగణమస్త-కాభరణము

గీ. కేళివనవాపికాతీర-ఖేలనార్హ
మంజుకుంజగృహాంతర-మదనకదన

పరవశాక్షీణసుఖవధూ-వరవిహార।
కాంతమగుచు వసంతంబు-ఘనతఁ జూపె॥ ౧౧॥

గీ. సామవేదంబుఁ జదువుచు-సాధువృత్తి।
మాధవస్తుతిఁ గావించు-మానులేమొ।
పికములటుగానిచో వన-ప్రియములగుచు।
సద్ద్విజఖ్యాతిచే నెట్లు-సంచరించు॥ ౧౨॥

చ. ప్రమదమునం బికాంగనలు-పాటలు వాడమరుల్లసల్లతా।
ప్రమదలులాస్యముల్సలుప-భవ్యవనీవనితావివాహసం।
భ్రమసమయంబునందలరి-మాధవుఁడోయనమాధవుండుదీ।
విమెరయసత్ఫలంబులును-విప్రకరంబులకిచ్చె హెచ్చుగన్॥ ౧౩॥

సీ. పృథులపల్లవితపుష్పితఫలితోర్వీజ,
రాజరాజితవన-భ్రాజితంబు।
ప్రసవాసవానూన-పానమాద్యద్భృంగ,
సంఘుఝుంఝుక్రియా-సంక్రమంబు
సహకారభూరుహాం-చలఫలాస్వాదనా,
పేక్షాతిశయచలత్పక్షికులము।
ఘనసమ్మదాకుల కలకంఠకులకంఠ,
కాకలికలకలో-త్కలితంబు।

గీ. కుసుమమంజులవంజుల-కుంజపుంజ।
మదనకదనపరిశ్రాంత-మతవతిలక।
శైలభవనారికణహార-బాలపవన।
మగుచు సంపొందెఁ జైత్రస-మాగమంబు॥ ౧౪॥

సీ. తతములై విభ్రమాం-చితములై మధుపాన,
మదమునమిక్కి-లి-బొదలిరొదలు।
గదురనింపులునింపు-కొదమతుమ్మెదలచేఁ,
దనరుచు ఘనరుచు లొసరఁగొరల।

గురులతాగృహముల-విరులతావులపాను,
పులుఁగుదంపతులతోఁ గలసియతుల।
రతులడస్సినమద-వతులచక్కని చెక్కు,
లనుగ్రమ్ముచెమటలింపున హరించు।

గీ. కమ్మనిసుదుమ్ములరజమ్ము గ్రుమ్మరించి।
వలపు మొలపించి చలువయు-మొలవఁ జేసి।
యలయికలణంచి మెల్లన-మొలఁగి చెలఁగి।
తెమ్మెరలు మధువేళవ-నమ్ములందు॥ ౭౫॥

వ. ఇవ్విధంబున మవ్వంబైనివ్వటిల్లు నవ్వసంతసమయంబున నవ్వసుమతీశ్వరుండొక్కనాఁడు మంజుల సాలభంజికాకుంభస్తరకిత స్తంభసంభారంబును నత్యుత్తమచంద్రకాంతభిత్తివిరాజమానంబును వజ్రకీలితలాలితద్వారచారుతరంబును నభినవస్ఫటికరత్ననిర్మిత సోపానశ్రేణీరమణీయంబును పురుహూతనీలనిర్మిత వాతాయనస్ఫీతంబును పద్మరాగమణికుట్టిమంబును మృదులభాసుర కాస్తుభాస్తరణసముంచితంబును నృపోపాయనద్విరదమదజలపంకిలాంగణంబును అసాధారణసౌభాగ్యసాకల్యకల్యాణంబును విచిత్రవిభవశేషవిలసితంబును నగు సభాభవనంబున నవరత్నమయసింహాసనంబున నాసీనుండై కాంతాకాంతాకరకలితులస్ఫురన్మణీదండమండితచారుచామరమరుద్వీజ్యమానుండగుచు వైదికమీమాంసకశాబ్దికనైయాయికవైశేషికాలంకారిక జ్యౌతిషకపౌరాణికసుకవీశ్వరమంత్రిసామంత పురోహితగాయక విదూషక వైణిక వాంశికమారటీక వందిమాగధవైతాళికనర్తకసైనిక వ్యావహారిక వారాంగనాదిజనులు యథాస్థానంబులనుండి యుచితగతులం గొలువ నలువకుం జిలువదొరకైనం బలుకనలవిగాని చెలువంబునం గొలువు కలువరాయని పొడుపుతరింబొలుపగు చెంగల్వకొలనువోలె నిండుకొని కన్నులపండువయై సొంపుసంపాదింప వేదంబులు చ

ర్చింపుచు శాస్త్రవాదంబులుపరీక్షింపుచు పురాణేతిహాసకథలి
చ్ఛగింపుచు చంపూనాటకోదాహరణాది చాటుప్రబంధంబులా
లోచింపుచు సంగీతమాధుర్యరసప్రవాహంబులం దేలుచు నృత్యగీ
తిప్రకారంబులు విలోకించి మెచ్చుచు ప్రణతనరపాలులంగృపా
శీతలకటాక్షవీక్షణంబులంజూచుచు సకలవిద్యాప్రసంగ గోష్ఠివి
నోదంబుల నుల్లసిల్లుచు శంకరమహీవల్లభశేఖరుండు పేరోలగం
బున్నసమయంబున॥ ౬౬।

సీ. శార్దూలనఖములు-చమరవాలంబులు,
గోరోచనంబును-జారపప్పు।
సెలవిండ్లుపీలిపు-వ్వులఝల్లులును జున్ను,
జవ్వాదిపిల్లులు-శారికలును।
కస్తూరిమృగములు-కరటిదంతములును,
నెరవైనడేగలు-నెమ్మిపురులు।
వేణుముక్తాఫలశ్రేణులు పునుఁగును,
కలితకాలాగరు-ఖండతతులు।

గీ. మఱియునరవులుగలుగుస-మస్తశస్త।
వస్తువులు కానుకలిచ్చియ-వ్వసుమతీశ।
సింహళనాయ్యవఁ బొడగాంచి-చెంచుదొరలు।
ముదముగదురంగవటసాగి-మ్రొక్కిరపుడు॥ ౬౭॥

ఆ. మ్రొక్కిలేచికేలు-మోడ్చివెన్నెసలఘు।
టించిపలికిరిట్లు-చెంచుదొరలు।
పాలిచిత్తగించు-చక్కగామా సేయు।
విన్నపంబుతప్పు-లెన్న కీవు॥ ౬౮॥

క. నిసుగులు మేముమునీదయ।
సనిబొప్పడనడవిఁగడుపు-చల్లగదలకా।

ద్దాసఁబోద్దువోదుచు-దెలుఁగక।
యొసపరిగీములసుకించి-యుంటిమి సామీ॥ ౧౯॥

క. నీవేలిక లెంకలమై।
కావల సినపనులు సేయఁ-గాఁజాలుదుమే।
దేవానీయడుగులు గనఁ।
గా వేడుక వొడమివచ్చి-కంటిమి నెమ్మిన్॥ ౨౦॥

క. మాసత్తువమావడిమా।
చేనూటియుమాకడింది-సిరిపేటకువి।
చ్చేసిక నుంగొనివన్నె యు।
వాసియుమాకబ్బఁజేయు-వలదేనీకున్॥ ౨౧॥

క. కానల మెకాలుకన్నులఁ।
గానఁబుకదుఁబోతరించి-కావరమునఁగా।
లూనవురంకెలు వేయుచు।
మానుగఁబోదలిగుఁబంట-మానులు చెలువున్॥ ౨౨॥

క. కడువాడికోరలారపులఁ।
బోడిమైదట్టంపుటిసుక-పోలికరాలన్।
గదుసుపడియొకటొకటితో।
బడిబడిపోరాడుఁగొవ్విన్-పందులుకినుకన్॥ ౨౩॥

క. ఎల్లెడఁజూచినతారై।
పెల్లుగనల్లాడుమున్న-బిల్లులుడొంకల్।
కేళృవకుమరొవ సేయుచుఁ।
బ్రుళృమఁబ్రెళృమనుతేచి-దుముకుమనచటన్॥ ౨౪॥

ఆ. మబ్బురొదలకంటె-నిబ్బడిగొనుచునా।
మబ్బతిల్లనరిది-బొబ్బలిడుచు।
సింగములు చెలంగి-చంగునవురికెదో।
నుంగుమొత్తముల-నణంగిత్రుంచు॥ ౨౫॥

వ. అనిమఱియు నన్యవన్యమృగమదోద్రిక్తవ్యాపారంబులఁ గ్గడించి అదకుంబగ నైయున్నదిప్పుడు వేటకువిచ్చేయందగునని చెంచులు విన్నవించిన నాకర్ణించి దుష్టమృగనిగ్రహంబు కర్తవ్యంబని నిశ్చయించి శంకరమహీపాలుండు ధనురస్త్రశస్త్రప్రవీణులగు మృగయుల వేటకురమ్మని చాటంబంచి యారాత్రిగడపి ప్రభాతంబునం గాలోచితకరణీయంబులు నిర్వర్తించి రక్తోష్ణీష పరిచ్ఛదుండును దృఢగోధాంగుళిత్రాణుండును మహాకోదండపాణియు కచ్ఛాబద్ధమండలాగ్రుండును మృగయావిహారసముచితవేష ధారియుం బాదుకాగూఢచరణకమలుండును సన్నద్ధుండునై॥ ౭౬॥

ఉ. మానసవైనతేయపవ-మానసమానసముజ్వలద్రయ।
శ్రీనిలయంబు శారదశ-శిప్రతిభాదవిభాంచితంబు నా।
మానితవాజి నెక్కి రిపు-మర్దనుఁడాన్నపమౌళివిక్రమా।
నూనమహోపబాతిమృగ-యుల్ దనుగొల్వఁగ నేగె వేటకున్॥ ౭౭॥

సీ. వెంటమాణిక్యంబు-విశ్వాసిబంటీడు,
పాలసంద్రంబుతు-పాకిగుండు।
భైరవిజోశంగి-బలుబంతిజవ్వాది,
వియ్యాలదాడివి వేకిజోగి।
యురిగోలవలిచీమ-గరుడపైఁడిసలాక,
భూతనాథుఁడుకూన-బొడ్డుకంటు।
నీలమేఘముపైఁడి-నిగ్గుశేవుగొండ,
రాముబాణంబువా-రణముసురటి।

గీ. పుణ్యతీర్థము చేమంతి-పోతురాజు।
సాళువము వాగ బేర్వడ్డ-జాగిలములు।
సరభణులఁబట్టికొని తెచ్చి-సాగినడచి।
రవనిపతిమౌళిమృగయుల-యవసరమున॥ ౭౮॥

తరళ. వలలుబోనులు చిక్కములు పెను-వాతికత్తులు బల్లెముల్।

బలుతుపాకులు వాగురుల్ మిడి-బద్దలీటెలుఁదీములం।
బులపోదుల్ తడవిల్లు నారస-ముల్ గుదెల్గోని వేటకాం।
డ్రెలమిం గొల్వఁగ వచ్చె భూమిత-లేంద్రుఁ డున్నతి మీఱఁగన్ ॥౭౯

ను అవనీశుండనుయాయిసైనిక సువీ-రాలాపవార్తాశ్రుతి।
ప్రవణుండై చని కాంచె దుర్గదవద-ద్భల్లూక వ్యాళోగ్రశ।
ల్యవరాహద్విపఖడ్గసింహశరభ-వ్యాఘ్రాదినానామృగో।
గ్రవిహారాకులభీకరంబగుమహా రణ్యంబు దోదవ్వులన్ । ౮౦॥

వ. వెండియు మందారమాకందమాలూరమాతులుంగమధూకమాధవీ
మాలతీమల్లికాసాలతమాలకృతమాలభూర్జఖర్జూరసర్జకార్జున హారీ
తకిక్రముకామలక మాగధసింధువారబదరీకాకేసరకురువకకురంట
కాదిపాదపవిటపాగ్రనిరర్గళవిహరమాణకీరశారికాకోకిల పారా
వతప్రముఖనిఖిలశకునినికరనినాదపూరితంబును పథికజన శ్రవణ
రం ధనీరంధ్రమహోత్సవసంపాదన చతురసదాగతిపూరిత కీచ
కధ్వానసంగతనిర్ఝరిణీసంజనితకమల ఖేలదోళిలంబగానమృదుల
నిస్వనభాసురంబును సహస్రకిరణ పరంపరాదురవగాహంబును
నగు నరణ్యంబు దరిసి మృగంబులుసంచరించుతావుల రసిములు
తారువేయించి పొంగువారించి వలలుబరపించి తెరలెత్తించి బో
నులొడ్డించి దీములుఘటించి తెరవులరికట్టించి వాకలువంపిం
చి మచ్చుమందులుచల్లించి వాకట్టుకట్టించి॥ ౮౧॥

శా. చాపంబెక్కిడియర్గళోపమభుజా-సారంబెలర్పన్ మహా।
టోపారధ్వనిధిక్కరించుగుణని-ర్ఘోషంబుగావించియా।
టోపంబొప్ప మృగంబులుర్విఁబడనై-ష్ఠుర్యంబుగా నేసెనా।
భూపాలేంద్రుడుచండకాండచయముల్-పుంఖానుపుంఖంబుగాన్

క. నరపతియీగతివిష్ఠుర।
శరములుబరపుటయునచల-సాధ్వసపరతన్ ।
గిరిశరికేసరికాసర।

తరక్షుముఖమృగములరచి-ధరణింద్రెదల్పికా॥ ౧౩॥

గీ. ధరణిబాధపృషత్కాని-ర్దళితమృగని।
కాయఘనకాయగళితర-క్తప్రవాహ।
చయముప్రవహించెగైరిక-శైలసాను।
భాగసంజాతనిర్ఝర-పఙ్క్తిపగిది॥ ౧౪॥

క. ఆనరనాధునియానతిఁ।
బూనిభటుల్ చెంచుదొరలు-భూరిగుహాలఁబ్రతి।
ధ్వానములీనఁగనార్చుచు।
మూనిశునకములనేర్చ-మరవిడిచిరొగిన్॥ ౧౫॥

ఆ. అవియురూపవీర్య-జవసత్త్వములసింహ।
శాబకములఁబోలఁ-జాలుఁగాన।
మృగమృగసమూహ-నిగ్రహంబొనరించె।
నతులనఖరదంష్ట్రి కాయుధములఁ॥ ౧౬॥

ఉ. అంతటవారలున్ మృగప-దాండము వెంబడి వేగిమంజపుం।
జాంతరసీమఁబొంచినమృ-గావళిఁగ్రుంచియురజ్జుజాలసం।
కాంతినిలోఁగిచిక్కిన మొ-కాలవధించియుదీములొడ్డవి।
భ్రాంతివహించికేళ్ళురుకు-వానినిఁగూల్చియుఁబెక్కు-భంగులన్॥

వ. ఇవ్విధంబున నాఖేటచాతుర్యపాటవ నిరాఘాట చటులాటవి కవీరభటశ్రేష్ఠులు గరిష్ఠవిక్రమాకుంఠ మృగయావినోదాయత్తచిత్తులై మత్తేభంబులఁద్రుంచియు లులాయంబులమాయించియు శార్దూలంబులమర్దించియు గండకంబుల ఖండించియు శరభంబులంబరిమార్చియు శల్యంబులం దెగ్గొల్పియు నన్యవన్యమృగనికరంబులం దెగటార్చియు తెరవేటగంటవేటమొనయిన వేటలన్నియు ఘటియించియు తనదెందంబునకానందంబు సంపాదింపుమఁ దోడంజనుదేర మఱియు నాధరణీశ్వరుండు ధనుర్ధరుండై కాంతారంబులంబర్వతంబులం గుహాంతరంబులం దగినయెడల

మృగంబుల నన్వేషింపుచు గిరిశిఖర విగళితనిర్ఝరిణీసంజనిత కంజాతిపుంజమంజులపరాగభరిత సౌరభ్యధురంధరగంధవాహకిశోరప్రసారమహితభారనిరస్తాయాసుండగుచుఁ జని చని యొక్క విపినోద్దేశంబున. ౧౮

గీ. గిరిగుహామధ్య వాసునిఁ-బరమశాంతు।
వ్యాఘ్రచర్మావృతాంగుఁ ద-యాంతరంగు।
మౌనినొక్కని వ్యాఘ్రమం-చు తలఁచుని మె।
మనుజనాయకుఁ డొక తీవ్ర-మార్గణమున॥ ౧౯

గీ. శంకరన్నపప్రయుక్తమా-సాయకంబు।
శీఘ్రగతితోడ వచ్చియా-చెంతనున్న।
యమ్మునీంద్రునిపత్నిమ-హాపతివ్ర।
తాశిరోమణి దెగటార్చి-దైవగతిని॥ ౨౦

వ. ఇట్లు శంకరన్నపాలప్రయుక్తబాణనిహతులైన జననీజనకులఁజూచి తత్పుత్రుండు జాంగలుండను వాఁడప్పుడు భృశదుఃఖితుండగుచు నెలుంగెత్తి రోదనంబు సేయుచు నిట్లనివిలపించె॥ ౨౧

సీ. ఓ తాతయో మాత-యో దయాంబుధులార,
యిటునన్ను విడిచిమీ-రెచటికిప్పు।
డేగిరి రెచ్చోటి-కేగుదు నేను నా,
కెవ్వాఁడు రక్షకుఁ-డెన్నిచూడఁ।
జదివించు నన్ను బ్రాఁ-జదువులె వ్వాఁడింక,
పటుశాస్త్రములు పఠిం-పంగఁ జేయు।
నెవ్వఁ డాచారంబు-లెల్ల శిక్షించునో,
తండ్రిడి నీ విట్లు దు-ర్దశ వహింప।

గీ. అమ్మరో నాకు భోజనం-బరితో నో।
సంగు నెవ్వ లెయ్యు పదంశ-సంగతముగ।

జననియెవ్వతెయిఁక బాల్య-చాపలమునఁ।
బోషవెట్టెడిననుఁ జేరి-బుజ్జగింప॥ ౯౨॥

గీ. జీర్ణపర్ణంబుపారణ-శిథిలతనుల।
నిరపరాధులవృద్ధతాపో-నిష్ఠగలుగు।
వారిమిమ్ములనిపుడుని-ష్కారణంబ।
చంపెనెవ్వఁడుదారుణ-సాయకముల॥ ౯౩॥

వ. అని పెక్కుభంగుల నమ్మునికుమారుండు పెద్దయెలుంగెత్తి రోదనంబు సేయుచుండె నంతం దత్ప్రలపితంబాలకించి శంకరభూపాలుండు శబ్దంబునకభిముఖుండై చని గుహాద్వారంబుఁ జేర నచ్చటి మునిదంపతుల యార్తక్రందనంబు విని తదాశ్రమంబునకు సత్వరంబుగా వచ్చి శరనిహతులైన మునిదంపతులం గాంచి ధనుర్ధరుండగు రాజును విలోకించి విలపించుచున్న మునిపుత్త్రుం గని భృశవిహ్వలులై భీతిచేతస్కుండైన మునిపుత్త్రు నాశ్వాసింపు మనిట్లనిరి.

క. ధనియెడ నిస్వునియెడ నా।
జ్ఞానియెడఁ బండితునియెడఁ గృ-శునియెడలందీ।
మునియెడలనైన నంతకుఁ।
డనఘా సమవర్తి సంశయము లేదు సుమీ॥ ౯౪॥

క. వనమున నభమున గ్రామం।
బున నగమున నెట్టిదేశమున నెచ్చటనుం।
డినఁ గాని యముని వశతం।
జనవలయు న్సకలజంతు-సంతతి యనఘా॥ ౯౫॥

గీ. బాలకులు వృద్ధులగువారు-బ్రహ్మచారు।
లరయ గృహమేధులును విపి-నాలయులును।
యతులును శరీరములు విడ-నాడి యముని।
వీఁడు జొత్తురు కాలంబు-గూడె నేని॥ ౯౬॥

క. విప్రులు క్షత్రియులు నూనై।
శ్యప్రవరులు శూద్రులితర-సంకరజాతుల్।

విప్రకుమారకయుమలో!
శపాప్తికి నేగవలయుఁ - గాలనశమునఁ ॥ ౯౮॥

మ. సురలు న్విద్రులు సాధ్యులు న్మనులు యక్షుల్ నాగగంధర్వకిం
పురుషుల్ దైత్యులు మర్త్యులన్యులు జగ - త్ప్రాణ్యాత్ములై యొప్పవా
క్షణీనాథ ముకుంద చంద్రధరులుం - గాలక్రమప్రక్రియన్
విరతిం బొందెడురందఱు న్గుణనిధీ - నీ కేల శోకింపఁగన్ ॥ ౯౯॥

గీ. అద్వయము సచ్చిదానంద - మప్రతర్క్య
ముపనిషద్గతము సుబ్రహ్మ - మొకటి సూవె
చెడదు పుట్టదు పెరుగదు - జీర్ణభావ
మొందదు స్వయంప్రకాశమై - యమరుచుండు ॥ ౧౦౦॥

సీ. పాపకామక్రోధ - భయలోభమాత్సర్య,
కారణం బత్యంత - కష్టకరము
పరదారపరవిత్త - హరణైకలోలంబు,
కలుషప్రాకార - విలసనంబు
మలమూత్రదుర్గంధ - నిలయంబు సాంద్రపూ,
యాసృగ్వసాపంక - ధూసరంబు
నవరంధ్రసహితంబు - నానావిధక్రిమి,
సంకులంబు జడంబ శాశ్వతంబు

గీ. బహుతరక్లేశహింసాది - భాజనంబు
నిందితం బిట్టిదేహంబు నందు నాత్మ
బుద్ధిగావించితిరమని పొదలు నెవ్వఁ
డతఁడు మూఢుండు దుర్మ - తి యతఁడు సుమ్ము ॥ ౧౦౧॥

వ. బహుచ్ఛిద్రఘటాకారంబైన శరీరంబునం బ్రాణవాయువు చిరకాలంబు నిలువనేరదు కావున జననీజనకులం గూర్చి శోకంబు సేయకుము. వాయుస్వకర్మవశంబునం జేసి కళేబరంబులు విడిచిచనిరి నీవును గర్మవశంబున భూతలంబున నున్నవాఁడవు కర్మక్షయంబగు నెప్పుడప్పుడ పరలోకంబునకుం జనఁగలవు శరీరావాసస్థానంబు కర్మ

ధీనంబుగావున శోకంబువలదు. ధైర్యంబవలంబించి సమాహితుం
డవై తల్లిదండ్రులకు ప్రేతకార్యంబులు వేదోక్త ప్రకారంబున
నాచరింపుము. నీ తల్లియుం దండ్రియు శర ఘాతంబున
మృతిం బొందిరి గావున వారికి దుర్మరణ దోష నివృత్తి
యగునట్లుగా రామేశ్వర క్షేత్రంబునకుం జని యందు పైతృ
క క్రియా కలాపంబు సర్వంబును గావింపుమని మహామునులుప
దేశించిన శాకల్యానందనుండైన జాంగలుండట్లు పితృదేహంబులు
సంస్కరించి మరువాడు రామేశ్వరక్షేత్రంబునకుంజని యొక్క
సంవత్సరంబు వసించి తదంతిమ దివసంబున నిశాసమయంబునం
గలలోనం దల్లిదండ్రుల హరిసారూప్యంబు వహించినవారిం
జూచి సంతసిల్లి మునులకావృత్తాంతంబు వినిపించి సుఖించు
చుండె నంతనమ్మహర్షులా రాజుంజూచి కోపించి పరుషభాషణం
బుల నిట్లనిరి. ౧౦౨॥

క. మోహాంధపాండ్యభూవర।
బాహుబలోన్నత్తవంశ-పాంసనకుమతీ।
స్త్రీహత్యయుద్విజహత్యయు
సాహసివై చేసితివియ-సన్మార్గరతీ॥ ౧౦౩॥

ఆ. కానవహ్నియందుఁ గాయసంత్యాగంబు।
సేయుమిప్పుడిట్లు-సేయవేని।
శుద్ధినీకులేదు-సుమ్ముప్రాయశ్చిత్త।
కోటిచేతనైనఁ-గుత్సితాత్మ। ౧౦౪॥

క. దోషాధారభవత్సం।
భాషణమాత్రమునవచ్చు-బ్రాహ్మణహత్యా।
దోషాయుతంబుదుష్టను।
నీపామావంక నింక-నిలువక చనుమీ॥ ౧౦౫॥

సీ. నావుఁడుశంకర-భూవిభుండటువలె,
నగుఁగాకహవ్యవా-హనునియందు।

విడిచెద నెమ్మేను-విప్రహత్యాపాప,
శాంతికి నైభవ-త్సవిధభూమిఁ।
గాయపరిత్యాగ-కలన చేమత్కృతి,
దోషంబ శేషంబుఁ-దొలఁగునట్లు।
ఘనులార నాకను-గ్రహము సేయుఁడు మీర,
లని మునీంద్రులతోడ-నాడితనదు।

గీ సచివులను బిల్చి పల్కె-విచార మెడలి।
చేసితిని బ్రహ్మహత్యదు-శ్శీలపరత।
వెలఁదిఁ జంపితి గానఁద-త్కలుషశోధ।
నారమనలంబుఁ జొచ్చెదే హంబువిడుతు॥ ౧౦౭॥

వ ఇంధనంబులు శీఘ్రముగ తెం దెచ్చి వహ్నిం దరికొల్పుండు. మత్పుత్త్రుని రాజ్యంబునం బ్రతిష్ఠింపుఁడు. శోకంబు మానుఁడు, దైవంబు దురతిక్రమంబని యేలిక పలికినపలుకులు విని దుఃఖింపుచు మంత్రు లిట్లనిరి॥ ౧౦౮॥

ఉ శత్రులకైన మేలెపుడు-సల్పెడివాఁడవు పాండ్యభూపతీ।
పుత్త్రులఁ బ్రోచినట్లు మముఁ బ్రోచితి నిత్యము నిన్నుఁ బాసి లో।
కత్రయుగ న్యయెట్లు చనఁ-గాఁగలము జ్వలితాగ్నిఁ జొచ్చెము।
గాత్రములు జ్జగింతు చెదము-తథ్యము సుమ్మనిపల్కె వారితోఁ ॥౧౦౯॥

వ రాజిట్లనియె. ౧౧౦॥

మత్తకోకిల.

ఓమహామతులార చెప్పెద-నొక్కమాలు వినుండు నే।
నేమి సేయుదు ఘోరపాతక మిట్లు చేసితి రాజనై।
భూమి యేలఁగ నాకుఁ జెల్లదు పొందు గొబ్బున వీటికిఁ।
మామకాత్మజు రాజుఁ జేయుఁడు-మానుఁడా త్తలశోకముఁ ॥౧౧౧॥

వ. అనిసాంత్వన పూర్వకంబుగాఁ బలికి మంత్రులనొడంబరచి తదానీతచారు సమేధితంబై ప్రజ్వలింపుచున్న మహాజ్వలనంబుఁ గనుంగొని ౧౧౨॥

గీ. స్నానమొనరించియాచమ-నంబుఁజేసి।
శుచిమతియయిరోహితా-స్యనకుమాని।
పుంగవులకుఁబ్రదక్షిణ-పూర్వకముగ।
మ్రొక్కి-యాసనమునసాంబ మూర్తినిలిపి॥ ౧౧౨॥

వ. ధైర్యంబవలంబించి శంకరవసుంధరావల్లభుండు వహ్నిలోనను రు
కంబారంభించిన. ౧౧౩॥

గీ. ప్రావృడంభోధరధ్వని-ప్రతిమభయద।
నాదముసెలంగమునిబృం-దము వినంగ।
బాంధవ్యకులరత్నమైనయా-ప్రభుని గూర్చి।
యప్పుడాకాశవాణియి-ట్లనుచుఁబలికె॥ ౧౧౪॥

సీ. శ్రీశంకరక్షమా-ధీశవహ్నిప్రవే,
శముఁగని విప్రుడు సేయ-కుము మహీశ।
పర్వహాత్మ్యహేతు-పాతకోగ్రభయంబ,
డణగదునీకును-డాలవాల।
చెప్పెదనవహిత-చిత్తతమదుంబదే,
శముపినుసద్వేద-సమ్మితంబు।
దక్షిణాంభోరాశి తటమునగంధమా,
దనమహాధారుణీ ధరమునందు।

గీ. రామసేతువునందుశ్రీ-రామచంద్రు।
సంప్రతిష్ఠితు రామేశు-సర్వగురుని।
శివునిగౌరీశనాధుని-సేవసేయుము।
మచటభక్తినినీవొక-హాయనంబు॥ ౧౧౫॥

వ. త్రికాలంబును బ్రదక్షిణనమస్కారంబులుఁ జేయుము. ప్రత్యహం
బు రామేశ్వరస్వామికిఁ గవ్యఘృతభారద్వయంబునను, ద్విభార
పరిసమ్మితంబులైన గోక్షీరంబున ద్రోణపరిమాణంబగు మధురసం
బునను, మహాభిషేకంబాచరింపుము. ప్రతిదినంబు చందనాగరు-

కుంకుమకర్పూరంబుల రామనాథునిం బూజింపుము. పాయసా
న్నాది వివిధపదార్థంబుల నైవేద్యంబు సమర్పింపుము. తిలతైలం
బునఁ బ్రతిదినంబు దీపారాధనంబొనర్చు మిట్లు రామేశ్వరుం
గొల్చిన యక్షణంబ నీకు స్త్రీహత్యయుం బ్రహ్మహత్యయు నశిం
చు రామనాథునిదర్శనంబున భ్రూణహత్యాయుతంబును, సురా
పానాయుతంబును, స్వర్ణస్తేయాయుతంబును, గురుస్త్రీగమనా
యుతంబును, తత్సంయోగిదోషంబులును, సకలపాతకంబులును
దొలఁగు. ౧౧౬॥

గీ ఎంచ రామేశు సేవల-కింపె నేని
గంగ చేఁగయ చేఁబ్రయా-గంబు చేత
నేమివివిధాధ్వరంబుల-నేమి ఘోర
తపము చే నేమి నరులకు-ధరణినాథ॥ ౧౧౭॥

క. కావున సేతువునకుఁజను
మీవు శివుఁ రామనాథు నీశ్వరు నభవుఁ
సేవింపుమిఁక విలంబము
గావింపకుమి ప్రపంచమును-గాథవివేకా। ౧౧౮॥

వ ఇట్లాకాశవాణి పలికిన పలుకులు విని॥ ౧౧౯॥

క. మునులందఱు శంకరస్తవపు
గనుఁగొని సేతువునకాశు-గతి సేగుము నీ
వనఘా సేవక భవభం
జనుఁగొల్వుము రామనాథు-సదయస్వాంతుఁ॥ ౧౨౦॥

వ. రామనాథేశ్వరస్వామి మాహాత్మ్యంబెఱుంగక మేమునిన్నిగ్గిలో
జోరుమంటిమనియమ్మహర్షులాడినవట్లు వారిచే ననుజ్ఞాతుండై యా
పాండ్యభూమండలాఖండలుండు॥ ౧౨౧॥

క. కరితురగరథపదాతులఁ
బూమునపుంబంపి మునుల బొరివలగొని మ్రొ

క్కిగభసమునఁ గతిపయబల।
పరివృతుఁడై తాను సేతు-బంధంబునకుఁ॥ ౧౨౨॥

సీ. చని సేతువున నొక్క-సంవత్సరము నిల్చి,
భక్తిపూర్వకముగఁ-బ్రత్యహంబు।
మూఁడుసంధ్యలయందు-ముదమునఁ బూజించి,
రామనాథేశ్వర-స్వామి నభవుఁ।
గొనకొని యలధను-ష్కోటిని బ్రతివాస,
రంబును మునిఁగె ని-రంతరంబు।
ధరణీసురలకన్య-దానంబుఁ గావించి,
రేకభుక్తము జేసి-యింద్రియముల।

గీ. గెలిచె నొప్పుగ దశభాగ-ములధనంబు।
రామనాథుని కొసఁగె నీ-క్రమము చేత।
నభ్రిభారతి చెప్పిన-యట్లపూజ।
నంబుతఁగ సల్పెఁ బాండ్య-నరవిభుండు॥ ౧౨౩॥

క. అంతట శంకరనృపుఁడు।
శ్దాంతిమదివసమునఁ బ్రీతుఁ-డై హైమవతీ।
కాంతుని రామేశ్వరునిన।
నంతుని బొగడంగఁ దొడఁగె-నచలితభక్తిఁ॥ ౧౨౪॥

శ్లో. నమామి రుద్రమీశానం రామనాథముమాపతిం।
పాహిమాం కృపయా దేవ బ్రహ్మహత్యాం దహాశు మే॥ ౧౨౫॥

శ్లో. త్రిపురఘ్న మహాదేవ కాలకూటవిషాదన।
రక్షమాం కరుణాసింధో స్త్రీహత్యాం మే విమోచయ॥ ౧౨౬॥

శ్లో. గంగాధర విరూపాక్ష రామనాథ త్రిలోచన।
మాంపాలయ కృపాదృష్ట్యా మత్పాపం ఛింధి శంకర॥ ౧౨౭॥

శ్లో. కామారే కామసంధాయిన్ భక్తానాం రాఘవేశ్వర।
కటాక్షపాతం కురు మే శుద్ధం మాం కురు ధూర్జటే॥ ౧౨౮॥

శ్లో. మార్కండేయభయత్రాణమృత్యుంజయశివావ్యయ।
నమస్తే గిరిజానాథ నిష్పాపం కురు సర్వదా॥ ౧౨౯॥

శ్లో. రుద్రాక్షమాలాభరణచంద్రశేఖరశంకర।
వేదోక్తసమ్యగాచారయోగ్యం మాం కురు తే నమః॥ ౧౩౦॥

శ్లో. సూర్యదంతభిదే తుభ్యం భారతీనాసికాభిదే।
రామేశ్వరాయ దేవాయ నమో మే శుద్ధిదో భవ॥ ౧౩౧॥

శ్లో. అనంత సచ్చిదానంద గౌరీనాథ వృషధ్వజ।
భూయోభూయో నమస్స్వామి పాతకం మే వినశ్యతు॥ ౧౩౨॥

గీ. ఇవ్విధంబున రామేశు - నిందుధరుని।
వినుతి సేయుచున్న య - మ్మనుజవిభుని।
యానసంబున వెడలె మ - హాభయంక।
రస్వరూపిణి యైనట్టి - బ్రహ్మహత్య॥ ౧౩౩॥

ఆ. అట్టి బ్రహ్మహత్య - నతిఘోరమూర్తినిఁ।
జూచి భైరవుండు - శూలహతిని।
సంహరించె రుద్ర - శాసనంబునం త।
రామనాథుఁ డనియె - రాజుతోడ॥ ౧౩౪॥

క. శ్రీశివనాథ నీయధార।
స్తుతులన తిప్రీతమాన - సుఁడ నైతిభవ।
త్కృతపూజనమునను మెం।
దితి నిచ్చెద వరము వేఁడు - ధీరవరేణ్యా॥ ౧౩౫॥

వ. స్త్రీహత్యాబ్రహ్మహత్యలవలన నైన నీదోషంబు దొలంగ శుద్ధుండవైతివి. మున్ను వోలె రాజ్యంబుఁ బాలింపుము. భక్తియుక్తంబగు హృదయంబున నెవ్వారు నన్నిచ్చోట సేవింతురు వారి బ్రహ్మహత్యలు పదివేలైన నశింపంజేయుదు. మహాపాతకాయుతంబుల నైన క్షణమాత్రంబున విదళింతు నన్ను సేవించుజనులు సంసారక్లేశరహితులై మత్సాయుజ్యంబు నొందుదురు. నీ చేసిన స్తోత్రంబు భక్తికంబుగాఁ బఠించిన వారికి మహాపాపసంచయంబు నశించు

నీభక్తితాత్పర్యవిశ్వాసస్తోత్రపూజావిధానంబులం బ్రసన్నుండ
నైతి. యథేష్టంబుగా వరంబు ప్రార్థింపుమని రామేశ్వరుండాన
తిచ్చిన శంకరమహారాజిట్లనియె. ౧౩౬

ఉ. ఇందుకళావతంసపర - మేశ నిను౦గనుఁగొంటిధన్యతం।
జెందితినింతకంటెనువి - శేషపరస్థితిలేదునాకుసా।
నందమ్ముకందుపుత్రభయ - నాశకతారకపాదపద్మని।
ష్పందసుభక్తిసంపదయొ - సంగుముపాతకతూలపావకా॥ ౧౩౭॥

ఆ. జననిగర్భగోళ - మునఁబునర్జనినాకుఁ।
దప్పఁగాతమతఁ - తస్తవంబుఁ।
దగఁబఠించునరుఁడు - ధన్యుఁడైనీసేవఁ।
గలుగుపుణ్యఫలముఁ - గాంచుఁగాత॥ ౧౩౮॥

క. అని వేఁడినఁబల్కుఁగా।
కనియతనినను గ్రహించి - యలరామేశుం।
డనుపమలింగాకారం।
బునఁ౦తరావమెండె - భూసురులారా॥ ౧౩౯॥

క. నరపతియు రామనాథుని।
గిరిజావల్లభునిఁగొలిచి - కృతకృత్యతచేఁ।
గరమొప్పు మునిజసేనా।
పరివృతుఁడై చనియె నాత్మ - పట్టణమునకున్॥ ౧౪౦॥

గీ. అంతవనవాసులైనమ హామునులకుఁ।
దనదువృత్తాంతమంతయు - ధరణివిభుఁడు।
విన్నవించినవారుప్ర - సన్నులగుచుఁ।
జెలఁగిపట్టాభిషిక్తుఁ - జేసిరతని। ౧౪౧॥

మత్తకోకిల.

పుత్రదారసమేతుఁడై బహు - భోగియైగుణశాలియై।
గోత్రియద్విజగక్షకుండయి - సూర్యసన్నిభతేజుఁడై।

శాత్రవక్షితిపాథభూధర-శతఘ్నిఁగై విజయంబునన్।
ధాత్రియేలెను పాండ్యశంకర-ధారుణీశ్వరుఁ డున్నతిన్॥ ౧౪౩॥

మ. కురిసెన్ వృష్టి ఫలించె సస్యవితతుల్ - గోవుల్ బహుక్షీరముల్।
గురిసెన్ రోగభయాపమృత్యుజనిత-క్షోభంబడంగెం బ్రజల్।
సిరిచే హెచ్చిరి యజ్ఞకర్మములు బొల్చెన్-నాల్గుపాదంబులం।
బరగెన్ ధర్మము పాండ్యశంకరుఁడు సా-మ్రాజ్యంబు గావింపఁగాన్

వ. ఇవ్విధంబున సముద్రముద్రితమహీమండలంబు చిరకాలంబు పాలించి పుత్త్రునకు రాజ్యంబొసంగి శంకరమహారాజు శరీరాంతంబున రామేశ్వరమహాదేవునిం జింతింపుచుఁ దత్సాలోక్యము క్రైవడసె నీప్రకారంబున మీకు రామేశ్వరమాహాత్మ్యంబు వివరించితి నీయుపాఖ్యానంబు పవిత్రంబు లక్ష్మీకరంబు పుణ్యంబు దుఃఖహరంబు దుస్స్వప్నదోషనివారణంబు మహాశాంతికరంబు సకలాగకారణంబు దీనిం బఠించినవారికి విన్నవారికి స్వర్గాపవర్గంబులు సిద్ధించు జ్యోతిష్టోమాదియజ్ఞఫలంబును చతుర్వేదశతావృత్తిఫలంబును సకలతీర్థస్నానఫలంబును షోడశమహాదానఫలంబును లభించును. బ్రహ్మవిష్ణుమహేశ్వరలోకనివాసంబు దొరకు శివసాయుజ్యంబు సంభవించు సకలకామంబులుఁ ఫలించు మనని నిఖిలపురాణవ్యాఖ్యానసమేతుండగు సూతుండు పలికిన విని నైమిశారణ్యనివాసులు శౌనకాదిమహర్షులు సంతుష్టిం జెందిరి. సూతుండు కైలాసంబునకుం జనియె నిమ్మహాప్రబంధంబు వ్రాసిన పుస్తకంబర్చఁ జేసిన వారాధించిన శ్రీరామేశ్వరుండాయురారోగ్యైశ్వర్యంబులు శాశ్వతమోక్షపదంబునుం గృపసేయు॥ ౧౪౪॥

శా. భక్తారామవసంతశాంతమునిహృ-త్పద్మాంతరాసీనస।
న్ముక్తాహారపటీరహీరశరదంభోభృద్విశేషాంగవే।
ద్యోక్తానంతగుణప్రభావపరిపూ-ర్ణోదారకారుణ్యసం।
సిక్తప్రేక్షణవిశ్వరక్షణచణా-శ్రీమత్త్రిశూలాయుధా॥ ౧౪౫॥

క. గుణజాలపల్లిపట్టణ।
పరిపాలనశీలభక్త-పరతంత్రమతీ।
గిరిరాయకన్యకాకుచ।
పరిరంభణభోగసుఖిత భాసురహృదయా॥ ౧౪౬॥

మత్తకోకిల
భద్రిరాజకులాబ్ధికైరవబంధుమల్లనమంత్రిరా।
డ్భద్రదాయకపాదపంకజ-పంకజాసనసారధీ।
కాద్రివేయసుభూషణోజ్జ్వల-గాత్రగోత్రశరాసనా।
సద్రయోత్కతురంగదైవత-సార్వభౌమమహేశ్వరా। ౧౪౭॥

గద్య:— ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షవీక్షాపాత్ర,
యేనుగ లచ్చయామాత్యపౌత్ర తిమ్మనామాత్యపుత్త్ర,
వివిధ విద్వజ్జనవిధేయ, లక్ష్మణకవినామధేయప్రణీ
తంబయిన రామేశ్వరమాహాత్మ్యంబను
మహాప్రబంధమునందు సర్వంబును
బంచమాశ్వాసము
సంపూర్ణము.
శ్రీ శ్రీ శ్రీ